03-12Pg1exHMNWJQEBPRCKLT.qxdo/p:03-12Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:28 AM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

3-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 302 పేజీలు: 16 వెల: 6.50







## రైతన్నా మీకోసం

కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసిన రైతులందరికీ ధన్యవాదాలు

నేడు తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో రైతన్నా... మీకోసం వర్క్ షాప్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## గౌ॥ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్నారు

సమయం: ఉదయం గం. 11:30 లకు

### రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం

- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం కింద 46,85,838 రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ
- 90% సబ్సిడీపై 'బిందు సేద్యం' ద్వారా రైతులకు రూ.1,654 కోట్ల లబ్ధి
- సబ్సిడీపై మేలైన విత్తనాలు, ఎరువుల పంపిణీ
- కాలువల పూడికతీత, సకాలంలో నీటి విడుదల, వాననీటి సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందేలా 'మెరుగైన సాగునీటి విధానం'
- MSP, MIS ద్వారా రైతుల దగ్గర నుండి పంటను కొనుగోలు చేసి ఆదుకోవడం

### రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలి... అదే 'పంచసూత్రాల' లక్ష్యం

నీటి భద్రత | డిమాండ్ ఆధారిత పంటలు | అగ్రిటెక్ | ఫుడ్ ప్రాసెసింగ్ | ప్రభుత్వాల మద్దతు

### రైతు సేవా కేంద్రం - సమగ్ర ప్రణాళిక



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ఇది రైతు ప్రభుత్వం... రైతు అభివృద్ధి-సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

03-12pg2exHMNWJQECL.qxdo:p:03-12pg2exHMNWJQECL.qxd 1/1/02 7:20 AM Page 1





మంగళవారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు నివేదిక అందజేస్తున్న మంత్రి లోకేష్

# పరిహారం సత్వరమే ఇవ్వండి

>> సరఫరా పునరుద్ధరణవంటి పలుచర్యలను చేపట్టింది. తక్షణ సహాయంకింద రూ.60 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48కోట్ల మేర నష్టంవాటిల్లింది. మొత్తం రూ.6,356 కోట్ల నష్టంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అర్హమైనవి. ఈనెల 12వ తేదీన తాము సమర్పించిన నివేదికపై కేంద్రమంత్రుల బృందం ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని మంత్రి లోకేష్‌పేర్కొన్నారు. అమిత్‌షాను కలిసిన వారిలో హోం మంత్రి అనిత, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీలు ఉన్నారు.

## 'మొంథా తుఫాన్‌తో 27 లక్షల మంది రైతులకు నష్టం'

మొంథా తుపానుతో ఎపికి తీవ్ర పంట నష్టం జరిగిందని రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనితలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని వారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమయ్యారు. తుఫాన్‌కు 27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని కేంద్రం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో తుపాను సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు. గత నెల 28, 29 తేదీల్లో సంభవించిన మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 443 మండలాల పరిధిలోని 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని మంత్రులు వివరించారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టపోయారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు. మంత్రులు అందించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.61 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీనివల్ల 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. వ్యవసాయంతో పాటు, 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, మిరప వంటి ఉద్యాన పంటలు కూడా ధ్వంసమయ్యాయని కేంద్ర మంత్రికి తెలిపారు. పంటనష్టంతోపాటు చెరువులు, కాలువలు, నర్సరీలు, షేడ్‌నెట్‌లు వంటి మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించి ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర మంత్రికి వివరించారు.

# ప్రత్యామ్నాయ విద్యుత్‌కు ప్రోత్సాహం

>> **ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లో కార్యాచరణ**

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్ (ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సిఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఎపి ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జిఎస్టీ మినహా యింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

**వెయ్యి ఇవి బస్సుల కొనుగోలు**

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పిఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఇవిలుగా మార్చాలని సిఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఇవి బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఇవి ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు.

**గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం**

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పిపిఎల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ యేటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సిఎండీలు హాజరయ్యారు.

# 'సర్'పై 9,10 తేదీల్లో పార్లమెంటులో చర్చ

>> నిర్ణయించినట్లు రిజిజు వివరించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి సర్‌పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతూ సభా కార్యకలాపాలకు అడ్డుతగులుతున్నాయి. సభలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించడానికి స్పీకర్ ఓం బిర్లా బిఎసి సమావేశం నిర్వహించారు. అందరి అభిప్రాయాల మేరకు ఎన్నికల సంస్కరణల కింద ఎస్‌ఐఆర్‌పై చర్చను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలపడంతో ఆ మేరకు డిసెంబర్ 9, 10 తేదీల్లో అనగా, మంగళవారం, బుధవారం సర్‌పై చర్చించాలని నిర్ణయించారు. ఇక డిసెంబర్ 8న వందేమాతరం 150వ వార్షికోత్సవంపై చర్చను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించనున్నారని కిరణ్ రిజిజు తెలిపారు.

**రెండు దశల్లో జన, కుల గణన: లోక్‌సభలో కేంద్రం ప్రకటన**

దేశవ్యాప్తంగా జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. తొలి దశ 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య, రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని మంగళవారం లోక్ సభకు తెలిపింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నకు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ మేరకు సమాధానమిచ్చారు. ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జనగణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు మంత్రి నిత్యానంద్ రాయ్ వివరించారు. దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాలను తదుపరి జన గణన కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. కుల గణనపై కూడా సమాధానం ఇస్తూ, ఈ ఏడాది ఏప్రిల్ 30న రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ స్పష్టం చేశారు.



మంగళవారం ఢిల్లీలో జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ భేటీ దృశ్యం

## జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో

# మంత్రి లోకేష్ భేటీ

## రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధిపై చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరెన్నికగన్న జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించి ఏవియేషన్ ఎడ్యుసిటీ మొత్తం అభివృద్ధి ప్రణాళికను ఈ సందర్భంగా ఖరారు చేశారు. ఈ ఎడ్యుసిటీని జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ భాగ స్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల విద్య, శిక్షణలకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్జీకే కిషోర్, సి.ప్రసన్న, పీయుష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీల్డుకవర్‌లో సిఐడి దర్యాప్తు

>> నాభంలతోబాటు 2023 ఏప్రిల్‌లో పరకామణిలో డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్‌లను, శ్రీవారిసేవకులను విచారణచేసి సమాచారం రాబ ట్టారు. ఆమొత్తం సమాచారం 156 పేజీలుగా తయారుచేసి సీల్డుకవం ‾లో సిఐడిఅధికారులు హైకోర్టుకుసమర్పించారు. శుక్రవారానికి వాయిదావేయడంతో ఆరోజు ఏంతీర్పు వెలువడనుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు నిందితుడు తరపున న్యాయవాది సిఐడి నివేదికలను కోరుతూ దాఖలుచేసిన అభ్యర్థనను న్యాయమూర్తి తిరస్కరించారు.దీంతో ఈ కేసు బలం ఏపాటిదో, రవికుమార్ ఆస్తుల వివరా లపైవెలువడే ఆదేశాలు తీవ్రస్థాయిలోనే ఉంటాయనేది అందరూ ఊహిస్తున్నారు.

# నేడు తూ.గో జిల్లాలో సిఎం పర్యటన

>> నల్లజర్లకు బయలుదేరతారు. 10.55 గంటలకు నల్లజర్లకు చేరుకుంటారు. స్థానికంగా ఉన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం వర్క్ షాప్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన 'రైతన్నా... మీ కోసం' స్టాళ్లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.50 గంటలకు ప్రజావేదిక సభలో రైతులు, రైతు కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి అయ్యి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 01.45 గంటల నుంచి 03.15 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొనున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

# పొడిగింపు

>> విధానాలపై కృష్ణా ట్రిబ్యునల్-2 ఇంతవరకూ తుది నిర్ణయాన్ని వెలువరించలేదు. ప్రస్తుతం ఈ అంశం ఇంకా ట్రిబ్యునల్ పరిధి లోనే ఉంది. ఈ నివేదికను సమర్పించడానికి మరో ఏడాది గడువు ఇవ్వాలని ట్రిబ్యునల్ చేసిన విజ్ఞప్తి మేరకు దాని గడువును 2026 జులై 31 వరకు పొడిగించాం' అని కేంద్రమంత్రి వివరించారు.

# ప్రధాని కార్యాలయం పేరు 'సేవాతీర్థ్'గా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియల్లో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను ఇప్పటికే 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేసారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి.

## ఆవిష్కరణలకు పట్టం కడదాం

>> స్థాయి వరకు ఎంతో మంది సరికొత్త ఆవిష్కరణలతో తమ సామర్థ్యాన్ని చాటుకున్నారు. అలాంటివారిని గుర్తించి బయటకు తీసుకురా వాలి. వారి ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు రక్షణ కల్పించడం ముఖ్యం. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారిని గుర్తించి వారిని విపణికి పరిచయం చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. అవసరం అయితే ఎంఎస్ఎంఇ పార్కుల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తాం. మన అవసరాలకు తగిన విధంగా మనమే వస్తువులు తయారు చేసుకోవాలి. 2047 నాటికి దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతుంది అన్నారు.

## భూ సేకరణకు ఉత్తర్వులు

>> చేస్తుంది. అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రైల్వేలైన్ నిర్మాణాలు ఈ విడుతలో చేయనున్నారు.తాజా ఉత్తర్వులతో వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితో పాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర దక్షి ణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అను సంధానం కానున్నాయి. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు.

### వారం - వర్జ్యం

03-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.12.24
భరణి సా.5.57, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : తె.4.25 - 5.49
దు.ఉ.11.36-12.21
శుభసమయం:ఉ.9.30-10.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం** : సనాతన విద్యల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నరదృష్టి అధికంగా ఉంటుంది. వెన్ను నొప్పి బాధిస్తుంది.

**వృషభం:** ఒక సమస్య తీరితే మరో సమస్య పరిష్కరించుకోవలసి వస్తుంది. వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు.

**మిథునం:** సౌందర్య సాధక చిట్కాలు పాటిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. శుభవార్తలు వింటారు.

**కర్కాటకం** : నిష్కారణమైన వేధింపుల నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు. వాహన సౌఖ్యం.

**సింహం:** కొత్త ఒప్పందాలతో తొందర పాటు వద్దు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు సౌలభ్యం.

**కన్య** :వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల** : మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పేవారు అధికంగా ఉంటారు. తగు జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం.

**వృశ్చికం:** పనులు మందకొడిగా సాగుతాయి. ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రతిష్ఠకు ఎక్కువ విలువను ఇస్తారు.

**ధనుస్సు:** బాధ్యతలు అధికమవుతాయి. ఉద్యోగులకు బదిలీలు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. ఉపయుక్తం లేని అంశాలు ఈ రోజు కాలహరణానికి కారణం అవుతాయి.

**కుంభం:** కోర్టు, తీర్పులు, పంచాయితీలు, అలసటకు, ప్రయాసకు గురి చేస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి. వస్త్రాలాభం.

**మీనం** : ఒకటి రెండు సార్లు ఆలోచించి నిదానంగా అడుగువేయడం మంచిది. కాంట్రాక్టులు దక్కుతాయి.ధన లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇమ్రాన్ అనారోగ్యంపై వెల్లువెత్తిన నిరసనలు

## జైలులో ఆయన పరిస్థితిపై విభిన్న అభిప్రాయాలు

**రావల్పిండి, డిసెంబరు 2:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను కలిసేందుకు పార్టీ నేతలకు, కుటుంబ సభ్యులకు కూడా అనుమతి లభించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి నిరసనగా నేడు ఇస్లామాబాద్ హైకోర్టు, రావల్పిండిలోని అదియాలా జైలు వెలుపల ఆందోళనలు చేపట్టనున్నట్లు పీటీఐ ప్రకటించింది. ఇమ్రాన్ ఖాన్ మరణించారంటూ వదంతులు వ్యాపించడంతో ప్రభుత్వం ఇస్లామాబాద్, రావల్పిండి నగరాల్లో మూడు రోజుల పాటు సెక్షన్ 144 విధించింది. ఈ నిరసనల గురించి పీటీఐ నేత అసద్ ఖైసర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఉభయ సభల సభ్యులు తొలుత ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద సమావేశమై, అక్కడి నుంచి అదియాలా జైలు వరకు ర్యాలీగా వెళ్తారని తెలిపారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను జైలు అధికారులు అమలు చేయడం లేదు. అందుకే నిరసన చేపట్టాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ ఖాన్‌ను కలిసేందుకు ఆయన కుటుంబ సభ్యులను కూడా అధికారులు అనుమతించడం లేదు. ఇటీవల ఖైబర్ పఖ్తుంఖ్వా ముఖ్యమంత్రికి సైతం ఎనిమిదోసారి కూడా ఇమ్రాన్‌తో భేటీకి అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన జైలు బయట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇమ్రాన్ ఆరోగ్యంపై వస్తున్న వదంతులను అదియాలా జైలు అధికారులు ఖండించారు. ఇమ్రాన్ ఖాన్‌ను జైలు నుంచి ఎక్కడికీ తరలించలేదని, ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్‌కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

నన్ను స్కాన్ చేయండి

(12-01-26) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL14729692, 14774010. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL14395732, 14443912, 14459485. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL13697610, 14850856, 14869740. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL14354540, 14458422, 14528579, 14851955. బాపట్ల - జీ బీ సీ రోడ్; PLN3SGL14414949, 14890405. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL14612723, 14602321, 14659630. చీరాల - సంత బజార్; PEJ9SGL14369429, 14878096. గుడివాడ - బిజిఎల్; P563SGL13648715, 14357177, 14500287, 14849688. (13-01-26) గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL14705499, 14863861, 14876275. గుంటూర్ - కొత్తపేట; P73FSGL14776397. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL13658771, 14563064, 14797002, 14880581, 14868215, 14870035, 14920999. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL14717017, 14730928, 14758413, 14891276. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL14463763, 14601996, 14634201, 14776430, 14822462, 14870883. కాకినాడ - జగన్నాయక్‌పూర్; PBW1SGL14599593. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL14655775, 14687998, 14707826. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL14369370, 14438431, 14647098. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL14418946, 14653215. (15-01-26) నందిగామ - మైన్ రోడ్; PLN1SGL14783224, 14863543, 14918908. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL14414588, 14564766, 14876645, 14874954. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL14377496, 14461484, 14553964, 14758244. 14866880. 14898088. నెల్లూర్ - బీజీఎల్; P468SGL14875743. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL14706437, 14737897. 14893409. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL13441144. 14449545, 14600231, 14878991, 14910062. పీలేరు - కడప రోడ్; PEG3SGL14796335, 14839725, 14918010. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL14397100, 14842337. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13755182, 14370346, 14419689, 14435762, 14438228, 14576643, 14660228, 14716975. (16-01-26): రాజమండ్రి - ఏవీ అప్పారావ్ రోడ్; PKD8SGL14648006. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13826029, 14379037, 14635210, 14635598, 14658701, 14781766. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL14532830. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL14803627. శృంగవరపు - కోట; PBW6SGL14369813, 14495616, 14600226. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL14376764, 14477377, 14478961, 14560436, 14835218, 14873190. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL14361009, 14388747, 14552480, 14914332. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL14474861, 14557348. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL13582070, 14349711, 14515344, 14656453, 14847307. (17-01-26) తిరుపతి - బీజీఎల్; P442SGL14554840, 14826043, 14825431, 14826316. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL14493996. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL13780189. తుని - సినిమా రోడ్; PBW9SGL14563288, 14738645, 14732407, 14760628, 14843610, 14901584. విజయవాడ - అజిత్ సింహ్ నగర్; PLB9SGL13604113, 14519325, 14692038, 14801169, 14889574. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL14392465, 14517958, 14653357, 14817378. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL14654574. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL14687281. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL14510602, 14718653, 14752096, 14900523, 14921131. (19-01-26): విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL14892632. విజయవాడ - రామవరపాడు; PMB5SGL14481014, 14583586. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL14731156, 14820959. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL14369929, 14456468, 14456382, 14758456. వైజాగ్ - బీజీఎల్; PNQ5SGL14601373. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL14353718, 14382866, 14481250, 14648625, 14690882. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL14416931, 14708490, 14707902, 14707045, 14707464, 14795946, 14870425, 14899809. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL14355321, 14560633, 14753254, 14891279. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL14352095, 14375849, 14565854, 14564853, 14576530, 14600481, 14738924, 14886147. (20-01-26) వైజాగ్ - మధురవాడ; PI93SGL14420458, 14475322, 14529193, 14575591, 14681245, 14718034. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL14411268, 14713957. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL14481574, 14479399, 14820162. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL14818378. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL14658406, 14692988, 14815332. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13547769, 14368059, 14528636, 14559795, 14727803, 14765078, 14828589, 14849582, 14849972, 14915963. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL14394332, 14495639, 14728852, 14776507. విజయనగరం - ఫోర్ట్ ఏ జె రోడ్; PBX1SGL14403034, 14409155, 14443920, 14498902, 14581648, 14817346, 14866421, 14896836. విజయనగరం - ఎంజి రోడ్; PCZ4SGL14360171.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

హాబిట్
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

3-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 302 పేజీలు: 16 వెల: 6.50

# ప్రత్యామ్నాయ విద్యుత్‌కు ప్రోత్సాహం

## ఇక వినియోగదారే విద్యుత్ ఉత్పత్తిదారు

### ప్రభుత్వ భవనాలపై భారీగా సౌర విద్యుదుత్పత్తి

### ఫెర్రో అల్లాయ్స్‌కు మరో యేడాది ప్రోత్సాహకాలు

### ఆర్టీసికి త్వరలో వెయ్యి ఇవి బస్సులు: సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో విద్యుత్‌శాఖపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలపై విద్యుత్తుభారం పడకుండా ఎనర్జీరంగంలో కీలక సంస్కరణలు తీసుకుని వచ్చామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రత్యామ్నయ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పిఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైనపరిశ్రమలుగా వీటినిగుర్తించి మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సిఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సిఎం సూచించారు. పిఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు.

ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈమేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌరఫలకలను ఏర్పాటుచేసి 150 మెగా వాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సిఎం సూచించారు. >>2



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రాష్ట్ర మంత్రులు లోకేష్, అనిత భేటీ అయిన దృశ్యం. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

## 'మొంథా' పరిహారం సత్వరమే ఇవ్వండి

### ఆ తుఫాన్‌తో రూ. 6,352 కోట్ల నష్టం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరిన మంత్రులు లోకేష్, అనిత

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన మొంథా తుపాను కారణంగా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో అన్నిరంగాలకు కలిపి రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత తెలిపారు. న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రులు లోకేష్, అనిత లు భేటీ అయి మొంథా తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొంథా తుపాను వల్ల మొత్తం 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయి. అక్టోబర్ 28వ తేదీ రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100 కి.మీ. వేగంతో గాలులతో భారీవర్షం కురవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3వేలు అందించాం. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి >>2

### 'మొంథా తుఫాన్‌తో 27 లక్షల మంది రైతులకు నష్టం'

కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు మంత్రి లోకేష్ వినతి పత్రం 2లో

## నేడు తూ.గో జిల్లాలో సిఎం పర్యటన

**విజయవాడ డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు తూర్పు గోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బుధవారం జరగనున్న రెండు కార్యక్రమాల్లో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపుఉదయం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరగనున్న 'రైతన్నా... మీ కోసం' వర్క్ షాప్‌లో పాల్గొననున్నారు. గత నెల 24వ తేదీ నుంచి 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 'రైతన్నా...మీకోసం' పేరుతో రైతుల ఇంటికి వెళ్లి ప్రచారంనిర్వహించారు. ఇంటింటా చేసిన ప్రచారంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను ప్రచారం చేశారు. అలాగే సీఎం చంద్రబాబు రాసిన లేఖను ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఈ ప్రచారంలో క్షేత్ర స్థాయి అధికారులు మొదలుకుని ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 'రైతన్నా...మీ కోసం' వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నల్లజర్లలో జరగనున్న వర్క్ షాప్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంట లకు సిఎం క్యాంప్ ఆఫీస్ నుంచి >>2

## సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం

### స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పారిశ్రామిక అనుసంధానం ముఖ్యం: డిసిఎం పవన్

**విజయవాడ, డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలకు గుర్తింపు, భద్రత, ప్రోత్సాహం అనే అంశాలపై దృష్టి సారించాలని అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిత్వశాఖల నిర్వహకులు,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను గుర్తించి తక్షణం పేటెంట్ హక్కు కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు కావాల్సిన ప్రోత్సాహం అందించగలిగితే గ్రామ స్థాయి నుంచి కొత్త తరం ఆవిష్కర్తలను బయటకు తీసుకురావచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి మోడీ సంకల్పం మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో మనవంతు భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర శాస్త్ర సాంకేతికశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. రాజమండ్రిలోని స్వామి జ్ఞానంద ప్రాంతీయ సైన్స్ సెంటర్ కార్యకలాపాలపై



సమీక్షి ంచారు. నూతన ఆవిష్కర్తల అన్వేషణ, ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు నూతన ఆవిష్కరణలే ప్రాథమిక చోదక శక్తి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలను గుర్తించడం, ప్రోత్సాహం అందించడం, వాటిని సాకారం చేసుకుని మార్కెట్‌కి చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కీలకం. స్టార్టప్ లతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. విశ్వ విద్యాలయం స్థాయి నుంచి పాఠశాల >>2

## కృష్ణా ట్రిబ్యునల్ గడువు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా ట్రిబ్యునల్-2 గడువును 2026 జులై 31 వరకు పొడిగించినట్లు కేంద్ర జలశక్తి శాఖ సహాయమంత్రి రాజ్‌భూషణ్ చౌదరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాద పరిష్కారం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు విధివిధానాలపై ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాలపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. 'ఏపీ తెలంగాణాల మధ్య కృష్ణా జల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు విధి >>2

## పలు జిల్లాల్లో మూడు రోజులు వర్షాలు

### తీరం నుంచి 25 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతం

**విజయవాడ, డిసెంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతిపశ్చిమ బంగాళాఖాతం ఆనుకొని వాయుగుండం కొనసాగుతోంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షి ణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం కదలుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదిలినట్లు వెల్లడించారు. తీరం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయ్యింది. ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా వాయుగుండం కదులుతోంది. మరో 12 గంటల్లో బలమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి.

గంటకు 45-55 కి.మీ. మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నైరుతి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షి ణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం ఉంది. గత 6 గంటల్లో గంటకు 3 కి.మీ వేగంతో వాయుగుండం దక్షి ణ నైరుతికి కదిలింది. వాయుగుండం యొక్క కేంద్రం తీరానికి 25 కి.మీ. దూరంలో ఉన్నది. ఇది ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా కదులుతూ బలహీనపడుతోంది. రాబోయే 12 గంటల్లో తీవ్రత తగ్గే అవకాశం ఉంది.

ఇది 12 గంటల్లో సుస్పష్ట అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో రేపు చాలా చోట్ల, కోస్తాంధ్రలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈరోజు కోస్తాంధ్రలో గంటకు 4555 కి.మీ గరిష్టముగా 65 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని విశాఖ వాతావరణశాఖ అధికారి పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దక్షి ణ కోస్తాలో పోర్ట్‌లో 3 నెంబర్, ఉత్తర కోస్తాలో పోర్ట్ లో 1 నెంబర్, కాకినాడలో 2 వ నెంబర్ హెచ్చరిక జారీ చేశారు.

## 'సర్'పై 9,10 తేదీల్లో పార్లమెంటులో చర్చ

### 8న వందేమాతరం 150వ వార్షికోత్సవంపై చర్చ

### బిఎసి సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయే అవకాశముంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన నిర్వహించిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు 'ఎక్స్'లో వెల్లడించారు. డిసెంబరు 8వ తేదీ సోమవారం ప్రశ్నోత్తరాల అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి జాతీయగీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవంపై లోక్‌సభలో చర్చ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ 9వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సంస్కరణలపై చర్చ నిర్వహించాలని >>2

## సీల్డుకవర్‌లో సిఐడి దర్యాప్తు

### నిందితుడి తరపున న్యాయవాది అభ్యర్థన తిరస్కరణ

### పరకామణి కేసు విచారణ 5వ తేదీకి వాయిదా



**తిరుమల, డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి చోరీ కేసులో సిఐడి అధికారులు చేపట్టిన దర్యాప్తు వివరాలను సీల్డ్‌కవర్‌లో మంగళవారం అధికారులు హైకోర్టుకు నివేదించారు. రిజిస్ట్రార్ జ్యూడీషియల్ ద్వారా న్యాయమూర్తికి నివేదికలను అందజేయడంతో తదుపరి 5వతేదీ శుక్రవారానికి ఈ కేసు విచారణ వాయిదా వేశారు. 26 రోజుల పాటు 35 మంది వరకు సాక్షులను, అధికారులను, మాజీ ఛైర్మన్‌లను, ఫిర్యాదిదారులను, నిందితుడ్ని పలు కోణాల్లో విచారణ చేసి రాబట్టిన వివరాలను రికార్డుచేసి 156పేజీల నివేదికలను మంగళవారం న్యాయమూర్తి ముందు ఉంచారు. దీంతో ఈకేసు విచారణ చేపడితే తదుపరి ఎలాంటి ఆదేశాలు,ఉత్తర్వులు వెలువడిస్తారని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. అయితే శుక్రవారానికి వాయిదా వేయడంతో అప్పటివరకు ఆ సీల్డుకవర్‌లో నిక్షిప్తమైన వివరాలు, ఆధారాలు ఏమిటనేది టిటిడి వర్గాల్లో, రాజకీయనేతల్లో ఆసక్తికరమైన చర్చమొదలైంది. 2023లో జరిగిన పరకామణిలో చోరీ కేసు 920 అమెరికన్ డాలర్లను గుమస్తా సివి రవికుమార్ దొంగతనం చేయడం, దీనిపై అప్పటి ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ పట్టుకుని తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. దానిపై పోలీసులు కేసునమోదు చేశారు. అనూహ్య రీతిలో ఈ కేసులో దర్యాప్తు అనేక మలుపులు తిరగడం, ఏకంగా అప్పటి టిటిడి బోర్డు పెద్దలు నిందితుడు రవికుమార్ నుండి 14కోట్ల రూపాయలు విలువచేసే ఆస్తులను శ్రీవేంకటేశ్వరస్వామికి కానుకగా స్వీకరించడం జరిగిపోయింది. అప్పటికే ఈకేసులో నిందితుడ్ని కాపాడి లోక్‌అదాలత్‌లో రాజీచేసుకున్నారు. అక్కడికి భక్తులు సమర్పించిన కానుకల చోరీ కేసు మూసివేశారు. అయితే గత ఏడాది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో హైకోర్టులో శ్రీనివాసులు అనే వ్యక్తి పిటిషన్‌తో హైకోర్టు న్యాయమూర్తి విచారణకు ఆదేశించడం, తిరిగి మూసేసిన కేసులో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ నవంబర్ 6వతేదీ నుండి ప్రత్యేక బృందాలతో సమగ్రంగా క్షేత్రస్థాయిలో లోతైన దర్యాప్తు చేపట్టారు. సిఐడి చోరీకేసులో విచారణలో భాగంగా రెండవ దఫా తిరుపతికి వస్తున్న పూర్వ ఎవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా మృతి చెందడంకూడా నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

నిందితుడు రవికుమార్, అతని భార్య రమ్యనుండి మొదలుపెట్టిన విచారణ మాజీ టిటిడి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డిని, పూర్వ సివిఎస్ఒ నరసింహకిశోర్, విజిఒ గిరిధర్,మరో విఐ పద్మ >>2

## కొత్త టూరిజం పాలసీద్వారా ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్

### రాష్ట్రంలో ఫిల్మ్ టూరిజానికి ప్రాధాన్యం

**విజయవాడ డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి టూరిజం కొత్త పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు, రాయితీలు తమ ప్రభుత్వం అందిస్తుందని ఎపి పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. ముంబయిలో జరిగిన ప్రతిష్టాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని మంగళవారం మంత్రి కందుల దుర్గేష్, పర్యాటకశాఖ ఎండి, ఎపిటిఎ సిఇఒ ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశంచేసి పెట్టుబడులను ఆహ్వానించారు.

తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్‌లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ 2047ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సృజ నాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు.

రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు. అదే విధంగా సినిమా షూటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త "సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ"ని త్వరలో తీసుకురాను న్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏకు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్‌జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి.రాకేష్‌లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయిచర్చించారు. అదేవిధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమారంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.

## నకిలీ మద్యం కేసు: మరో ఇద్దరిని నిందితులుగా చేర్చిన ఎక్సైజ్ పోలీసులు

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో మరో ఇద్దరిని నిందితులుగా ఎక్సైజ్ పోలీసులు చేర్చారు. ఈ .కేసులో ఏ24గా జినేష్, ఏ25గా శిబూను ఎక్సైజ్ పోలీసులు.చేర్చారు. నిందితులు సుదర్శన్, బాలాజీపై ఎక్సైజ్ అధికారులు పీటీ వారెంట్ దాఖలు చేసారు..ఎక్సైజ్ అధికారులు వేసిన పీటీ వారెంట్‌ను కోర్టు.. అనుమతించింది, ఈనెల 15 లోపు నిందితులను కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.

## రెండో విడత భూ సేకరణకు ఉత్తర్వులు

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్‌ల్యాండ్ సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్‌డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపుకుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ఆదేశాల్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. రెండవ విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం >>2


ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు
శ్రమించే భావం, విమర్శలను భరించే
సహనం ఉండాలి.

-షేక్ స్పియర్

# పౌష్టికాహార లేమి!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతం వరకు భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదిక ఏనాటి నుంచో చెప్తున్నది. ప్రజలు ఏ మేరకు పౌష్టికవిలువలు ఉన్న ఆహారం తీసుకుంటున్నారనేది దేశ ఆర్థిక పరిస్థితికి సంకేతాలుగా నిలుస్తుందంటారు. భారత్‌లో గత మూడు దశాబ్దాల్లో ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఆహార అలవాట్లు కూడా మారిపోయాయి. సాగు భూములు పెరగడంతోపాటు వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానం చోటు చేసుకోవడంతో ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. అయినా ఇప్పటికీ దేశంలో పదిహేను శాతం జనాభాకు ఆకలి బాధలు తప్పడం లేదని అనేక సర్వేలు వెల్లడి చేస్తున్నాయి.నూటపదిహేను దేశాల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ప్రపంచ ఆకలి సూచి 2019లో భారత్ నూట రెండో స్థానం. దేశంలో ఇప్పటికే దాదాపు ఇరవై కోట్ల మందికి పైగా పౌష్టికాహార సమస్యలతో సతమతమవుతున్నారు. ఇందులో పదిహేను నుంచి నలభైఐదేళ్ల వయస్సు ఉన్న మహిళల్లో యాభైఒక్కశాతం అత్యంత బలహీనంగా ఉంటున్నారని ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్‌ఏఓ) నివేదిక స్పష్టం చేస్తున్నది. చాలా మంది రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు డెబ్బై శాతం సరైన పౌష్టికాహారం లభించక రకరకాల సమస్యలతో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తు న్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కనులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందివ్వకపోవడం కూడా పాల కుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. అలాని పాల కులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షల కోట్లు వెచ్చించారు. అయినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. ఇప్పుడు కొత్త చట్టాలు ప్రవేశపెట్టకపోతేపోయారు ఉన్న పథకాలను ఏమేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. నిశితంగా పరిశీలించి, పరిశోధిస్తే ఈ పథకాలకు కేటాయించిన నిధులు అక్రమ మార్గాలకు ఎలా మళ్లిస్తున్నారో దర్యాప్తు జరిపితే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. పర్యవేక్షణ లోపం కారణంగా తల్లీబిడ్డకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా పటిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లోనేకాదు, ప్రపంచ వ్యాప్తంగా కూడా పౌష్టికాహారలోపం పెచ్చరిల్లిపోతుందనే చెప్పొచ్చు. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాల ఆహార సమస్య అధికంగా ఉంది. ఈ సమస్యను అధిగమించేందుకు పౌష్టికాహారాన్ని అందించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులు,స్వచ్ఛంద సేవాసంస్థలు, నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశ పెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లక్ష్యంగా పని చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన అంగన్‌వాడీ కేంద్రాలు ఆ దిశగా అడుగులు వేయ లేకపోతున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా అయ్యే సరుకుల్లో నాణ్యత లోపిస్తున్నట్లు ఏనాటి నుంచో ఆరోపణలున్నాయి. అప్పుడప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటాం, పునరావృతం కాకుండా చేస్తామంటూ చెప్తున్నారే తప్ప ఆచరణలో జరగడం లేదు. ఇంకొకపక్క పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మరింత చొరవ తీసుకొని సన్న బియ్యాన్ని ఈ పథకం ద్వారా అందిస్తున్నది. ఈ పథకం పట్ల సన్నజనం ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నది. గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా వస్తున్న దొడ్డు బియ్యాన్ని తినలేక ఐదో, పది రూపాయలకు కిలో అమ్ముకునేవారు. అప్పుడు అది దళారులకు ఒక కవ చంగా మారిపోయి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తి కల్పించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాలను సవరించి, పర్యవేక్షణను మరింత పటిష్టం చేస్తే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకుంటాం. ప్రజలకు పౌష్టికాహారం లభించి ఆరోగ్యవంతమైన భారత్ వర్ధిల్లుతుంది.

హింసకూ హేతువు అహంకారం. అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీరమణ మహర్షి

ఇచ్చింది మరిచిపోవడం, పుచ్చుకున్నది జ్ఞాపకముంచుకోవడమే స్నేహం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



## కళల్లో ఫిలిగ్రీ శిల్పకళ ఒకటి

**కరీంనగర్‌కు** ప్రత్యేకమైన ప్రతిష్ఠను తీసుకువచ్చిన కళల్లో ఫిలిగ్రీ శిల్పకళఒకటి. శతాబ్దాలుగా వెండి నూలుపోగులతో అద్భుతమైన సంక్లిష్ట ఆకృతులను సృష్టించే ఈకళ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచింది. ఇటువంటి అరుదైన, అద్భుతమైన కళను ప్రధానమంత్రి తన 'మన్ కి బాత్'లో ప్రస్తావించడం కేవలం ప్రశంస మాత్రమే కాదు, కళాకారులకే కాదు ప్రాంతానికే గర్వ కారణం, భవిష్యత్తుకు ఆశాజ్యోతి కూడా. తరతరాలుగా తమ కుటుంబ సంప్రదాయంగా ఈ కళను కొనసాగిస్తున్న శిల్పకారులకు ఈ గుర్తింపు మహత్తర ప్రోత్సాహం. వారి నైపుణ్యం, సహనం, అనుభవం వంటి విలువైనఅంశాలు దేశ ప్రజలకు తెలియజేయడానికి ఇది గొప్ప అవకాశం. ఈ గుర్తింపు కొత్త మార్కెట్లు, ఆన్‌లైన్ వేదికలు, అంతర్జాతీయ అవకాశాలు వంటి కొత్త తలుపులు తెరవగలదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## 34 జీవోను అమలు చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్నవిద్యావైద్య ఇతరఉద్యోగులకు7ఆగస్టు 2025 రోజున ప్రకటించిన 34జీవోను అమలుచేయాలి. వికలాంగుల ఉద్యోగులకు బదిలీలు. డిప్యూటేషన్‌కు సంబంధించి తీసిన34జీవో ప్రకారం వారికి అనుకూలమైన ప్రదేశంలో విధులునిర్వహించే విధంగా వారివైకల్యం, ఆరోగ్య, మానసిక,కుటుంబ అవసరాలను దృష్టిలోపెట్టుకొని వారు కోరుకున్నచోటవిధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. ఉద్యోగ వికలాంగుల కు సంబంధించిన 34 జీవోను కచ్చితంగా అమలు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## మద్యనిషేధంపై అవగాహన పెంచాలి

**భారతదేశం** వంటి విభిన్న సాంస్కృతిక దేశంలో మద్యం వినియోగం ఎప్పటినుంచో సామాజిక,ఆరోగ్య,ఆర్థిక సమస్యలకుమూలమై ఉంది. గృహహింస, రోడ్డుప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, పేదరికం మద్యాసక్తి వల్లే పెరుగుతున్నాయి. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం కారణంగా ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించడంలో వెనుకడుగు వేస్తుంటాయి. కానీ ఆర్థిక లాభం కన్నా ప్రజల ఆరోగ్యం, సామాజిక శాంతి ముఖ్యమైనవి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఉద్యోగుల** పెండింగ్ బిల్లులకు సంబంధించి నెలకు రూ.700 కోట్లు సరిపోవడం లేదు, రూ.1,500 కోట్లు చెల్లించాలి ఇచ్చిన హామీ మేరకు డీఏను విడుదల చేయాలి. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)నుంచి ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు మినహాయింపునిచ్చేందుకు పార్లమెంటులో చట్టసవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలి. జూన్ 13న విడుదల చేసిన డీఏ ఉత్తర్వులను అమలు చేయలి. ఆరోగ్య కార్డులు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని తక్షణమే ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ ఉత్తీర్ణత కావాలన్న నిబంధన నుంచి మినహాయించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## పూర్వ వైభవం రావాలి

**ఒకనాడు** తెలుగునాట పాడి పంటలు వెల్లివిరిసేయి. గ్రామాలలో నిత్యం పాలు,నెయ్యి, తేనెలు పుష్కలంగా లభించేవి. నదులలో నీరు నిండుగా ప్రవహించేవి. ఎప్పుడూ సిరిసంపదలతో విలసిల్లుతూ లలితకళలు నాట్యమాడేవి. శాతవాహన, ఇక్ష్వాక, కాకతీయ, విజయనగర సామ్రాజాల కాలంలో తెలుగుతేజం వెలుగొంది అనంత కీర్తిని ఆర్జించింది. ఆనాటి సిరిసంపదలను తిరిగి తెలుగు రాష్ట్రాలు సాధించాలి. ప్రజా జీవితాన్ని సౌభాగ్యవంతం చేయాలి. అప్పటి తెలుగ భాషను, కళా ప్రాభవాన్ని పున:ప్రతిష్టించాలి.ఆ లక్ష్యసాధన కోసం రెండుతెలుగు రాష్ట్రాలు సహకరించుకుంటూ ముందుకు సాగితే పూర్వ వైభవం తథ్యం.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## 12వ పీఆర్సీ కమిషన్ ప్రకటించాలి

కేంద్ర ప్రభుత్వం ఒకటి జనవరి 2026వ సంవత్సరము నుంచి అమలు కాబోయే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మరియు పెన్షనర్ల 8వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ జడ్జినినియమించడం జరిగింది.కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకటి జూలై 2023 నుండి అమలు కావలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల 12వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌ను ఇప్పటివరకు నియమించలేదు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి, 12వ పీఆర్సీ అమలు చేసి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తగు న్యాయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విత్తన బిల్లు ఎవరి కోసం?

***విత్తనాల పైన ధరల విషయంలో రాష్ట్రప్రభుత్వ నియంత్రణఉండాలి. విత్తనాల ఉత్పత్తి పైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలనియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాల పైన కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతులలో విత్తనాలు కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతం పైగా ఆధారపడ్డ వ్యవసాయ రంగానికి ప్రధా నమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్నారు. ఇంత పెద్ద చట్ట సవరణకు తూతూ మంత్రంగా కొన్ని రోజులు కాకుండా ఒక సంవత్సరం దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఒక పెద్ద చర్చ పెట్టి, మట్టి మనుషులైనా రైతుల నుండి రైతు సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలి.***

పులి రాజు

పదివేల సంవత్సరాల క్రితం భారతదేశంలో వ్యవసాయం ప్రారంభమైందని చరిత్ర చెబుతుంది. గతంలో ఎన్నడూ కూడా మన వ్యవసాయం విత్తనాలు ఉత్పత్తి చేసిందే కానీ విత్తనాలు కొనుగోలు చేయలేదు. కానీ హరిత విప్లవం తర్వాత హైబ్రిడ్ విత్తనాల పేర్లతో విత్తనాల అమ్మకం, దిగుమతి పెరిగింది. గత 20, 25 సంవత్సరాల క్రితం ప్రతి రైతు ఇల్లు ఒక 'విత్తన భాండాగారమే'! అప్పుడు రైతులు పండించిన పంటలో కొంత మంచి భాగాన్ని విత్తనాలుగా నిలువ చేసుకొని అదే విత్తనాలను మళ్లీ పెట్టుకుని పెట్టుబడులేని వ్యవసాయం చేసేవారు. కానీ 20, 25 సంవత్సరాల నుండి ప్రభుత్వం,కార్పొరేట్ విత్తన కంపెనీలు క్రమంగా రైతుల దగ్గర నుండి విత్తనాలను దూరం చేసి ఇప్పుడు ఏ చిన్న పంట పెట్టుకోవాలన్న విత్తనాల కంపెనీలపైన ఆధారపడి భారతదేశ వ్యవసాయ రంగం నడుస్తుందని అనడంలో అతిశయోక్తి లేదు. రైతులకు విత్తనాలు భారం కావడంతో పెట్టుబడులు పెరిగి రైతుల ఆత్మహత్యలకు విత్తనాల కొనుగోలు కూడా ఒక ప్రధాన కారణం అయింది. దేశవ్యాప్తంగా 540 విత్తన కంపెనీలు ఉన్నాయి. అవి సంవత్సరానికి దాదాపు 65 నుండి 70 వేల కోట్ల రూపాయల విత్తన వ్యాపారం చేస్తున్నాయని ఒక అంచనా! వ్యవసాయానికి భూమి ఎంత ముఖ్యమైనదో విత్తనం కూడా అంతే ముఖ్యమైనది. ఇది గమనించిన విత్తన కంపెనీలు ప్రతి సంవత్సరం 5000 కోట్ల రూపాయల నకిలీ విత్తనాలు అమ్ముతున్నాయని ఒక అంచనా! ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ ఒక దగ్గర నకిలీ విత్తనాలతో నష్టపోతున్న రైతులను చూస్తూనే ఉన్నాం. తాజాగా మెదక్ జిల్లా, చేగుంట మండలం, రుక్మాపూర్ గ్రామంలో ఒక విత్తన కంపెనీ వరి నకిలీ విత్తనాలతో సుమారు 45 మంది రైతులు 100 ఎకరాలలో వరి పంట వేస్తే ఒక ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఆనకిలీ విత్తనాలతో ఒక ఎకరాకు 6, 7 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో ఆ రైతులు ఆత్మహత్యలే శరణ్యమని లబోదిబోమంటున్నారు. ఈ నకిలీ విత్తనాలతో పంట దిగుబడి రాలేదని ఎవరికి ఫిర్యాదు చేయాలో ఎవరికి మొరపెట్టుకోవాలో కూడా సరైన వ్యవస్థ లేక రైతులు నష్టపోతున్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ విత్తన బిల్లు 2025 డిసెంబర్ 11 వరకు రైతులు, రైతు సంఘాలు సూచనలు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో పెట్టింది. ఈ బిల్లు సాగుదారుల కోసమా? కార్పొరేట్ల కోసమా? అని రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి. ప్రభుత్వం నకిలీ విత్తనాలను అరికడుతుందని చెబుతోంది, కానీ విమర్శకులు కార్పొరేట్ పక్షపాతం,జన్యు వైవిధ్యానికి ముప్పు, దేశ విత్తనాల ప్రస్తావనలేదని హెచ్చరిస్తున్నారు. 16 నవంబర్ 2025, విత్తన రంగాన్ని నియంత్రించే నిబంధనలను సమూలంగా మార్చడానికి భారత ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విత్తనాల బిల్లు, 2025, 1966 విత్తనాల చట్టం, 1983 విత్తన నియంత్రణ ఉత్తర్వులను




భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త చట్టం నాణ్యమైన విత్తనాల సరఫరాను మెరుగుపరుస్తుందని, నకిలీలను అరికట్టగలదని, రైతులకు ఎక్కువ రక్షణ కల్పిస్తుందని అధికారులు చెబుతున్నారు. కానీ,2004, 2019లో మునుపటి ప్రయత్నాల మాదిరిగానే, ఈ బిల్లు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. రైతు సంఘాలు,విత్తన నిపుణులు, పౌర సమాజ సంస్థలు ప్రతిపాదిత చట్టం సాధారణ సాగుదారుల కంటే, ముఖ్యంగా సాంప్రదాయ, రసాయన రహిత వ్యవసాయంపై ఆధారపడే వారికంటే విత్తన కంపెనీలు వ్యవసాయ వ్యాపారాలకు బాగా సరిపోతుందని అంటున్నారు. రైతు విత్తనాలు కొన్నప్పుడు విత్తనాలు అమ్మే కంపెనీ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలి.జిల్లాలో ఏ డీలర్ కు ఎంత సీడ్ ఇచ్చారో కంపెనీ జిల్లా వ్యవసాయ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి.జిల్లా వ్యవసాయ అధికారికి కంపెనీ వారు సీడ్ ఎక్కడ ఉత్పత్తి చేసింది? ఏ రైతు వద్ద ఉత్పత్తి చేసింది?తనిఖీ చేసి రిపోర్ట్ ఇచ్చిన అధికారి, కంపెనీ వివరాలు మ్యానుఫ్యాక్చరింగ్ చేసిన యూనిట్ వివరాలు అన్నీ కూడా ఇవ్వాలి. సర్టిఫై చేసిన ఇన్స్పెక్టర్ ఇచ్చిన వివరాలు కూడా ఇవ్వాలి. కంపెనీ వేరే రాష్ట్రంలో నమోదు అక్కడ కార్యకలాపాలు చేస్తుంటే కంపెనీ ఆఫీస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో వేరే రాష్ట్రాలలో ఉన్నప్పుడు ఆ కంపెనీ సీడ్ అమ్ముతున్న రాష్ట్రంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. డీలర్ ఏ రైతుకు ఎన్ని విత్తనాలు అమ్మినది, రైతుకు బిల్లు ఇవ్వాలి. బిల్లులో డీలర్ సంతకం, లేదావేలిముద్ర వేయాలి. డీలర్ ఏ రైతుకు ఎన్ని విత్తనాలు అమ్మినది జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. రైతు తన పొలంలో పండిన పంటను విత్తనం కొరకు వాడిన ఇతర రైతులకు విత్తనం కొరకు అమ్ముకున్న జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. విత్తనం కొన్న రైతులు కూడా ఏ రైతు వద్ద నుండి కొన్నది ఆ రైతు వివరాలు జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేయాలి. జిల్లా వ్యవసాయ అధికారి ఉద్యానవనాధికారి ఆధ్వర్యంలో జిల్లాకు ఇద్దరు సీడ్ వెరిఫికేషన్ అధికారులను ప్రభుత్వం నియమించాలి. నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసి సరఫరా చేసిన వ్యక్తులకు లేదా కంపెనీలకు కఠినమైన శిక్షలను తక్షణమే అమలు చేయాలి. పంట నష్టపోయిన రైతులకు పరిహారం పొందడానికి సులభమైన మార్గం ఉండాలి. స్థానిక మండల వ్యవసాయ అధికారి రిపోర్టు ఆధారంగా నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఒక నెలలోపు అందించే విధంగా చట్టం ఉండాలి. విత్తనాల పైన ధరల విషయంలో రాష్ట్రప్రభుత్వ నియంత్రణఉండాలి. విత్తనాల ఉత్పత్తి పైన ఆయా రాష్ట్ర ప్రభుత్వాలనియంత్రణ, పర్యవేక్షణ కూడా ఉండాలి. విత్తనాల పైన కృత్రిమ కొరత సృష్టిస్తే భవిష్యత్తులో ఆ కంపెనీకి అనుమతులు ఇవ్వకూడదు. దేశీయ లేదా సంప్రదాయ విత్తనాలను కాపాడుకొని భద్రపరిచే విధానం చట్టంలో ఉండాలి. రైతులు పాత పద్ధతులలో విత్తనాలు కాపాడుకునే పద్ధతిని ప్రోత్సహించాలి. 60 శాతం పైగా ఆధారపడ్డ వ్యవసాయ రంగానికి ప్రధానమైన విత్తన చట్టాన్ని సవరణ చేస్తున్నారు. ఇంత పెద్ద చట్ట సవరణకు తూతూ మంత్రంగా కొన్ని రోజులు కాకుండా ఒక సంవత్సరం దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఒక పెద్ద చర్చ పెట్టి, మట్టి మనుషులైనా రైతుల నుండి రైతు సంఘాలు, మేధావుల నుండి అభిప్రాయాలు తీసుకొని చట్ట సవరణ చేయాలి. •

# నితీష్ ముందు ఎన్నో సవాళ్లు!

సయ్యద్ నిసార్ అహ్మద్

దేశంలో మరెవ్వరూ చేపట్టిన విధంగా సుదీర్ఘకాలం సీఎంగా పేరుగాంచిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాజకీయ భవిష్యత్తు మున్ముందు ఎలా ఉండబోతోంది అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది. సీఎంగా నితీష్ మరోసారి బాధ్యతలు చేపట్టాక ఆయన రాజకీయ భవిష్యత్తుకు వచ్చిన ప్రమాదమేమిటీ అన్నది సందేహం వ్యక్తం కావచ్చు. కానీ ఈ సందేహానికి తాజా పరిణామాలు ఊతమిస్తున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండు ఊత కర్రల సాయంతో నడుస్తోంది అన్నది అందరికీ తెలిసిందే ఒకటి ఏపీలోని టీడీపీకి ఉన్న 16 మంది ఎంపీల మద్దతుతో, రెండవది బీహార్‌లో నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీయూకి ఉన్న 12 మంది ఎంపీల బలంతో. ఇక బీహార్‌లో సీఎం పీఠం విషయంలో కనుక బీజేపీ ఏమైనా రాజకీయ ప్రయోగాలు చేస్తే ఆ ప్రభావం కచ్చితంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద పడుతుంది. వ్యూహాలలో నితీష్‌ని సైతం ఎవరూ తక్కువ అంచనా వేయడానికి అయితే లేదు. ఆయన తిమ్మిని సైతం బమ్మిగా చేయగలరు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ విషయంలో బీజేపీ ఆచీతూచీ అడుగులు వేసింది. తనకుమెజార్టీ సీట్లు వచ్చినా మళ్లీ సీఎం పీఠం నితీష్ కుమార్‌కే బీజేపీ అప్పగించింది. సీఎం పీఠం అప్పగించినట్లు అప్పగించి పక్కల్లో బెల్లంలా తయారయ్యే వ్యూహాన్ని బీజేపీ అమలు చేసేందుకు సిద్ధమైంది. తాజాగా బీహార్ వరుసగా పదోసారి ముఖ్యమంత్రిగా నితీష్ ప్రమాణం చేశారు. ఆయనతో పాటు 25 మంది క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేయగా తాజాగా వారికి శాఖలను కేటాయించారు. ఈ ఎన్నికల్లో జేడీయూ 85 సీట్లు గెలిచి బీజేపీ (89) కంటే కేవలం నాలుగు సీట్లే వెనకబడింది. నితీష్ ముఖ్యమంత్రి కుర్చీపై తన పట్టును నిలుపుకున్నారు, కానీ ఆనందం ఆయనకు పూర్తిగా దక్కలేదు. దాదాపు రెండు దశాబ్దాల పాటు తనవద్దే ఉన్న హోంశాఖను బీజేపీ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరికి అప్పగించారు. మరో డిప్యూటీ సీఎం విజయ్ సిన్హాకు రెవెన్యు, భూగర్భ శాఖలను కేటాయించారు. వీటితోపాటు కీలక మంత్రిత్వశాఖలను బీజేపీ తన వశం చేసుకొంది. అయితే, నితీష్ కుమార్ దాదాపు 20 ఏళ్లు తన వద్ద అట్టిపెట్టుకున్న హోం శాఖను తొలిసారి ఇతరులకు అప్పగించారు. దేశంలోని ఏ రాష్ట్ర లేదాసమాఖ్య వ్యవస్థలో అత్యంత విలువైన బీహార్ హోం శాఖను మొదటిసారిగా 2005 నవంబర్‌లో నితీష్ కుమార్ చేపట్టారు. అప్పటి నుంచి దాదాపుగా దానిని నిర్వహిస్తున్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో జేడీయూ పేలవ ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ సీఎం పదవికి నితీష్ రాజీనామా చేసి. హిందూస్థాన్ అవామ్ మోర్చాకు చెందిన జితన్ రామ్ మాంఝీకి 2014 మేలో బాధ్యతలు అప్పగించారు. ఆయన 2015 ఫిబ్రవరి వరకూ 9 నెలల పాటు కొనసాగిన సమయంలో తప్ప హోంశాఖ నితీష్ వద్దే ఉంది. అందువల్ల, హోం శాఖను బీజేపీకి అప్పగించడం చెప్పుకోదగ్గ అంశం. అంతేకాదు, కాషాయ పార్టీని పెద్దన్న అని అంగీకరించినట్టయ్యింది. 2020 ఎన్నికల్లో బీజేపీ, జేడీయూలు కలిసి పోటీ చేశాయి. ఆ సందర్భంలో బీజేపీ 74 సీట్లు గెలుచుకుని, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతాదళ్ తర్వాతి స్థానంలో నిలిచింది. జేడీయూ కేవలం 45స్థానాలకే పరిమితమైంది.దీంతో సీఎం పదవి కోసం బీజేపీ పట్టుబడుతుందని భావించారు. కానీ, నితీష్ సీఎంగానే కొనసాగి, హోంశాఖను తన వద్దే అట్టిపెట్టుకున్నారు. కానీ ఇప్పుడు హోంశాఖ నితీష్ కుమార్ నుంచి చేజారింది. కీలకమైన హోంశాఖ బీజేపీ చేతుల్లోకి వెళ్లిందంటే రాష్ట్ర పాలన రిమోట్ ఓ రకంగా బీజేపీ చేతుల్లోకి వెళ్లినట్లే. నితీష్ కుమార్ ఏ మాత్రం తోక జాడించినా వాత పెట్టేలా ప్లాన్ మాత్రం మొదలైంది. ఈ పరిణామాల నేపథ్యంలో నితీష్ కుమార్ మాత్రం మునుపటి మాదిరిగా పూర్తి స్వేచ్ఛగా ఏ మేరకు పనిచేయగలరు అన్నదే ప్రశ్న. బీజేపీ అత్యంత బలంగా ఉంది. మిత్రులు కూడా ఆ పార్టీతోనే ఉంటారు. నితీష్ కుమార్ పేరుకు సీఎంగా ఉన్న ప్రధాన నిర్ణయాలు అన్నీ బీజేపీ ద్వారానే జరిగిపోయే అవకాశముంది. ఇక నితీష్ కుమార్ సీఎం పదవి కూడా దినదిన గండంగా ఉండబోయే పరిస్థితి. నితీష్ కుమార్‌ని బీజేపీ వద్దు అనుకున్నపుడు ఏమైనా చేసే సీన్ అయితే బీహార్‌లో ఉంది. పైగా గతంలో అనేక రాష్ట్రాలలో బీజేపీ ఎత్తులు వ్యూహాలు అందరూ చూసినవే. దాంతో నితీష్ చాలా జాగ్రత్తగానే బీజేపీతో వ్యవహరించాల్సి ఉంది. ఇక పోతే ఎంతగా తగ్గి వ్యవహరించినా నితీష్ కుమార్ ముఖ్యమంత్రిత్వం గరిష్టంగా మూడేళ్ళ ముచ్చటగానే ముగిసే అవకాశం లేకపోలేదు. 2029 ఎన్నికలలో కనుక బీజేపీ పూర్తి మెజారిటీని సాధించి కేంద్రంలో మరోమారు అధికారంలోకి వస్తే అప్పుడు బీహార్‌లో బీజేపీ సీఎం కచ్చితంగా మార్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎందుకంటే బీహార్‌లో ఎన్నికలు తిరిగి 2030 నవంబర్‌లోనే జరుగుతాయి. బీజేపీ సీఎం అక్కడ నుంచి మరో సంవత్సరంన్నర పాటు పాలించే వెసులుబాటు ఉంటుంది. ఈ లోపు జేడీయూ నుంచి ఎమ్మెల్యేలను లాగేసి, ఆ పార్టీ ఎంపీలను లాగేసి సీఎం పీఠం నుంచి నితీష్‌ను బీజేపీ దించే ప్రయత్నం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. •

# సానుభూతి కాదు..సహకారమే ఊపిరి!

డి జె మోహన రావు

సమాజంలో ప్రతి మనిషికి గౌరవంగా బ్రతికే హక్కు ఉంది. శారీరకంగా లేదా మానసికంగా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, అద్భుతమైన ప్రతిభను కనబరిచే వారే 'దివ్యాంగులు'. గతంలో వీరిని వికలాంగులు అని పిలిచేవారు. కానీ వారిలోని లోపాన్ని కాకుండా, వారిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం వారిని 'దివ్యాంగులు'గా సంబోధిస్తోంది. దివ్యాంగులు అంటే జన్మతః లేదా ప్రమాదం వల్ల శారీరక, మానసిక, మేధో లేదా ఇంద్రియ లోపాలు కలిగి, ఇతరులతో సమానంగా సమాజంలో పాలుపంచుకోవడానికి అవరోధాలను ఎదుర్కొనే వ్యక్తులు. వైకల్యం అనేది వారి వ్యక్తిత్వంలో ఒక భాగం మాత్రమే తప్ప, అది వారి పూర్తి అస్తిత్వం కాదని సమాజం గుర్తించాలి. 1995 నాటి చట్టం కేవలం ఏడు రకాల వైకల్యాలను మాత్రమే గుర్తించగా, 2016లో వచ్చిన నూతన చట్టం ప్రకారం యాసిడ్ దాడి బాధితులు, పార్కిన్సన్స్ వ్యాధిగ్రస్తులతో కలిపి మొత్తం 21 రకాల వైకల్యాలను ప్రభుత్వం గుర్తించింది. మన దేశ జనాభా ముఖచిత్రాన్ని పరిశీలిస్తే 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 2.68 కోట్ల మంది దివ్యాంగులు ఉన్నారు. ఇది మొత్తం జనాభాలో సుమారు 2.21 శాతం. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ఏ దేశంలోనైనా జనాభాలో 10 నుండి 15 శాతం మంది ఏదో ఒక రూపంలో వైకల్యాన్ని కలిగి ఉంటారు. ఈ అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే మన ప్రభుత్వ లెక్కలు తక్కువగా ఉండటానికి ప్రధాన కారణం, వైకల్యాన్ని గుర్తించే ప్రక్రియలో లోపాలు, సామాజిక భయంతో కుటుంబాలు వివరాలను బయటకు చెప్పకపోవడమే. ఇక జనాభా నిష్పత్తిని గమనిస్తే, మొత్తం దివ్యాంగులలో పురుషులు 56 శాతం ఉండగా, స్త్రీలు 44 శాతంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే అత్యధిక శాతం దివ్యాంగులు నివసిస్తున్నారు. సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు భౌతికమైనది కాదు. మానసికమైనది. వీరు ఏ పనీ చేయలేరు అనే చిన్నచూపు, లేదా అయ్యో పాపం అనే సానుభూతి రెండూ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాకుండా, సామాజిక సంబంధాల్లోనూ, వివాహ వ్యవస్థలోనూ వారు తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు. సినిమా హాళ్లు, పార్కులు, షాపింగ్ మాల్స్, చివరకు దేవాలయాలు కూడా దివ్యాంగులకు అనుకూలంగా లేకపోవడంతో వారు సమాజంలో కలవలేకపోతున్నారు. ఇది వారిని ఒంటరితనం వైపు నెట్టివేస్తోంది. ఒకవేళ ఎవరైనా కష్టపడి పైకి వచ్చినా, వారిప్రతిభను కాకుండా వైకల్యాన్ని హైలైట్ చేయడం మరో రకమైన వివక్ష. సామాజిక అభివృద్ధికి ప్రధాన సూచిక అయిన అక్షరాస్యతలో దివ్యాంగులు వెనుకబడి ఉన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే వీరి అక్షరాస్యత రేటు కేవలం 55 శాతంగా మాత్రమే ఉంది. ఇందులోనూ స్త్రీల అక్షరాస్యత 45శాతంగా ఉండటం ఆందోళనకరం. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు లేకపోవడం, ప్రత్యేక బోధనా



పద్ధతుల కొరత వీరి విద్యాభ్యాసానికి ఆటంకాలుగా మారుతున్నాయి. ఉద్యోగ రంగంలో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. సుమారు 64 శాతం మంది దివ్యాంగులు నిరుద్యోగులుగా లేదా ఎటువంటి ఉత్పాదక పనుల్లో పాల్గొనలేని వారిగా మిగిలిపోతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ ఉన్నప్పటికీ, ఉన్నత స్థాయి ఉద్యోగాల కంటే క్లర్క్ లేదా గ్రూప్‌డి స్థాయిలోనే వీరి ప్రాతినిధ్యం కనిపిస్తోంది. అనేక బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోవడం వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. భారత రాజ్యాంగం దివ్యాంగులకు ప్రత్యేక రక్షణ కల్పిస్తోంది. అధికరణ 14 సమానత్వాన్ని, అధికరణ 15 వివక్ష రహిత సమాజాన్ని కాంక్షిస్తుండగా, అధికరణ 41 ప్రకారం వైకల్యం ఉన్నవారికి పనిహక్కు, విద్యాహక్కు కల్పించాలని రాజ్యాంగం నిర్దేశించింది. ఈ స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం చరిత్రాత్మకమైన 'దివ్యాంగుల హక్కుల చట్టం2016'ను తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3శాతం నుండి 4శాతానికి పెంచడమే కాకుండా,ఉన్నత విద్యాసంస్థల్లో 5 శాతం సీట్లను కేటాయించింది. ఎవరైనా దివ్యాంగులను అవమానిస్తే లేదా వారి పట్ల వివక్ష చూపితే కఠిన శిక్షలు విధించే వెసులుబాటును కూడా ఈచట్టం కల్పించింది. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. వీటిలో 'సుగమ్య భారత్ అభియాన్' ముఖ్యమైనది. ఇది ప్రభుత్వ భవనాలు, రవాణా వ్యవస్థ, సమాచార సాంకేతికతలలో భౌతిక అడ్డంకులను తొలగించి, దివ్యాంగులకు సులభతర వాతావరణాన్ని కల్పిస్తుంది. విద్య కోసం ఉపకార వేతనాలు, ఉద్యోగుల కోసం రిజర్వేషన్లు, యూనిక్ డిజేబిలిటీ ఐడెంటిటీ కార్డ్ ద్వారా ప్రభుత్వ పథకాలను సులభంగా పొందే సౌలభ్యం, వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ వంటివి ఈ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎక్కడైనా సంక్షేమ ఫలాలను పొందేందుకు వీలుగా ఈ కార్డులను జారీని వేగవంతం చేశారు. ఇవే కాకుండా నేషనల్ ఫెలోషిప్స్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఆర్థిక సహాయం కూడా అందుతోంది. ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ, సామాజిక దృక్పథంలో మార్పు రానంత వరకు దివ్యాంగుల కష్టాలు తీరవు. మన సమాజంలో సాధారణ మహిళలే అనేక వివక్షలు ఎదుర్కొంటుంటే, దివ్యాంగ మహిళలు అటు స్త్రీగానూ, ఇటు దివ్యాంగురాలిగానూ 'ద్వంద్వ వివక్ష' అనుభవిస్తున్నారు. ఈ వివక్షను అధిగమించడానికి పరిష్కారం కేవలం చట్టాల అమలులోనే కాకుండా, సమాజ దృక్పథంలో మార్పు రావడంలో ఉంది. వైకల్యాన్నిశాపంగా భావించే మూఢనమ్మకాలు, కొన్ని కార్యాలయాల్లో ర్యాంపులు లేకపోవడంవంటి నిర్మాణాత్మక లోపాలు వారి ప్రగతిని అడ్డుకుంటున్నాయి.ఈ సమస్యలను అధిగమించాలంటే 'చేతకాదు' అనే భావన నుండి 'చేయగలరు' అనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. దివ్యాంగులను జాలి చూపాల్సిన వ్యక్తులుగా కాకుండా, ప్రత్యేక సామర్థ్యం కలిగిన పౌరులుగా సమాజం గుర్తించాలి. ప్రైవేట్ సంస్థలలోను రిజర్వేషన్లను మరింత కఠినంగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు ఆదేశాలు జారీచేయాలి. అన్ని ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం,సాంకేతికత అందుబాటులోకి తీసుకురావాలి. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో వైకల్యంపై అవగాహన పెంచడం, వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడమే భవిష్యత్తుకు నిజమైన పరిష్కారం అవుతుంది. వైకల్యం అనేది శరీరానికి సంబంధించినదే తప్ప, మనసుకు లేదా ప్రతిభకు కాదనే సత్యాన్ని ప్రతి పౌరుడు గ్రహించాలి. •

3-12Pg5exN.qxdo/p:3-12Pg5exN.qxd 1/1/02 6:52 AM Page 1



# పార్టీ అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్

## సిఎం సిద్దరామయ్యతో భేటీ అనంతరం డికె

### ఇద్దరూ కలిసి రెండోసారి టిఫిన్ భేటీ


### కర్ణాటక రాజకీయాలు మరోమలుపు



**బెంగళూరు, డిసెంబరు 2:** కర్ణాటక రాజకీయాల్లో నెలకొన్న నాయకత్వ పోరు ఊహాగానాల మధ్య ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మరో భేటీ జరిగింది. మంగళవారం ఉదయం బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్దరామయ్య అల్పాహార విందుకు హాజరయ్యారు. శివకుమార్, ఆయన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్ సిద్దరామయ్యకు సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. వారంలో వీరిద్దరూ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొనడం ఇది రెండోసారి. పార్టీలో ఐక్యతను చాటిచెప్పేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 8 నుంచి బెళగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సీఎం పర్యటన సందర్భంగా శివకుమార్ ఇంటి పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. సిద్దరామయ్యకు అత్యంత ఇష్టమైన నాటు కోడి వంటకాలను ఈ విందులో ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు శివకుమార్ ముందే వెల్లడించారు. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మేమిద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని ఆయన ట్వీట్ చేశారు. సీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని ఇరువురు నేతలు ఇదివరకే స్పష్టం చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా డీకే శివకుమార్ చేసిన ట్వీట్ రాజకీయంగా చర్చనీయాంశమైంది. కష్టాలను తొలగించే మారుతి రాయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కర్ణాటక రాజకీయాల్లో బ్రేక్‌ఫాస్ట్ డిప్లమసీ ఆసక్తికరంగా మారుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య విభేదాలున్నాయనే ప్రచారానికి తెరదించేలా, వారం వ్యవధిలోనే వీరిద్దరూ రెండోసారి సమావేశం అయ్యారు. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మా ఉమ్మడి ప్రయత్నాలను మరింత బలోపేతం చేసేందుకు, తామిద్దరం ఒకే బృందంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిద్ధరామయ్యకు అత్యంత ఇష్టమైన నాటుకోడి వంటకాన్ని ప్రత్యేకంగా సిద్ధం చేస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. గతనెల 30న సీఎం నివాసంలో జరిగిన తొలి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ తర్వాత కూడా డీకే శివకుమార్ మాట్లాడుతూ తామిద్దరం కలిసే ఉన్నామని, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నడుచుకుంటామని స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్న ఊహాగానాల ఒత్తిడి కారణంగానే తాము ఇలా సమావేశం కావాల్సి వస్తోందని, తమ మధ్య ఎలాంటి విబేధాలు లేవని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వరుస సమావేశాలు కాంగ్రెస్ అధిష్ఠానం పూర్తి మద్దతుతో జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## పుతిన్ పర్యటనకు అంతర్జాతీయ భద్రత

### తినే ఆహారమే కాదు టాయిలెట్ కూడా రష్యా నుంచే..



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది. విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందు కోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్96300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు. పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు.

ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగ లదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుం డా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయాని కొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.

## జననాల రేటు పెంపునకు చర్యలు

### చైనాలో కండోమ్స్‌పై పన్ను!



**బీజింగ్, డిసెంబరు 2:** జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా జననాల రేటును పెంచేందుకు అనేక చర్యలు చేపడుతోంది. పిల్లల కనడాన్ని ప్రోత్సహిస్తూ ఇప్పటికే అనేక పథకాలను అమలు చేస్తోంది. తాజాగా కండోమ్ సహా గర్భనిరోధక సాధనాలు, ఔషధాలపై పన్ను బాదుడుకు సిద్ధమైంది. జనాభా పెంపునకు సంబంధించి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గత మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి కావడం గమనార్హం. **పన్ను పునరుద్ధరణ:** కొత్తగా సవరించిన విలువ ఆధారిత పన్ను (వీఏటి) చట్టం ప్రకారం.. గర్భనిరోధక సాధనాలు సహా పలు వస్తువులపై 13 శాతం పన్ను విధించనున్నారు. కుటుంబ నియంత్రణ కఠినంగా అమలు చేసిన 1993 నుంచి వీటిపై పన్ను మినహాయింపు కొనసాగుతోంది. తాజాగా దీనిని ఎత్తివేసేందుకు చైనా సిద్ధమైంది. వీటితోపాటు పిల్లల సంరక్షణ సేవలు (నర్సరీ నుంచి కిండర్‌గార్టెన్స్ వరకు), వృద్ధుల సంరక్షణ, దివ్యాంగుల సేవలు, వివాహ సంబంధిత సేవలపై పన్ను మినహాయింపు ఇవ్వనుంది. తద్వారా కాబోయే తల్లిదండ్రులకు పన్ను ఊరట కలిగించాలని చైనా ప్రభుత్వం ఉద్దేశంగా తెలుస్తోంది. వచ్చే జనవరి నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నట్లు సమాచారం. వీటితోపాటు పిల్లల సంరక్షణకు నగదు ప్రోత్సాహకాలు అందించడం, పితృత్వ, ప్రసూతి సెలవులను పెంచడం, గర్భస్రావాలను తగ్గించడం వంటి చర్యలనూ చేపడుతోంది. వీటికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిసింది.

**పిల్లల పెంపకం ఆర్థిక భారంగా:** పిల్లల పెంపకం అత్యంత ఖరీదైన దేశాల్లో చైనా ఒకటి. 18 యేళ్ల వరకు పెంచేందుకు సరాసరి 76 వేల డాలర్లు (రూ. 68 లక్షలు) ఖర్చు అవుతున్నట్లు అంచనా. దీంతో అనేకమంది చైనా దంపతులు పిల్లల్ని కనేందుకు వెనకాడుతున్నట్లు తెలుస్తోంది. యువతలో ఈ వైఖరిని తగ్గించేందుకు చైనా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోంది. **హెచ్ఐవిపై ఆందోళన:** ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతున్న వేళ.. పలు దేశాల్లో వీటి సంఖ్య పెరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. చైనా సిడిసి ప్రకారం గత ఇరవై యేళ్లతో పోలిస్తే ఇటీవల స్థానికంగా ఎయిడ్స్ కేసుల సంఖ్య పెరిగింది. ఇటువంటి తరుణంలో కండోమ్‌ల ధరలు పెంచడం ప్రతి కూల ఫలితాలకు దారితీస్తుందనే వాదన స్థానిక సోషల్ మీడియాలో మొదలైంది. దశాబ్దాల పాటు వన్‌చైల్డ్ పాలసీని అనుసరించిన చైనాలో వృద్ధ జనాభా వేగంగా పెరుగు తున్న విషయం తెలిసిందే. గతమూడేళ్లుగా జననాల రేటు గణనీయంగాతగ్గింది. దశాబ్దం క్రితం యేడాదిలో 1.88కోట్ల జననాలు నమోదు కాగా గతేడాది ఇదిసగానికి పడిపోయి 95.4 లక్షలుగా నమోదైంది. ఈ నేపథ్యంలో జననాల రేటును పెంచేందుకుచైనాఅనేక కార్యక్రమాలు చేపడుతోంది.

## బెంగాల్‌లో 43.30 లక్షల ఓటర్లు తొలగింపు

### మూడురోజుల సర్‌లో ఎన్నికల సంఘం నిర్ణయం

**కోల్‌కత్తా, డిసెంబరు 2:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా భారీ సంఖ్యలో పేర్లను తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిద్ధమైంది. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) సేకరించిన ఫారాల డిజిటైజేషన్ సరళిని బట్టి, సుమారు 43.30 లక్షల పేర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి మినహాయించనున్నట్లు ఈసీఐ అంచనా వేసింది. ఈ ముసాయిదా జాబితాను ఈ నెల 16న ప్రచురించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయ వర్గాల ప్రకారం సోమవారం సాయంత్రం వరకు జరిగిన డిజిటైజేషన్ ఆధారంగా ఈ అంచనా వేశారు. ప్రక్రియ పూర్తయ్యే నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్టోబర్ 27 నాటికి బెంగాల్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7,66,37,529గా ఉంది. తొలగించనున్న 43.30 లక్షల పేర్లలో అత్యధికంగా 21.45 లక్షల మంది మరణించిన ఓటర్లు ఉన్నారు. సుమారు 15.10 లక్షల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కాగా, 5.5 లక్షల మంది ఆచూకీ లభించని వారుగా గుర్తించారు. బోగస్ లేదా నకిలీ ఓటర్ల సంఖ్య లక్ష కంటే తక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే, రాష్ట్రంలోని 2,208 పోలింగ్ బూత్‌లలో మరణించిన, నకిలీ లేదా వలస వెళ్లిన ఓటరు ఒక్కరూ లేరని గుర్తించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇన్ని బూత్‌లలో ఒక్క లోపం కూడా లేకపోవడంపై బీజేపీ అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ బూత్‌ల నుంచి సేకరించిన ఫారాలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేసింది. ఈ అంశంపై బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి స్పందించారు. గతనెల 26, 27, 28 తేదీల్లో కేవలం మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో 1.25 కోట్ల ఫారాలు నమోదు కావడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ మూడు రోజుల్లో నమోదైన ఫారాలపై ఆడిట్ నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. దీంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగానూ వేడెక్కింది.

## ప్రధాని మోడీ వల్లే ప్రపంచానికి తెలిసిన భారత్ సత్తా


### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**పూణె, డిసెంబరు 2:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడినప్పుడు ప్రపంచ దేశాల నేతలు ఎంతో శ్రద్ధగా వింటున్నారని, దీనికి కారణం అంతర్జాతీయ వేదికపై భారత్ బలం, సత్తా ప్రదర్శితం కావడమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. భారత్‌కు దక్కాల్సిన సరైన స్థానం ఇప్పుడు లభిస్తోందని, అందుకే ప్రపంచం మన దేశాన్ని గమనిస్తోందని ఆయన పేర్కొన్నారు. పూణెలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగవత్ ప్రసంగించారు. భారత్ అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రపంచ సమస్యలు పరిష్కారమవుతాయని, ఘర్షణలు తగ్గి శాంతి నెలకొంటుందని విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు కూడా భారత్ నుంచి ఇదే ఆశిస్తున్నాయని ఆయన తెలిపారు. సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తయినప్పటికీ, సమాజాన్ని ఏకం చేసే పనిలో ఇంత జాప్యం ఎందుకు జరిగిందనే దానిపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని భగవత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, తొలితరం కార్యకర్తల త్యాగాల వల్లే సంఘ్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకుందని గుర్తుచేశారు. తాము ఆలస్యంగా రాలేదని, తమ మాట వినడం మీరే ఆలస్యం చేశారని ఒక సందర్భంలో తాను చెప్పినట్లు భగవత్ గుర్తు చేసుకున్నారు. వైవిధ్యంలో ఏకత్వమే మన పునాది. ధర్మం ఆధారంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని ఆయన పిలుపునిచ్చారు.

## సరిహద్దులవెంబడి ఇప్పటికీ ఉగ్రశిబిరాలున్నాయ్..

### బిఎస్ఎఫ్ ఐజి అశోక్ యాదవ్



**శ్రీనగర్, డిసెంబరు 2:** ఆపరేషన్ సిందూర్' లో పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం తుడిచిపెట్టి ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న ఈ క్యాంపులను భారత వైమానిక దళం ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో హతమయ్యారు. అయితే, ఇప్పటికీ ఇంకా ఉగ్రస్థావరాలు మిగిలే ఉన్నాయని, అక్కడ ఉగ్ర కార్యకలాపాలు జరుగుతున్నాయని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ఐజీ అశోక్ యాదవ్ వెల్లడించారు. నియంత్రణ రేఖకు ఆవలివైపు ప్రస్తుతం 69 ఉగ్రస్థావరాలు యాక్టివ్ గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ క్యాంపుల్లో సుమారు 100 నుంచి 120 మంది ఉగ్రవాదులు భారత్ లోకి చొరబడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. భారత్ లోకి చొరబడేందుకు అవకాశం కోసం చూస్తున్నారని వివరించారు. అయితే, ఉగ్ర వాదుల కదలికలను నిరంతరం గమనిస్తున్నామని ఆయన వివరించారు. ఇటీవల ఎనిమిది మంది ఉగ్రవాదులు సరిహద్దులు దాటి భారత్‌లోకి అడుగుపెట్టేందుకు విఫలయత్నం చేశారని అశోక్ యాదవ్ చెప్పారు. చొరబాటుకు నాలుగుసార్లు ప్రయత్నించిన ఆ ఎనిమిది మంది ఉగ్రవాదులను బీఎస్ఎఫ్ మట్టుబెట్టిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బీఎస్ఎఫ్ కీలకంగా వ్యవహరించిందని, సరిహద్దుల్లోని పాక్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడంలో పాలుపంచుకుందని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు.

## మాజీ సిఎం యెడియూరప్పకు సుప్రీంలో ఊరట..



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడ్యూరప్పకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఆయనపై దాఖలైన పోక్సో కేసు విచారణపై స్టే విధించింది. కర్నాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను యడ్యూరప్ప సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది. ఈ అంశంలో మళ్లీ కర్నాటక హైకోర్టు విచారించాలని ఆదేశించాలా? వద్దా? అన్న అంశానికి మాత్రమే నోటీసులు జారీ చేసినట్లు బెంచ్ స్పష్టం చేసింది. పోక్సో చట్టం కింద చార్జిషీట్‌ను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడాన్ని సమర్థిస్తూ విచారణకు హాజరు కావాలని ఆదేశించిన కర్నాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాల్ చేస్తూ యడ్యూరప్ప స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సీజేఐ నేతృత్వంలోని బెంచ్ విచారణ జరిపింది. ఈ కేసులో ఏం జరగలేదని చూపించే కీలకమైన ఆధారాలను హైకోర్టు విస్మరించిందని యడ్యూరప్ప తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా తెలిపారు. ఆయన నాలుగు సార్లు సీఎంగా పని చేశారన్నారు. 2024 మార్చి 14న ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైంది. సహాయం కోసం యడ్యూరప్ప ఇంటికి వెళ్లిన సమయంలో తన 17 సంవత్సరాల కుమార్తెను లైంగికంగా వేధించారని, డబ్బు ఇచ్చి ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారని సదరు మహిళ ఆరోపించింది. మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. జూలై 4, 2024న ట్రయల్ కోర్టు యడ్యూరప్పతో పాటు మరో ముగ్గురిపై కేసును అణగదొక్కేందుకు ప్రయత్నించారని, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారంటూ అభియోగాలను నమోదు చేసింది.

ఆ తర్వాత కర్నాటక హైకోర్టు కేసును పునఃపరిశీలించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఫిబ్రవరి 18న ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు యడ్యూరప్పతో పాటు ముగ్గురిని మార్చి 15న తన ఎదుట కావాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, కోర్టు ఇచ్చిన ఆదేశాలతో పాటు ఫిర్యాదు సైతం కొట్టివేయాలని యడ్యూరప్ప హైకోర్టులో సవాల్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపితమేనని మాజీ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇటీవల కేసును కొట్టి వేసేందుకు హైకోర్టు నిరాకరించడంతో మాజీ సీఎం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ప్రియుడి రక్తంతోనే సిందూరం..

### మృతదేహానికి పూలమాల వేసి మెడలో తాళికట్టుకున్న యువతి

### నాందేడ్ హత్య పోలీసులే రెచ్చగొట్టి-చేయించారు..

### బాధితురాలు తీవ్రస్థాయిలో ధ్వజం

**నాందేడ్, డిసెంబరు 2:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన పరువు హత్యలో వితంతు వధువు తన ప్రియుడి రక్తాన్నే సింధూరంగా ధరించింది. ఈ హత్య వెనుక పోలీసుల ప్రమేయం కూడా ఉందంటూ బాధితురాలు అంచల్ చేసిన ఆరోపణలు ఇప్పుడు పెను దుమారం రేపుతున్నాయి. కన్నీరుమున్నీరవుతూ ఆమె చెప్పిన మాటలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఘటన జరిగిన రోజు ఉదయం, మా అన్న నన్ను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు. సాక్షంపై తప్పుడు కేసు పెట్టాలని నాపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడు. నేను అందుకు నిరాకరించాను. అప్పుడు అక్కడున్న పోలీసులు, కేసులు ఎందుకు వాడిని లేపేసి రండి అని మా అన్నను రెచ్చగొట్టారు. దాన్నే సవాలుగా తీసుకుని, నా కళ్లెదుటే నా ప్రాణమైన సాక్షం(భర్త)ను చంపేశారు అంటూ ఆమె చేసిన ఆరోపణలు వ్యవస్థనే ప్రశ్నిస్తున్నాయి. సాక్షం అంత్యక్రియల సమయంలో అక్కడికి చేరుకున్న అంచల్, అతడి మృతదేహంపై పడి విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. అనంతరం, ఎవరూ ఊహించని విధంగా, అతడి నిర్జీవ దేహానికి పూలమాల వేసి, తాళి కట్టింది. అతని దేహంపై ఉన్న రక్తపు మరకలను తన పాపిటలో సిందూరంగా దిద్దుకుని, ఈ రోజు నుంచి నేను సాక్షం భార్యను. జీవితాంతం అతడి కుటుంబంతోనే ఉంటాను. నా వాళ్లే నాకు ద్రోహం చేశారు, వారిని ఉరితీసే వరకు పోరాడతానని శపథం చేసింది. ఈ ఘటనపై హత్య, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు, అంచల్ కుటుంబసభ్యులు సహా ఎనిమిది మందిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, పోలీసులపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ కేసు విచారణ ఏ మలుపు తీసుకుంటుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నాందేడ్‌కు చెందిన అంచల్ మామిల్వార్ (21), అదే ప్రాంతానికి చెందిన సాక్షం తాటే (20) అనే యువకుడు మూడేళ్లుగా గాఢంగా ప్రేమించుకుంటున్నారు. ఒక్కటై బతకాలని కలలు కన్నారు. అయితే, సాక్షం షెడ్యూల్డ్ కులానికి చెందినవాడు కావడమే వారి ప్రేమకు శాపంగా మారింది. అంచల్ కుటుంబం వారి వివాహానికి తీవ్రంగా అడ్డుచెప్పింది. తమ పరువుకు భంగం కలుగుతుందని భావించి, సాక్షంను అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. అంచల్ తండ్రి, ఇద్దరు సోదరులు, మరికొందరు బంధువులు కలిసి సాక్షంపై అత్యంత పాశవికంగా దాడికి పాల్పడ్డారు. తుపాకితో కాల్చి, బండరాళ్లతో తలపై మోది కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసులు కేసునమోదుచేసారు.



## రోహింగ్యాలకు రెడ్‌కార్పెట్‌తో స్వాగతం చెప్పాలా?

### పిటిషనర్ న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఫైర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** రోహింగ్యాలను భారత ప్రభుత్వం శరణార్థులుగా ప్రకటించలేదని, తప్పిపోయిన ఐదుగురు రోహింగ్యాలను గుర్తించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఫైర్ అయ్యారు. అక్రమవలసదారులకు దేశంలో రెడ్‌కార్పెట్‌వేసి స్వాగతించాలా అని పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించారు. ఎవరైనా అక్రమంగా దేశంలోకి వస్తే వారిని దేశంలో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందా అని చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యానించారు.

## సంక్షిప్తంగా..

### మరో పదేళ్లలో అణుయుద్ధం: ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 2:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే అయిదు, పదేళ్ల కాలంలో అణుయుద్ధం జరగొచ్చని పేర్కొన్నారు. ఎక్స్‌లో ఓ యూజర్ పోస్టుకు సమాధానంగా మస్క్ ఈ వ్యాఖ్యలుచేశారు. హంటర్ యూష్ అనే ఓ యూజర్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టాడు. 'అణ్వాయుధాలు ప్రధానశక్తుల మధ్య యుద్ధాన్ని,యుద్ధ ముప్పును నిరోధిస్తాయని ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు పిచ్చిగా నమ్ముతున్నాయి. కాబట్టి ఆ ప్రభుత్వాలపై బయటి శక్తుల నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదు' అని రాసుకొచ్చాడు. దీనికి ఎలాన్‌మస్క్ బదులిస్తూ యుద్ధం కచ్చితంగా జరుగుతుందని పేర్కొన్నారు. 'యుద్ధం అని వార్యం. 5,10 యేళ్లలో ఇది జరుగుతుంది' అని రాసుకొచ్చారు. అయితే, తన వ్యాఖ్యలపై మస్క్ ఎలాంటి వివరణఇవ్వలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన డోజ్ శాఖలో పనిచేసిన మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆందోళన రేకెత్తిస్తోంది.

### ఇండియా ఆందోళనలు మాకు తెలుసు: రష్యా



**మాస్కో, డిసెంబరు 2:** భారత్-రష్యా సంబంధాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కీలక ప్రకటన చేశారు. వాణి జ్యలోటు విషయంలో భారత ఆందోళనలు తమకు తెలుసని తెలిపారు. అందుకే దాని సమన్వయం చేసేందుకు దిగుమతులను గణనీయంగా పెంచుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఉగ్రవాదంపై కలిసి పోరాడేందుకు సిద్ధమని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యంపై ఇతర దేశాల ఒత్తిడిలేని వ్యాపార విధానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో పుతిన్ భారత పర్యటనకు రానున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో రష్యా నుంచి ఇలాంటి ప్రకటన వెలువడడం గమనార్హం. అమెరికా ఆంక్షలు విధించినప్పటికీ భారత్‌కు చమురు సరఫరా తగ్గకుండా చూసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని పెస్కోవ్ తెలిపారు. భౌగోళిక రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఒక వాణిజ్య వ్యవస్థను అభివృద్ధిచేయాలని రష్యా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

### ట్రంప్ ఆరోగ్యం భేష్: వైట్‌హౌస్ డాక్టర్



**వాషింగ్టన్, డిసెంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం భేషుగ్గా ఉందని వైట్ హౌస్ డాక్టర్ కెప్టెన్ షాన్ బార్బాబెల్లా పేర్కొన్నారు. ఈమేరకు ట్రంప్ ఎంఆర్ఐ స్కానింగ్ వివరాలకు సంబంధించిన నివేదికను విడుదల చేస్తూ బార్బాబెల్లా మీడియాతో మాట్లాడారు. అధ్యక్షుడి ఆరోగ్యంపై ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఎంఆర్ఐ స్కానింగ్ లో ట్రంప్ గుండె పనితీరు బాగుందని తేలినట్లు డాక్టర్ వెల్లడించారు. ఆయన జ్ఞాపకశక్తి కూడా అద్భుతంగా ఉందన్నారు. ట్రంప్ వయసు ప్రస్తుతం 79 ఏళ్లని, ప్రస్తుతం ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ట్రంప్ వయసున్న వ్యక్తుల్లో సాధారణంగా కార్డియో వాస్కులర్ (గుండె), ఉదర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున గత అక్టోబర్‌లో ఆయనకు సమగ్రమైన ఎంఆర్ఐ స్కానింగ్ నిర్వహించినట్లు డాక్టర్ బార్బాబెల్లా వెల్లడించారు. ఆ ఫలితాలను తాజాగా విడుదల చేసినట్లు తెలిపారు.

### యూపిలో బవేరియా గ్యాంగ్‌లీడర్ ఖతం

**షామ్లి(యుపి), డిసెంబరు 2:** ఉత్త రప్రదేశ్ రాష్ట్రం, షామ్లి జిల్లాలోని కంద్లా ప్రాంతపు దట్టమైన అడవుల్లో అర్ధరాత్రి జరిగిన ఎదురు కాల్పుల్లో బవేరియా గ్యాంగ్ లీడర్ మిథున్ మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. అతనిపై రూ.1.25 లక్షల రివార్డు ఉందని, ఇతనిపై 20 కేసుల్లో అభియోగాలు ఉన్నాయని వెల్లడించారు. ఝింఝానా ప్రాంతంలో బవేరియా గ్యాంగ్ నేరపూరిత చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తోందని సోమవారం పోలీసులకు సమాచారం అందింది. సమాచారం ఆధారంగా పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఆ గ్యాంగ్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నాయి. అరెస్టు నుంచి తప్పించు కోవడానికి ముఠా సభ్యులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని, దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో మిథున్ మృతి చెందాడని అధికారులు తెలిపారు. అతని అనుచరుడు ఒకరు తప్పించుకున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నెం. 76/EE/R&B/VZM/2025-26, తేది: 28.11.2025
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో ఒక (1) పని కొరకు టెండరు పిలువబడినది. పని విలువ: రూ.5.00 లక్షలు. టెండర్లు స్వీకరణకు కొరకు ఆఖరు తేది: 19.12.2025, సా.4.00 గం.ల వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in నందు చూడవచ్చును. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం
DIPR.No.18238/CL/Advt/1/1/2022-23, తేది: 02.12.2025

3-12Pg6exHMNWJQE.qxd:3-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1



# రేపే సాంస్కృతిక సంబరం

## ఉద్భవ్2025కు సర్వం సిద్ధం

### 3 రోజుల పండుగకు తరలివచ్చిన అడవి బిడ్డలు

### ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి జాతీయ స్థాయి ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్

**విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** మరో అద్భుతమైన వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదిక కాబోతోంది. గిరిజన విద్యార్థుల ఆటపాటలు, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేయనున్నాయి. అడవిబిడ్డలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఖిఉద్భవ్2025ఖి సిద్ధమైంది. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అమరావతి రాజధానిలోని కేఎల్ యూనివర్శిటీలో మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే క్రిష్‌గా మస్కట్ పేరును ఖరారు చేశారు. జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో జరగడం తొలిసారి. బుధవారం ఉదయం 10గం.లకు అట్టహాసంగా ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరవుతున్నారు. విద్యార్థుల పోటీల కోసం మొత్తం 12 వేదికలను సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు సంబంధించి ఏకంగా 35 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి.నాటకాలు, గాత్ర సంగీతం, వాయిద్యం, జానపద సంగీతం, భక్తి, దేశభక్తి, నృత్యం, లలిత సంగీతం, క్విజ్, సాంప్రదాయ గిరిజన నృత్యం వంటి విభాగాల్లో ప్రతిభ చూపేం దుకు చిన్నారులు ఉత్సాహం కనబరుస్తున్నారు.

**తరలివచ్చిన మినీ భారతం:** గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. ఇది గిరిజన బిడ్డలకు దక్కిన అద్భుతమైన అవకాశం. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు దాదాపు 22 రాష్ట్రాల నుంచి 1800పైగా చిన్నారులు తరలివచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ప్రతిభ చాటనున్నారు. మన రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు సమాయత్తమయ్యారు. అంగరంగ వైభవంగా నిర్వహించనున్న 6వ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలకు కేంద్ర మంత్రులు సహా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఛైర్ పర్సన్ లు, ఐఏఎస్‌లు పాల్గొననున్నారు.

# టెన్త్ విద్యార్థుల మార్కుల ఆధారంగా ఉపాధ్యాయులకు గ్రేడ్లు

**విజయవాడ,డిసెంబరు 2,పభాతవార్త ప్రతినిధి:** టెన్త్ విద్యార్థుల సరాసరి మార్కుల ఆధారంగా సబ్జెక్టు టీచర్లకు గ్రేడ్లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. రాబోయే రెండు రోజుల్లో ఉపాధ్యాయులు అవార్డులకు సైతం దీన్ని ప్రాతిపదికగా తీసుకోనున్నారు. పదో తరగతి పరీక్షలపై జిల్లా అధికారులతో ఉన్నతాధికారులు సోమవారం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలను రాష్ట్ర స్థాయి నుంచే పంపనున్నారు. జవాబు పత్రాల మూల్యాంకనానికి సైతం రాష్ట్ర స్థాయి కార్యాలయం నుంచే ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు. ఒక్కో విద్యార్థి సమాధాన పత్రాన్ని మూల్యాంకనం చేసేందుకు కనీసం 12 నుంచి 15 నిముషాలు కేటాయించాల్సి ఉంటుంది. ఈ నెల 15 తర్వాత పదో తరగతి విద్యార్థులెవర్నీ ఇతర కార్యకలాపాలకు వినియోగించకూడదు. ప్రతి రోజూ వారికి పరీక్ష నిర్వహించి, మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రతి రోజూ నిర్వహించే స్లిప్‌టెస్ట్ సమాధానపత్రాలను పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రధానోపాధ్యాయులు భద్రపర్చాలి. విద్యార్థులను దత్తత తీసుకొనే విధంగా రాష్ట్రస్థాయి నుంచే సూచనలు చేస్తారు. మరోవైపు 1-5 తరగతుల వారికి నిర్వహించే ఎఫ్ఎల్ఎన్ సర్వేను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలకు రూ.29.99 కోట్లు

### టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్లు నిర్మించాలని సూచన

### బాలికల గురుకులాల్లో బాత్‌రూంల నిర్మాణం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ఆశ్రమ పాఠశాలలు,పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో టాయిలెట్లు, బాత్‌రూంలు,ఆర్వో ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.29.99 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 551 ఆశ్రమ పాఠశాలలు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలున్నాయి. ఇందులో 113 ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా 764 మరుగుదొడ్లు నిర్మిస్తారు. మరో 149 ఆశ్రమ పాఠశాలల్లో 1,012 బాత్‌రూంలతో పాటు 123 ఆశ్రమ పాఠశాలల్లో 128 ఆర్వో ప్లాంట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సంబంధించి 301 మరుగుదొడ్లు,288 బాత్ రూంలు, 93 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన బాలికల గురుకులాల్లో బాత్ రూంల నిర్మాణం,కిటికీలకు మెస్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.7.52 కోట్ల విడుదలకు అనుమతులిచ్చింది. ఈ నిధులతో 43 బాలికల గురుకులాల్లో బాత్‌రూంలు,89 గురుకులాలు, 107 వసతి గృహాల్లో కిటికీలకు మెస్‌లు ఏర్పాటు చేయనున్నారు.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సిఎం కృషి



**తిరుమల,డిసెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి సిఎం చంద్రబాబు నాయుడు నిర్విరామ కృషి చేస్తున్నారని రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సిఎం,డిసిఎం, మంత్రులు కలసి రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి జరుగు తోందన్నారు. ప్రజలకు అవసరమైన ఆర్థిక,సామాజిక మౌళిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. మంగళ వారం ఉద యం విఐపి బ్రేక్‌లో తుడఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డితో కలసి ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అద నపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాల్వాడిగుండం కొండపై యువకులు రీల్స్



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్ రోడ్డులో మాల్వాడిగుండం జలపాతం కొండపై కొందరు యువకులు రీల్స్‌చేయడంతో టిటిడి విజిలెన్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎంతో ప్రమాదకరమైన కొండపైకి ఎలా చేరారన్నది ఆందోళనకరంగా మారింది. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో తిరుమల కొండల్లోంచి వరదనీరు ప్రవహిస్తోంది. మొదటి ఘాట్‌లో మాల్వాడిగుండం కొండపై తిరుపతికి చెందిన యువకులు ,ఒడిస్సాకు చెందిన కార్మికులు ముఖేశ్‌పేటల్, ములుషికార్, లింగంప్రదీప్, బిశ్వంత్,ప్రసాద్‌నౌరిగా అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్ కృష్ణ గుర్తించారు. వారందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని అలిపిరి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. జీవకోననుండి అటవీప్రాంతం మీదుగా మాల్వాడిగుండం కొండపైకి చేరుకున్నట్లు తెలిపారు. ఎంతో ప్రమాదకరమైన కొండపై ఏదేని ఉపద్రవం జరిగితే ప్రాణనష్టం జరిగేదని ఆందోళన చెందారు.

## సప్తతీర్థాలలో చక్రతీర్థ ముక్కోటి



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తతీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థమని, కార్తీకమాసంలో మంగళ వారం చక్రతీర్థముక్కోటి వేడుకగా జరిగింది. శ్రీవారి ఆలయ అర్చకులు. పరిచారకులు ,భక్తులు మంగళవారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామికి, ఆంజనేయస్వామికి అభిషేకాలు, పుష్పాలంకరణలు చేశారు.ప్రత్యేక హారతులిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వరాహపురాణం నేపథ్యంలో తిరుమలలో చక్రతీర్థంలో కార్తీకమాసంలో ముక్కోటి పూజలు చేయడం ఆనవాయితీ.



## హిందూ ధర్మానికి శ్రీవారిసేవకులు బ్రాండ్ అంబాసిడర్లు

### గ్రూప్ సూపర్‌వైజర్ల శిక్షణకు ఐఐఎం అహ్మదాబాద్ శిక్షణ మాడ్యూల్: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అశేషసంఖ్యలో భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న శ్రీవారిసేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. దేశవిదేశాల నుండి వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సేవచేయడంలో శ్రీవారిసేవకుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. తమతమప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్‌వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక విభాగం, ఐఐఎం అహమ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించారని తెలిపారు. మంగళవారం తిరుమలలో సేవాసదన్-2లో శ్రీవారిసేవకుల గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన తొలిబ్యాచ్ "ట్రెయిన్ ది ట్రెనీస్"శిక్షణ కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ట్రెయిన్ దిట్రెనీస్ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. హిందూ ధర్మానికి శ్రీవారి సేవకుల బ్రాండ్ అంబాసిడర్లుగా ఆయన అభివర్ణించారు. ఈ శిక్షణలో వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్,భక్తులతో నడవడిక,నాయకత్వ లక్షణాలు,టిటిడి చరిత్ర, శ్రీవారిసేవ ప్రాముఖ్యత ,పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణిచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్‌వైజర్లకు అదనపు ఇఒ చౌదరి సూచించారు.ఈ కార్యక్రమంలో పండితుడు డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ దామోదరం నాయుడు, డాక్టర్ శ్రీనివాస్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రజాప్రతినిధులు తోడ్పాటునివ్వాలి

### పర్యాటకులను ఆకట్టుకునేలా వసతిసౌకర్యం

### డిఆర్‌సిలో తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని




**తిరుపతి,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ విస్తరిస్తున్న తిరుపతి నగరాన్ని మరింతగా అదనపు అభివృద్ధిచేసుకోవడానికి గ్రేటర్ తిరుపతిమున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్రరెవెన్యూశాఖ, తిరుపతిజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతిని గ్రేటర్ మున్సిపల్‌కార్పొరేషన్ చేయాలని ఆలోచన ఉందన్నారు. మున్సిపల్ కౌన్సిల్‌లో కూడా ఆమోదం తెలిపారన్నారు. రాబోయే తరాలకు మంచి చేయాలని సిఎం చంద్రబాబునాయుడు ఆలోచన చేస్తుంటారన్నారు. తిరుపతి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక మంచి పరిణామంగా భావించాలన్నారు. మంగళవారం ఉదయం తిరుపతిజిల్లా అభివృద్ధిపై సమీక్షాసమావేశం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన తిరుపతి జిల్లాలోని ఎమ్మెల్యేలు పులివర్తినాని, శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, కె. రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, ఎంఎల్‌సిలు కళ్యాణచక్రకవర్తి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, పచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మమ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుపతి కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ.జిల్లా అటవీఅధికారి సాయిబాబా అన్ని శాఖల ఉన్నతాధికారులతో కలసి పలుఅంశాలపై సమీక్షించారు.

ప్రధానంగా గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రజాప్రతినిధులు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. శెట్టిపల్లికి సంబంధించి పట్టాలు త్వరితగతిన లబ్ధిదారులకు అందించాలని మంత్రి ఆదేశించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరిస్తే సౌకర్యాలు మెరుగుపడుతాయన్నారు. మొంథా తుపాన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రాణనష్టం లేకుండా చూశారనిఅబినందించారు.

# లంపి స్కిన్ వ్యాధి నివారణపై అవగాహన

**సచివాలయం,డిసెంబరు 2,ప్రభాతవార్త:** ముద్ద చర్మ (లంపి స్కిన్) వ్యాధి అనేది ఆవు మరియు గేదె జాతి పశువులకు సోకే ఒక సంక్రమణ వైరల్‌వ్యాధి,దోమలు,ఈగలు మరియు పురుగులు వంటి కీటకాలు ద్వారా ఇది వ్యాపిస్తుంది.ఈ వ్యాధి మొదటి 2నుంచి 3రోజుల పాటు స్వల్ప జ్వరంతో ప్రారంభమై, ఆ తర్వాత శరీరంపై 2నుంచి 5సెం.మీ వ్యాసం గల గట్టిగా,వృత్తాకారంలో చర్మంపై ముద్దలు ఏర్పాడతాయి.ఇవి క్రమంగా శరీరం అంతా వ్యాపిస్తాయి.ఈ ముద్దచర్మ వ్యాధి ముద్దలు చర్మలు క్రింద ఉన్న కణజాలం మరియు కొన్నిసార్లు కండరాలపై కూడా ప్రభావితం చూపిస్తాయి.ఈ వ్యాది సోకిన పాడి పశువులు 2నుంచి 3వారాల వ్యవధిలో కోలుకున్నా,కొన్ని వారాల పాటుపాల ఉత్పత్తి తగ్గుతుంది. పశువుల్లో ముద్దచర్మ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్యశాలకు తీసుకొని వెళ్ళి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

**నివారణ మరియు నియంత్రణ:** 3నెలల ఆపైవయస్సున్న పశువులన్నింటికి తప్పక ప్రభుత్వం వారు ఉచితంగా అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి,అదే విధంగా మొదటి టీకా వేయించిన నెల రోజుల తర్వాత క్రమం తప్పకుండా బూస్టర్ డోస్ వేయించాలి,తదుపరి ఈ టీకాని సంవత్సరానికి ఒకసారి మీ పశువులకు వేయించాలి. వ్యాధజ సోకిన పశువులకు వాడిన మేత,గడ్డి,నీరు మిగతా పశువులకు వినియోగించరాదు.వ్యాధి ప్రబలని ప్రాంతాల నుండి చుట్టూ 10కిమీ పరిధిలో పశువుల మార్కెట్లను మూసివేయాలి.

**చికిత్స :** వ్యాధి సోకిన పశువులకు లక్షణాల ఆధారంగా పశువైద్య నిపుణుల సలహాతో చికిత్స అందించాలి.ముద్ద చర్మవ్యాధి టీకాలు అన్ని పశు వైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయి.కావున పశుపోషకులందరూ తమ పశువులకు టీకాలు వేయించుకోవలసిందిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి.దామోదర్ నాయుడు కోరారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

### స్క్రబ్ టైఫస్ కేసులు నమోదుపై సిఎం చంద్రబాబు సమీక్ష

### అంటువ్యాధి కాదని తెలిపిన అధికారులు

**సచివాలయం,డిసెంబరు2,ప్రభాతవార్త :** స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.ఈ వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి సౌరభ్ గౌరవ్‌తో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి బారిన పడి చందక రాజేశ్వరీ అనే మహిళ మృతిచెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.చిగ్గరమైట్ తరహా కీటకాలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధితోపాటు,ప్రమాదాన్ని ఏ విధంగా కట్టడి చేయాలనే దానిపై ప్రజలకు వివరించాలన్నారు.ఈ క్రమంలో చందక రాజేశ్వరీ మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు.తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు.విజయనగరం క్యాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రాజేశ్వరీ చనిపోయారని అధికారులు చెప్పారు.స్క్రబ్ టైఫస్ కేసులు,ఆ వ్యాధి లక్షణాలు,అలాగే వాటి వల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోననే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

**స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు:** ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని ఇది అఉవ్యాధి కాదని అధికారులు స్పష్టంచేశారు.చిగ్గర మైట్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, సకాలంలో చికిత్స అందిస్తే,ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు.ఈ వ్యాధిపట్ల ప్రజలు,గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు.ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని,వ్యాధి తీవ్రత పెరగకుముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్యశాఖ సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు.ఈ ఏడాదిలో చిత్తూరు,కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాత పడే స్థాయికి పరిస్థితి రాకూడదని,పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

# 'అంఖడ' సినిమా టికెట్ రేట్ల పెంపు

**విజయవాడ, డిసెంబరు 2.ప్రభాతవార్తప్రతినిధి:** అఖండ2 సినిమాకు టికెట్ రేట్స్ పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. డిసెంబర్ 4న రాత్రి 10 గంటల షోకు అనుమతినిచ్చి, టికెట్ ధరను రూ.600గా నిర్ణయం విడుదలైన రోజు నుండి 10 రోజుల పాటు స్క్రీన్ థియేటర్లలో రూ.75, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకునేందుకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# జెపి నడ్డాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం, డిసిఎం

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జెపి నడ్డా జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యం,దీర్ఘాయుష్షు కోసం ప్రార్థిస్తున్నట్లు ట్వీట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'మీ నాయకత్వంలో భారతీయ జనతాపార్టీ అనేక ఎన్నికల్లో విజయాలు సాధించింది. దేశవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతమైంది. మీ నాయకత్వ పటిమ,క్రమశిక్షణ,ప్రజాసేవ పట్ల నిబద్ధత లక్షలాది మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

# రైలు ఢీకొని 13 ఆవులు మృతి

**పూతలపట్టు, డిసెంబర్ 2, ప్రభాతవార్త:** రైలు ఢీకొని 13 ఆవులు మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం రైల్వేస్టేషన్ సమీపాన చోటు చేసుకుంది. పూతలపట్టు కలిగిరి వెంకటేశ్వర స్వామి కొండపై ఉన్న పశువులను అమ్మేపల్లి వద్ద ఉదయం మూడున్నర గంటల ప్రాంతంలో 13 ఆవులను రైలు ఢీకొంది. అనంతరం సామనత్వం వద్ద మూడు పశువులను, మొత్తం 13 పశువులకు పైగా మరణించాయని తెలిసింది.

స్థానికుల వివరాల మేరకు ప్రతినిత్యం కలికిరి కొండపై నుంచి అమ్మేపల్లి, కొత్తూరు గ్రామ పొలాల వద్దకు వచ్చి గుంపులు గుంపులుగా పశువులు వస్తుంటాయని, ఈ ప్రమాదంలో సుమారు 30 పశువుల వరకు మృతి చెంది ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. రైల్వే అధికారులు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది.

# ఖనిజ ఉత్పత్తుల కంపెనీలను ప్రోత్సహించాలి: గనుల శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు


**విజయవాడ, డిసెంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ భూగర్భగనులపై ఆదాయం వృద్ధి చెందే దిశలో ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఈ క్రమంలోపూ ఏపీ ఎండీసీని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో గనుల తవ్వకాలు, ఉచిత ఇసుక అమలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ లీజుకిచ్చిన గనులు కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే వాటిని ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా గుర్తించేలా చూడాలన్నారు.

దీని కోసం డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించు కోవాలన్నారు.

# 'వైకుంఠ' ద్వార దర్శనాలకు తొలి మూడురోజులకు 1.76లక్షల టోకెన్లు

### దర్శనభక్తులదే అదృష్టం



**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులకు ఇ డిప్ ద్వారా 1.76లక్షల టోకన్లు టిటిడి జారీచేసింది. ఈ టోకన్లు అందుకున్న భక్తులదే అదృష్టంగా భావిస్తున్నారు. ఈ ఏడాది పది రోజుల వైకుంఠద్వార దర్శనాల్లో తొలిమూడు రోజులు డిసెంబర్ 30,31,జనవరి 1కి గాను ఆన్‌లైన్‌లో ఇ డిప్‌ద్వారా టోకన్లు జారీకి ముందస్తుగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించింది. ఇందులో టిటిడి వెబ్‌సైట్, ఈ మెయిల్, వాట్సాప్‌ద్వారా తొలిమూడురోజులకు 24లక్షలమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 1.76లక్షలు టోకన్ల జారీకి 30వతేదీకి వైకుంఠ ఏకాదశికి 8,71,340మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ఇ డిప్ ద్వారా 57వేలమందికి, 31 దర్శనాలకు 8,52,404మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 64వేలమందికి, జనవరి 1కి 8,48,367మంది పేర్లునమోదుచేసుకోగా 55వేలమందికి కేటాయించారు. ఆ మూడు రోజులు అన్ని దర్శనాలు రద్దుచేశారు. జనవరి 2నుండి 8వతేదీ వరకు 300 రూపాయలు దర్శనాలు రోజుకు 15వేలు, శ్రీవాణి వెయ్యి టిక్కెట్లు విడుదల చేస్తారు. 2నుండి 8వతేదీ వరకు సామాన్యభక్తులకు సర్వదర్శనంలో టోకెన్లు లేకున్నా వైకుంఠమ్ 2నుండి అనుమతినిస్తారు. స్థానికులకు జనవరి 6,,7,8తేదీలకు రోజులకు ఐదువేల టోకన్లు ఆన్‌లైన్‌లో డిసెంబర్ 10వతేదీ విడుదల చేయనున్నారు. వైకుంఠ ఏకాదశిన 30వతేదీ ప్రోటోకాల్ ప్రముఖులతో బాటు టోకన్లు అందుకున్న భక్తులకు కలిపి 70వేలమంది వరకు దర్శనం చేయించాలని కార్యాచరణ రూపొందించారు. కాగా ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో టోకన్లు జారీకూడా మతలబేనని సామాన్య భక్తులు నిరుత్సాహం చెందుతున్నారు. గతంలో జరిగిన ఘటనలతో టిటిడి ఆన్‌లైన్‌లో టోకన్లు జారీచేసి చాలావరకు సామాన్యభక్తులకు వైకుంఠద్వారం దూరం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# కురుస్తున్న వర్షాలకు తిరుమల రెండో ఘాట్‌లో బండరాళ్లు

**తిరుమల,డిసెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్‌తో నాలుగురోజులుగా వరుసగా కురుస్తున్న వానలకు తిరుమల రెండోఘాట్‌లో బండరాళ్ళు విరిగి జారిపడ్డాయి. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఈ ఘాట్‌లో మంగళవారం సాయంత్రం బండరాయి జారింది. దీంతో వెంటనే రాయిని తొలగించారు. బలమైన వానలతో శ్రీవారిపాదాలు ,ఆకాశగంగ మార్గాలను తాత్కాలికంగా రాత్రి మూసివేశారు. బండరాళ్ళు పడటంతో కొండచరియలను టిటిడి ఇంజనీరింగ్ అధికారులు జేసీబిల సహాయంతో తొలగించారు.

# అగ్నిమాపక సేవల చట్ట సవరణ

**విజయవాడ,డిసెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది .ఈ మేరకు గవర్నర్ జారీ చేసిన ఆర్డినెన్స్‌ను న్యాయశాఖ గెజిట్‌లో ప్రచురించింది. నేషనల్ బిల్డింగ్ కోడ్(ఎన్‌బీసీ) మార్గదర్శకాలు,కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'నమూనా బిల్లుకు' అనుగుణంగా చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ తెచ్చింది. దాని ప్రకారం భవనాలు నిర్మించాలనుకునేవారు తొలుత ప్రొవిజనల్ నిరభ్యంతర పత్రం కోసం ధరఖాస్తు చేసుకుంటే అగ్నిమాపక అధికారులు దాన్ని 21 రోజుల్లోగా పరిష్కరించాలి. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత సంబంధిత యజమాని ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి. దాన్ని 30 రోజుల్లోగా అధికారులు పరిష్కరించాలి. ఆ తర్వాత నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటు చట్టంలో ఉన్న కొన్ని అంశాలను తొలగించి, నిబంధనల్ని సరళీకృతం చేసింది.

# రేపు చిత్తూరు జిల్లాకు డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లాకు ఈ నెల 4న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. వెళ్ళనున్నారు.ఈ జిల్లా నుంచే రాష్ట్రవ్యాప్తంగా కొత్త డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసుల ప్రారంభంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు..ఈ నెల 4న ఉదయం 11 గంటలకు చిత్తూరులో డీడీవో ఆఫీసును స్వయంగా ప్రారంభించనున్న పవన్ కల్యాణ్.

3-12P□g7exHMNWJQE.qxd:3-12P□g7exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1





## ఆత్మకూరులో మంత్రి 'ఆనం' సుడిగాలి పర్యటన

ఆత్మకూరు (నెల్లూరు), డిసెంబరు 2 ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపాల్టీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్, రెవెన్యూ, ఊపంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాల్టీలో జరగాల్సిన అభివృద్ధి చాలా ఉందని, ప్రణాళికా బద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి ఉందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్డు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీల నిర్మాణానికి 2కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలు పెట్టనున్నా మన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రేనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి సోమశిల రోడ్డు వరకు నాలుగులైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ 7రహదారుల ఏర్పాటుకు 27 కోట్లు మంజూరు చేశారన్నారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయరహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్ల రూపాయలతో బ్రిడ్జ్ నిర్మాణం మంజూరైందన్నారు. త్వరలో పనులన్నీ ప్రారంభమవుతాయన్నారు. ఆత్మకూరు మున్సిపాల్టీ అభివృద్ధి కోసం నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖామంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తామని, ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ప్రముఖ హోటళ్లలో

# ఐటి సోదాలు

### భారీగా నగదు, నగలు, స్థిరాస్తి పత్రాల జప్తు



**హైదరాబాద్, డిసెంబరు 2, ప్రభాతవార్త:** నగరంలోని ప్రముఖ హోటళ్లుగా గుర్తింపు పొందిన ఉడ్‌బ్రిడ్జ్ సహా మరో రెండింటిపై మంగళవారం ఐటి దాడులు జరిగాయి. గత నెల 18, 19వ తేదీల్లో పిస్తా హౌస్, షాగౌస్, మెహ ఫిల్‌లపై రెండు రోజులపాటు ఐటి సోదాలు జరగడం తెలిసిందే. ఈ సందర్భంగా ఈ మూడు హోటళ్ల యాజమాన్యాలు భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చినట్లు ఐటి అధికారులు ని ర్ధారించడం విదితమే. అప్పటి దాడుల సందర్భంగా వెల్లడైన పత్రాలు, ఇతరత్రా సమాచారం ఆధారంగా మంగళవారం నాడు ఉడ్ బ్రిడ్జ్‌తో పాటు మరో రెండు హోటళ్లపై ఐటి అధికారులు 20 బృందాలతో కేంద్ర బలగాల పహారా మధ్య సోదాలు నిర్వహించారు. ఈ సోదాలు రాత్రి వరకు కొన సాగాయి. బిర్యానీకి కేరాఫ్‌గా నిలిచిన హోటళ్లు పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఐటి అధికారులు ఆధారాలు సేకరించి దాడులకు దిగినట్లు సమాచార ం. ప్రతీ యేటా వందల కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహిస్తున్న ఈ హోటళ్లు ఆ స్థాయిలో పన్నులను చెల్లించడం లేదని ఐటి అధికారులకు సమాచారం అందడంతో దీని ఆధారంగా దాడులు జరిగినట్లు తెలిసింది. ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి కేంద్ర బలగాలతో ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ హోటళ్లకు జంట నగరాలతోపాటు శివార్లలో, ఆఖరుకు విదేశాల్లోనూ బ్రాంచీలు వుండడంతో ఐటి అధికా రులు ప్రధాన శాఖతో పాటు ఆయా ప్రాంతాలలోని బ్రాంచీలలో సోదాలు చేబట్టారు. హోటళ్ల ఛైర్మన్లు, డైరక్టర్ల ఇళ్లు, కార్యా లయాలలోనూ సోదాలు జరిగాయి. ఉడ్ బ్రిడ్జ్ హోటల్ నిర్వాహకుడు హర్షద్ అలీఖాన్‌ను ఐటి అధికారులు విచారించారు. సోదాల సందర్భంగా అక్కడ వున్న లెక్కలు, వాస్త వంలో వుండాల్సిన దాంట్లో భారీగా తేడాలున్నట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. భారీగా అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు ఐటి అధికారులు గుర్తించారు.

## ప్రభుత్వానికి నేతలు, కార్యకర్తలు కీలకం



నెల్లూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త-వైద్యం: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేయాలని వారిచేత సామూహిక ప్రయాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజార్టీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డారని ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని మరో సారి గుర్తు చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్

## ప్రయాణీకుల బస్సు భద్రతా చట్టాన్ని తీసుకురండి

### - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన రాష్ట్ర మంత్రి టిజి భరత్

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: దేశానికి సంబంధించిన కీలకమైన రవాణా మరియు భద్రతా విషయాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ చెప్పారు. ఢిల్లీలో ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి కేంద్ర మంత్రిని.. మంత్రి టీజీ భరత్ కలిశారు. ఇటీవల బస్సు ప్రమాదాలు ఎక్కువగా జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో బస్సు ప్రమాదంలో మంటల్లో చిక్కుకొని ప్రయాణికులు చనిపోయారు. అధునాతన అగ్నిమాపక వ్యవస్థలపై ఆయన ఇదివరకు ఇచ్చిన వినతి మేరకుకొత్త ప్రయాణీకులబస్సు భద్రతా చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర మంత్రిని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు. గుత్తి పెట్రోల్ బంక్ సర్కిల్ నుండి పెద్దటేకూరు వరకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న హైవే లైటింగ్ గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదన పరిశీలనలో ఉందని ఆయన తెలిపారన్నారు. ఇక కర్నూలుబళ్లారి జాతీయ రహదారి ప్రతిపాదనతో సహా ముఖ్యమైన ప్రాంతీయ రహదారి అనుసంధాన అవసరాలను వివరించినట్లు చెప్పారు. ఇది ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి, వాణిజ్యాన్ని పెంచడానికి మరియు మన ప్రజలకు అంతర్రాష్ట్ర అనుసంధానాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, హైవే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, భద్రతను పెంచడానికి మరియు ప్రతి పౌరుడికి సున్నితమైన అనుసంధానాన్ని నిర్ధారించడానికి కృషి చేస్తున్నామని టీజీ భరత్ అన్నారు. కేంద్ర మంత్రితో జరిగిన చర్చ ఎంతో సానుకూలంగా సాగిందన్నారు.

## శాఖలన్నిటికీ కామన్ డేటా సెంటర్ ఆర్టీజీఎస్

- ఈ నెలాఖరు నుంచి డేటాలేక్ ద్వారా సమాచార విశ్లేషణ
- ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా మెరుగ్గా పౌరసేవలు
- ఆర్టీజీఎస్ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ శాఖలన్నిటికీ కామన్ డేటా సెంటర్ గా ఆర్టీజీఎస్ వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ నెలాఖరు నుంచి ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా క్రోడీకరించి డేటా లేక్ ద్వారా విశ్లేషించనున్నట్టు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల్లో సానుకూల దృక్పథం పెరిగేలా మెరుగ్గా పౌరసేవలు అందించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రజల నుంచి వస్తున్న సమాచారాన్ని విశ్లేషించి సేవలను సులభతరం చేయాలని ఆదేశించారు. సమాచార మాధ్యమాల్లో వచ్చిన వివిధ అంశాలపై స్పందించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో ఎక్కడా రాజీపడొద్దని వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. 175 నియోజకవర్గాల్లోని స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా విస్తృత ప్రచారం జరగాలని అన్నారు. వ్యవసాయం, నీటి భద్రత, మార్కెటింగ్ తదితర, డిమాండ్ డ్రివెన్ పంటలు లాంటి అంశాలపై రైతన్నా...మీకోసం పేరిట రైతుల వద్దకు వెళ్లామని అన్నారు. ఏపీలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ సంస్థలు, కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించేలా డేటాను విశ్లేషించాలని సీఎం ఆదేశించారు. డిసెంబరు నెలాఖరులోగా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన 794 సర్వీసులు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఇక ప్రతీ నెలా జీఎస్డీపీ సహా ఎకనమిక్ ఇండికేటర్లను పరిశీలించనున్నట్టు తెలిపారు. కేంద్రానికి పంపే నివేదికలు కూడా కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్ల ఆధారంగానే ఉంటాయని,,, ఆ మేరకు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సామర్థ్యాలు పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాలకు అనుగుణంగానే పనులు చేపట్టాలని సీఎం సూచించారు.



భవానీ దీక్షల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఇఓ

## దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 2 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరసా ్వమివార్ల దేవస్థానంలో జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఓ వికె శీనా నాయక్ ఏర్పాట్లను పరిశీలించి అధికరులకు పలు సూచనలు చేశారు.





## ఏపిలో 4,792 మెగా వాట్ల మినీ సౌర విద్యుత్తు ప్రాజెక్టులు

- రాబోయే 25 ఏళ్ళలో ప్రభుత్వంపై తగ్గనున్న రూ.8,345 కోట్ల సబ్సిడీ భారం
- విద్యుత్ కొనుగోలు వ్యయం లోనూ ఏటా రూ.620 కోట్లకు పైగా ఆదా

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: పిఎం కుసుమ్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరో 8.60 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా 4,792 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని అంచనా వేసింది. వీటితో రాబోయే 25 ఏళ్ళలో సుమారు రూ.8400 కోట్ల మేర ఆదా అవుతుందని అంచనా. పీఎం కుసుమ్ మొదటి దశలో 2,93,587 వ్యవసాయ కనెక్షన్లకు సౌర విద్యుత్తు అందించాలని నిర్ణయించగా, దీనికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. యూనిట్‌కు సగటున రూ.3.17 చొప్పున చెల్లించేలా గుత్తేదార్లు బిడ్లు వేశారు. వీటి ద్వారా 1,162.80 మెగావాట్లు అందుబాటులోకి రానుంది. రెండు దశల్లో ఏర్పాటు చేసే మినీ సౌర ప్రాజెక్టుల ద్వారా పగటి వేళల్లో వ్యవసాయానికి విద్యుత్ అందించడం సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని 21 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు దశల వారీగా సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పథకానికి ఏటా సుమారు రూ.12000 కోట్లు సబ్సిడీ కింద ప్రభుత్వం డిస్కంలకు చెల్లిస్తోంది. మినీ ప్రాజెక్టుల ఏర్పాటుతో ప్రభుత్వానికి భారం తగ్గనుంది. విద్యుత్ కొనుగోలు, నిర్వహణ ఖర్చులు,సరఫరా, పంపిణీ నష్టాలు కలిపి యూనిట్‌కు సగటున రూ.7.50 అవుతుంది. పిఎం కుసుమ్ కింద యూనిట్‌కు సగటున 3.17 మాత్రమే గుత్తేదారు సంస్థలకు ప్రభుత్వం చెల్లించనుంది. దీంతో యూనిట్‌కు రూ.4.33 చొప్పున ఆదా కానుంది. ఈ పథకం ప్రకారం 2.97 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరఫరా చేసే విద్యుత్‌కు చెల్లించే సబ్సిడీలో ఏటా రూ.81 కోటుల ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్ జీవితకాలం 25 ఏళ్ళలో రూ.2,035 కోట్లు ఆదా అవుతుందని అంచనా. పీఎం కుసుమ్ కింద 4,792 మెగావాట్ల సౌర ప్రాజెక్టులు నిర్వహించే టెండర్లలోనూ మొదటి దశలో మాదిరే యూనిట్ ధర గుత్తేదార్లు కోట్ చేస్తే... ఏటా రూ.333.81 కోట్లు ఆదా అవుతుంది. 25 ఏళ్ళలో ఆ మొత్తం 8,345.20 కోట్లుగా అధికారుల అంచనా. రెండు దశల్లోని మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులతో పగటి వేళల్లో మరో 5,954.80 మెగావాట్ల సౌర విద్యుత్తు అందుబాటులోకి రానుంది. ఈ మేరకు మిగులు విద్యుత్తును ఇతర అవసరాలకు వినియోగించే వెసులుబాటు కలుగుతుంది. రెండు దశల్లోని ఈ ప్రాజెక్టుల ద్వారా రాబోయే 25 ఏళ్ళలో రూ.10,380 కోట్ల మేర ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అధిక ధరకు కొనే భారం తప్పుతుంది,పీఎం కుసుమ్ మొదటి దశలో ప్రతిపాదించిన ప్రాజెక్టులు 2027 నాటికి రెండో దశలో ప్రతిపాదించిన వాటిని 2029 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ప్రస్తుతం ఆయా కనెక్షన్లకు విద్యుత్‌ను డిస్కంలు అందిస్తున్నాయి. డిమాండ్ సర్దుబాటు కోసం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్ కొంటున్నాయి. మొదటి దశ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే అధిక ధరకు కొనుగోలు చేసే విద్యుత్ తగ్గుతుంది. దీంతో ఏటా రూ.86 కోట్ల మేర ఆదా అవ్వనుంది. రెండో దశ ప్రాజెక్టులు పూర్తయితే ఏటా రూ.540 కోట్ల మేర విద్యుత్ కొనుగోలు వ్యయంలో ఆదా అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## పార్లమెంట్‌లో రెండోరోజూ అదే సీను

- సర్‌పై చర్చకు విపక్షాలు పట్టు
- ఉభయ సభలు పలుమార్లు వాయిదా
- పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాల ఆందోళన
- సంచార్ సాథీ యాప్‌పైనా రగడ
- ఆ యాప్ ఐచ్ఛికమన్న ప్రభుత్వం



న్యూఢిల్లీ, డిసెంబరు 2: పార్లమెంట్‌లో రెండోరోజూ రభస చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా విపక్షాలు ఆందోళనకు దిగడంతో ఉభయసభలు దద్దరిల్లాయి. ఓట్ చోరీ, గద్దీ చోరీ అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు చేశారు. ఫలితంగా ఉభయసభల్లో గందరగోళం నెలకొన్నది. మంగళవారం కూడా ముందుగా వందేమాతరంపై చర్చకు ప్రభుత్వం పూనుకోగా.. సర్‌పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించొద్దంటూ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో మార్పులేదు. మధ్యాహ్నం 2 గంటల వరకు సభ వాయిదా పడింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ పునఃప్రారంభమైనా మళ్లీ అదే రిపీట్ అయ్యింది. దాంతో స్పీకర్ సభను రేపటికి వాయిదా వేశారు.

అటు రాజ్యసభలోనూ సర్‌పై చర్చకు ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. పలుమార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష సభ్యులు సర్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం బిజెపికి ఓట్లు దోచిపెట్టే పని చేస్తున్నదని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి రెండు రోజులు ఎలాంటి చర్చ లేకుండా ముగిశాయి.

### 'సంచార్ సాథీ'పైనా విపక్షాల నిరసన

దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై విపక్షాలు మండిపడుతున్నాయి. పార్లమెంట్‌లో మంగళవారం ఈ అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని కాంగ్రెస్, శివసేన(యుబిటి), టిఎంసి సభ్యులు ప్రస్తావిస్తూ, ఇది ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అని ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులంతా మూకుమ్మడిగా సంచార్ సాథీపై ఆందోళన చేపట్టడంతో సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శివసేన యుబిటి ఎంపి ప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరన్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ అజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు.

## ప్రధాని కార్యాలయం పేరు 'సేవాతీర్థ్'గా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియల్లో కేంద్ర ప్రభుత్వం వేగం పెంచింది. పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్‌ల పేర్లను ఇప్పటికే 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేసారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది. కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరం పరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టా రు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెం ట్రల్ సెక్రటేరియట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది. 'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు)వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు. అధికారిక సమాచార లేఖల్లో కూడా ఇండియా పదానికి బదులుగా భారత్ అని వాడుతున్నారు. అలాగే బీటింగ్ రిట్రీట్ సెర్మనీల్లోని ఆంగ్ల గీతాలను తొలగించడం కూడా వలసవాదుల కాలం నాటి భావ జాలాన్ని తుడిచివేయడమేనని తెలు స్తోంది. నిజానికి ఈ సూచనలు 2024లో గవర్నర్ల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. మోడీ సర్కారు ఈమార్పును దేశంలో వలసవాదుల వారసత్వాన్ని తొలగించే ప్రక్రియగానే చూస్తోంది. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, ఉత్తరా ఖండ్, ఒడిశా, గుజరాత్, త్రిపుర, లడ్డాక్ రాజ్‌భవన్‌లను లోక్ భవన్‌లుగా మార్చా యి. కేంద్ర హోం శాఖ జారీచేసిన ఉత్తర్వులకనుగుణంగానే రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లు లోక్‌భవన్‌లుగా, రాజ్‌నివాస్‌లు లోక్‌నివాస్‌లుగా మారుతున్నాయి.





## ఫిలిం టూరిజం పాలసీ పరిశ్రమకు ఆక్సిజన్

గుంటూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఫిల్మ్ టూరిజం పాలసీ వలన వెంటిలేటర్ పైనున్న సినీ పరిశ్రమకు ఆక్సిజన్ అందించినట్లేనని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ (మా ఏపి) 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్త చేశారు.గుంటూరు జిల్లా తెనాలిలోని మా ఏపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025లో రాష్ట్ర సినిమాగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఫిల్మ్ టూరిజం పాలసీని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ పాలసీ వలన సినిమాలు నిర్మాణం నుండి థియేటర్లలో ప్రదర్శించే వరకు భరోసా వుంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంటిగ్రెటెడ్ ఫిల్మ్ సిటిలు, మోడరన్ స్టూడియోలు, డబ్బింగ్, రీ రికార్డింగ్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్‌లతో స్టూడియోలు నిర్మించుకుంటే ప్రభుత్వ మద్దతు ఉంటున్నదని మంత్రి తెలియజేయడం హర్షణీయమని దిలీప్ రాజా చెప్పారు. ఎఐ, వినోదాల రంగుల భవిష్యత్‌కు రూట్ మ్యాప్ విడుదల చేయాలని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను ఆయన కోరారు. ఫిలిం టూరిజం పాలసీ అమలుచేసే ముందు ఆయా శాఖల నిపుణుల అభిప్రాయలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. 2014 నుండి నిలిచిపోయిన నంది అవార్డులపై నెలకొన్న స్థబ్దతకు తెర తీయవలస్నిదిగా దిలీప్ రాజా ప్రభుత్వానికి మనవి చేశారు. సమావేశంలో దర్శకుడు నరేష్ దోనె, సహాయ దర్శకుడు దమ్మాలపాటి సత్యవర్ధన్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్, గ్రూప్ దశలో భారత్ విజయం లేకుండా ఓడిపోయింది. చెంగ్డులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలవడంతో మానవ్‌స్వస్తిక జోడి ఒక్కటే ఆశాకిరణమయ్యాడు. చైనాలోని చెంగ్డులో మంగళవారం జరిగిన మూడవ మరియు చివరి గ్రూప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైన తర్వాత భారత్ 2025 ఐటిటిఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్ నుండి నిష్క్రమించింది. వారం రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలో 5-8 తేడాతో ఓడిపోవడంతో ఒక్క టై కూడా విజయం సాధించలేకపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో మానవ్ ఠక్కర్ మరియు స్వస్తిక ఘోష్ 2-1 (11-6, 2-11, 11-7) తేడాతో హ్యాన్ బే-కానాంటినా సైహోగియోస్‌పై విజయం సాధించడంతో భారత ప్యాడ్లర్లు బలమైన జోరుతో ప్రారంభించారు. 20 ఏళ్ల యశస్విని ఘోర్పడే యాంగ్జీ లియు చేతిలో 1-2 (12-10, 3-11, 8-11) తేడాతో ఓడిపోయింది, ఆస్ట్రేలియా స్కోరును 3-3తో సమం చేసింది. మ్యాచ్ సమంగా ఉండటంతో, భారం ఒలింపియన్ సత్యన్ జ్ఞానశేఖరన్‌పై పడింది. కానీ అతను కూడా విఫలమయ్యాడు, ఫిన్ లుయు చేతిలో 1-2 (10-12, 9-11, 11-0) తేడాతో ఓడిపోయాడు. కామన్వెల్త్ గేమ్స్ పతక విజేత మానికా బాత్రా-దియా చిటాలే కూడా మహిళల డబుల్స్ పోరులో కాన్స్టాంటినా సైహోగియో-యాంగ్జీ లియు చేతిలో 1-2 (11-8, 7-11, 8-11) తేడాతో ఓడిపోయారు. పురుషుల డబుల్స్ జోడీ ఆకాష్ పాల్ మరియు పయాస్ జైన్ కూడా హ్యాన్ బేఫిన్ లుయు చేతిలో 0-1 (9-11) తేడాతో ఓడిపోయారు.

## ఐపిఎల్ నుండి విధ్వంసకర ప్లేయర్ రిటైర్డ్



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 మినీ వేలం ఈ నెల 16న జరగనుంది. ఈ వేలంలో పాల్గొనడానికి 1,355 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకున్నారు. కానీ ఆశ్చర్యకరంగా వచ్చే ఐపీఎల్ నుంచి విధ్వంసకర బ్యాట్స్‌మెన్, స్టార్ ప్లేయర్ ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ రిటైర్ అయ్యి షాక్‌కు గురి చేశాడు. వాస్తవానికి ఈ స్టార్ ప్లేయర్ రిజిస్టర్డ్ ఆటగాళ్ల జాబితాలో చేరలేదు. ఐపీఎల్ 2026కి దూరంగా ఉండాలనే నిర్ణయంతో వేలంలో తన పేరును నమోదు చేసుకోలేదు. గ్లెన్ మాక్స్వెల్ 2025లో పంజాబ్ కింగ్స్ తరుపున మైదానంలోకి దిగాడు. ఈ ఫ్రాంచైజీ మాక్స్వెల్ను రూ.4.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఈ వేలానికి ముందు పంజాబ్ మాక్స్వెల్‌ను విడుదల చేసింది. మాక్స్వెల్ పంజాబ్ జట్టు నుంచి బయటికి వచ్చిన తర్వాత, చాలా ఫ్రాంచైజీలు ఈ స్టార్ ప్లేయర్స్‌పై కన్నేశాయి. కానీ ఆయన మాత్రం ఈ వేలంలో తన పేరును నమోదు చేసుకోలేదు. ఐపీఎల్ టోర్నమెంట్లో మాక్స్వెల్ ఇప్పటి వరకు 4 జట్ల తరపున మొత్తం 13 సీజన్లు ఆడాడు. ఈ స్టార్ ప్లేయర్ 2012లో ఐపీఎల్ లోకి అడుగుపెట్టాడు. అప్పటి నుంచి ఐపీఎల్ ద్వారా సుమారు రూ.92 కోట్లు (సుమారు 1.25 బిలియన్) సంపాదించినట్లు సమాచారం. 2021లో ఈ స్టార్ ప్లేయర్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కొనుగోలు చేసినప్పుడు మాక్స్వెల్ అత్యధిక జీతం రూ.14.25 కోట్లు (సుమారు 1.425 బిలియన్) అందుకున్నాడు. ఇక ఇటీవల కాలంలో వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్లో ఆడట్లేదని పలువురు విదేశీ స్టార్ ప్లేయర్లు ప్రకటించారు. రిటైర్మెంట్ ప్రకటించిన వారిలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్, సౌతాఫ్రికా స్టార్ ఫాఫ్ డుప్లెసిస్, ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ ఉన్నారు.

### సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో..

## హార్ధిక్ విధ్వంసం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన ప్రొఫెషనల్ క్రికెట్ రీ ఎంట్రీలో అదరగొట్టాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో బరోడా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ మంగళవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో దుమ్ము రేపాడు. ఆసియా కప్2025లో గాయపడిన తర్వాత పాండ్యా తిరిగి మైదానంలో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. తన పునరాగమనంలో పాండ్యా బంతితో రాణించలేక పోయినప్పటికీ బ్యాట్‌తో మాత్రం విధ్వంసం సృష్టించాడు.. 225 పరుగుల లక్ష్య ఛేదనలో ప్రత్యర్ధి




బౌలర్లను హార్దిక్ ఉతికారేశాడు. తన ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా మొదలుపెట్టినప్పటికీ క్రీజులో సెటిల్ అయ్యాక ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 42 బంతుల్లో 78 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, విష్ణు సోలంకీ (43), శివాలిక్ శర్మ (47) మెరుపులు మెరిపించాడు. ఇక 225 పరుగుల లక్ష్యాన్ని బరోడా కేవలం 3 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ తన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 52 పరుగులిచ్చి కేవలం ఒకే వికెట్ పడగొట్టాడు.



## సౌతాఫ్రికాతో నేడు రెండో వన్డే

### పంత్‌కు చోటు.. నితీష్‌కుమార్‌పై వేటు

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం రాయ్‌పూర్ వేదికగా జరిగే రెండో వన్డేలో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి వన్డే తరహాలోనే రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉంది. మరోవైపు తొలి వన్డేలో తృటిలో విజయాన్ని చేజార్చుకున్న సౌతాఫ్రికా, రెండో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో కోహ్లి సెంచరీతో చెలరేగడం, రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో అప్‌కమింగ్ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి వన్డేలో రిషభ్ పంత్‌ను పక్కనపెట్టి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించడం విమర్శలకు దారి తీసింది. ఈ అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను దేశవాళీ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. అయితే రుతురాజ్ గైక్వాడ్‌కు మరో అవకాశం ఇస్తారా లేక రిషభ్ పంత్‌ను తుది జట్టులోకి తీసుకొస్తారా అనేది చూడాలి. ఒకవేళ పంత్‌ను ఆడించాలనుకుంటే రుతురాజ్ బెంచ్‌కు పరిమితమవుతాడు. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టును మార్చే అవకాశాలు లేవు. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ నిరాశపర్చాడు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతనికి వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను సత్తా చాటాలి. మరోవైపు రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లి బరిలోకి దిగనున్నాడు. తొలి వన్డేలో అద్భుత శతకంతో కోహ్లి రెట్టించిన ఉత్సాహంతో ఉన్నాడు. నాలుగో స్థానంలో రుతురాజ్ గైక్వాడ్, రిషభ్ పంత్‌ల్లో ఒకరు బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్ ఐదో స్థానంలో, కేఎల్ రాహుల్ ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నారు. సుందర్ విఫలమైనా రాహుల్ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఏడో స్థానంలో జడేజా దూకుడుగా ఆడి విలువైన పరుగులు జోడించాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణలు పేసర్లుగా కొనసాగనున్నారు. తెలుగు తేజం నితీష్ కుమార్‌తో పాటు ధ్రువ్ జురెల్, తిలక్ వర్మకు నిరాశే ఎదురవ్వనుంది.

### మహిళల వరల్డ్ కప్..

## నమీబియాను ఓడించిన భారత్

**న్యూఢిల్లీ:** మహిళల జూనియర్ ప్రపంచ కప్ 2025, ప్రారంభ మ్యాచ్‌లో భారతదేశం నమీబియాను ఓడించింది. శాంటియాగోలో జరిగిన టోర్నీలో నమీబియాపై 13-0 తేడాతో భారత హాకీ జట్టు తమ ప్రచారాన్ని ప్రారంభించింది. హినా బానో (35వ నిముషం, 35, 45) మరియు కనికా సివాచ్ (12, 30, 45) హ్యాట్రిక్‌లు సాధించగా, సాక్షి రాణా (10, 23) రెండు గోల్స్ సాధించారు. బినిమా ధన్ (14), సోనమ్ (14), సాక్షి శుక్లా (27), ఇషిక (36), మనీషా (60) కూడా గోల్స్ షీట్‌లో ఉన్నారు. ఈ పోటీ ప్రారంభం నుంచే భారత్ ముందంజలో ఉండి మొదటి క్వార్టర్ ముగియడానికి 6 నిమిషాలు ఉండగానే పెనాల్టీ కార్నర్‌ను సాధించింది. రాణా (10) అద్భుతమైన రివర్స్ ఫ్లిక్ తో స్కోరింగ్ ప్రారంభించగా, కనికా సివాచ్ (12) ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. బినిమా ధన్ (14) పదునైన పరుగు మరియు ముగింపుతో మూడో గోల్ చేసింది, అయితే సోనమ్ (14) ఇంటర్‌ప్లే తర్వాత నాల్గవ గోల్ చేసింది. తొలి పదిహేను నిమిషాల తర్వాత భారత్‌కు 4-0 ఆధిక్యాన్ని అందించింది. రాణా (23) అద్భుతమైన రెండవ గోల్ చేయడంతో భారత్ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఓపెనింగ్ కోసం నమీబియా కొంత దూకుడుగా ఆడింది, కానీ భారత మిడ్‌ఫీల్డర్ల ఆధిపత్యం నిరంతరం వారిని దూరంగా ఉంచింది. శుక్లా (27) పెనాల్టీ ఆర్నర్‌ను డ్రాగ్‌ఫ్లిక్‌గా మార్చడంతో భారత్ ఆరో గోల్ చేసింది. కనికా సివాచ్ (30) కూడా హాఫ్ టైమ్ స్ట్రోక్‌లో 2వ గోల్ చేసి ఆధిక్యాన్ని 7-0కి పెంచింది. హినా బానో (35) టాప్ కార్నర్‌లోకి భీకరమైన స్ట్రైక్‌తో టోర్నమెంట్‌లో తన మొదటి గోల్ చేసింది. గోల్ లేని నాల్గవ క్వార్టర్‌లో నమీబియా తీవ్రంగా పోరాడింది. అయితే, మనీషా (60ఖ) పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ చేసింది, తొలి ఆటలో భారతదేశం 13-0తో ఆధిక్యంలో నిలిచింది.



## ఆరునెలల్లో ఎఫ్‌డిఐలు

# 43.37 బిలియన్ డాలర్లు




**న్యూఢిల్లీ, డిసెంబరు** 2: విదేశీ పెట్టుబడులు మొదటి ఆరునెలలకాలంలో భారత్‌కు 50.36 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇదే ఏడాది క్రితం ఆరునెలల్లో 43.37 బిలియన్ డాలర్లు రాబట్టినట్లు పెట్టుబడులు ఉపసంహరణ విభాగం ప్రకటించింది. 2012-13లో కేవలం 34 బిలియన్‌డాలర్లు మాత్రమే ఉండేవని 2024-25లో అయితే సుమారు 80 బిలియన్ డాలర్లవరకూ వచ్చినట్లు కేంద్ర మంత్రి జితిన్‌ప్రసాద్ తెలిపారు. ఎఫ్‌డిఐలు రెండోత్రైమాసికంలో 18శాతం పెరిగాయి. 35.18 బిలియన్ డాలర్లుగాఉన్నట్లు మంత్రి వివరించారు. విదేశాల నుంచి వస్తున్న ప్రత్యక్ష పెట్టుబడులు పెరగడమే ఇందుకు కారణం అని తేలింది. అలాగే ఓవర్సీస్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ నిబంధనలు 2022లోనే సరళీకృతం అయ్యాయి. ఈ పెట్టుబడులు రానున్నకాలంలో భారత్‌ను మరింత పటిష్టంచేస్తాయని జితిన్‌ప్రసాద వివరించారు. దీనికితోడు భారత్‌కూడా ఎగుమతులు ప్రోత్సాహకాలు, పెట్టుబడుల వికేంద్రీకరణలకారణంగా మరింతగా ఆకర్షిస్తోందని, 15 స్వేచ్ఛా వాణిజ్యఒప్పందాలు జరిగాయని, ఆరు ప్రాధాన్యతా వాణిజ్య ఒప్పందాలు కూడా వివిధ దేశాలతో జరిగినట్లు వివరించారు.

యూరోపియన్ ఫ్రీట్రేడ్ అసోసియేషన్‌తో గత ఏడాది మార్చిలోనే ఒప్పందం జరిగిందన్నారు. వచ్చే 15 ఏళ్లలో పదిలక్షల మంది ఉపాధికల్పించడంతోపాటు యూరోపియన్ దేశాలనుంచి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. స్విస్, నార్వే, లీచెస్టీన్, ఐస్‌ల్యాండ్ వంటి దేశాలతో ఒప్పందాలు జరిగాయన్నారు. అలాగే ఎఫ్‌టిఎలు యూరోపియన్ యూనియన్‌తోపాటు పెరూ,చిలీ, న్యూజిలాండ్; ఓమన్ వంటి గల్ఫ్‌దేశాలతో కూడా జరిగాయని ఎగుమతుల ప్రోత్సాహక మండళ్లతోను, పరిశ్రమల సంఘాలతోను ప్రభుత్వాలతోను కూడా భారత్ సంప్రదింపుల కారణంగా పెట్టుబడులు పెరుగుతున్నట్లు మంత్రి వివరించారు.

## రెండోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే!

### అమ్మకాలతో ట్రేడర్లు బిజీ



**ముంబయి, డిసెంబరు** 2: స్టాక్ మార్కెట్లలో కీలక సూచీలు స్వల్పనష్టాల్లోనే ముగిసాయి. రెండోసారి వరుసగా సెన్సెక్స్,నిఫ్టీలు క్షీణించాయి. డాలరుతో రూపాయి ఆల్‌టైమ్ కనిష్టానికి చేరుకోవడం, విదేశ ఈపెట్టుబడులు విత్‌డ్రా వంటివి మార్కెట్లలో అనిశ్చితిని పెంచింది. అలాగే అమెరికాతో వాణిజ్య చర్చలు కూడా స్పష్టత రాకపోవడం కూడా ఒక కారణం కాగా ఐపివో కేలండర్‌తోపాటు ఆర్బీఐ మానిటరీ కమిటీ రేట్‌కట్‌లు వంటి వాటిపై ఇన్వెస్టర్లు ఆసక్తిచూపించారు. బిఎస్‌ఇ సెన్సెక్స్ 503.63 పాయింట్లు క్షీణించి 85,138.27 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 0.15శాతం క్షీణించి 143.55 పాయింట్లు పతనంతో 26,032.20 పాయింట్లవద్ద లావాదేవీలు నిలిపివేసింది. బిస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.19శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.05శాతం క్షీణించాయి. మార్కెట్లపరంగా బిఎస్‌ఇలో 1847 షేర్లు పెరిగితే 2400 షేర్లు దిగజారాయి. 210 కంపెనీల షేర్లుస్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 89.97వద్ద కొనసాగింది.

ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 0.44శాతం క్షీణించి రూ.1,26,750వద్ద స్థిరపడింది. బ్రెంట్ ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌వద్ద 15 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 63.02 డాలర్లుపలికింది. నిఫ్టీ బ్యాంక్‌సూచీ 0.68శాతం క్షీణించింది. ఐసిఐసిఐబ్యాంకు 1.17శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.07, యాక్సిస్ బ్యాంకు 1.05శాతం, ఎస్‌బిఐ 0.33శాతం క్షీణించాయి. మిని డైమండ్స్ ఇండియా 19.96శాతంపెరిగింది. ఆదాని పోర్టులు ఎస్‌ఇజెడ్‌లు 0.95శాతం క్షీణించాయి. హీరోమోటకార్ప్ కూడా 0.40శాతంపతనం అయితే ఎన్‌ఎండిసి 0.92శాతం పెరిగింది. ఫోర్స్ మోటార్స్‌కూడా 1.99శాతం, భారత్ డైనమిక్స్ 0.27శాతం చొప్పున క్షీణించాయి.

### ఇండిగో మాతృసంస్థకు

## జిఎస్టీ షాక్



**కోచ్చి, డిసెంబరు 2:** విమానసంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి) నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52కోట్ల జరిమానా విధించింది. కంపెనీ మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది.2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది. అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను నిపుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది. ఈవార్తల నేపథ్యంలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర రూ.95 (1.64%) మేర తగ్గింది. మరోవైపు ఇవాళ ఉదయం కువైట్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని ముంబైకి మళ్లించిన విషయం తెలిసిందే.



### పరారీలో ఉన్న ఆర్థికనేరగాళ్ల బకాయిలు

# రూ.58,082 కోట్లు

### పార్లమెంటులో డిప్యూటీ ఆర్థికమంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 2:** ప్రముఖ వ్యాపారవేత్తలు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ వంటి ఆర్థిక నేరగాళ్లు ప్రభుత్వ బ్యాంకులకు పెట్టిన టోపీ భారీ మొత్తంలోనే ఉంది. దేశం విడిచి పారిపోయిన మొత్తం 15 మంది ఆర్థిక నేరస్థులు ప్రభుత్వ బ్యాంకులకు ఏకంగా రూ.58,082 కోట్లు బకాయి పడినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ మొత్తం బకాయిల్లో అసలు మొత్తం రూ.25,645 కోట్లు కాగా, దానిపై వడ్డీ రూ.31,437 కోట్లకు చేరిందని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు ఈ నేరగాళ్ల ఆస్తుల నుంచి 33 శాతం అంటే రూ.19,187 కోట్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.38,895 కోట్లు రాబట్టాల్సి ఉందని చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులకు వీరు ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఈ జాబితాలో కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్ మాల్యా రూ.11,960 కోట్లతో మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే ఈ మొత్తం చెల్లించాల్సి ఉంది. ఆయన తర్వాత వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.6,799 కోట్లు బకాయి పడ్డారు. వీరితో పాటు సందేశారా గ్రూప్ కూడా రూ.900 కోట్ల నుంచి రూ.1300 కోట్ల వరకు అప్పులు తీసుకున్నట్లు తేలింది.



### యాపిల్ ఎఐ విభాగం సిఇఒగా

## అమర్ సుబ్రహ్మణ్య

**సియాటెల్, (యుఎస్), డిసెంబరు 2:** టెక్ దిగ్గజం యాపిల్ తమ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగంలో కీలక మార్పులు చేసింది. సంస్థ ఎఐ విభాగానికి అధిపతిగా భారత సంతతికి చెందిన అమర్ సుబ్రమణ్యను నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న జాన్ జియానాండ్రియా స్థానాన్ని ఆయన భర్తీ చేయనున్నారు. యాపిల్ ఫౌండేషన్ ఎఐ మోడల్స్, మెషీన్ లెర్నింగ్ రీసెర్చ్ కార్యకలాపాలను ఇకపై అమర్ పర్యవేక్షిస్తారు. ఎఐ రంగంలో అమర్ సుబ్రమణ్యకు అపార అనుభవం ఉంది. గతంలో ఆయన మైక్రోసాఫ్ట్‌లో ఎఐ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. అంతకుముందు సుమారు 16 ఏళ్ల పాటు గూగుల్‌లో సేవలందించారు. అక్కడ జెమిని అసిస్టెంట్ ఇంజనీరింగ్ విభాగానికి ఆయన నేతృత్వం వహించారు. ఇక, జాన్ జియానాండ్రియా వచ్చే ఏడాది తన పదవీవిరమణవరకు యాపిల్‌లో సలహాదారుగా కొనసాగుతారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో యాపిల్ ప్రస్తుతం వెనుకబడినట్లు టెక్ వర్గాలు భావిస్తున్నాయి. ఐఫోన్లకు ఎఐ ఫీచర్లను జోడించడంలో జాప్యం జరుగుతుండటమే దీనికి కారణం. మరోవైపు, యాపిల్ ప్రధాన ప్రత్యర్థి శాంసంగ్ ఇప్పటికే తన ఫోన్లలో అనేక ఎఐ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ క్రమంలో, యాపిల్ వాయిస్ అసిస్టెంట్ సిరికి ఎఐ మెరుగులు దిద్దే ప్రక్రియకూడా వచ్చేఏడాదికి వాయిదా పడింది. ఈ నేపథ్యంలోనే యాపిల్ ఈ కీలక నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది.

## భారత్ మార్కెట్‌లో వెనకబడిన 'టెస్లా'




**న్యూఢిల్లీ,డిసెంబరు 2:** ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, భారత మార్కెట్లో అంతగా ఆకర్షించలేదు. సెప్టెంబర్‌లో డెలివరీలు మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కేవలం 157 కార్లను మాత్రమే విక్రయించింది. ప్రభుత్వ వాహన్ పోర్టల్ గణాంకాల ప్రకారం నవంబర్ నెలలో కేవలం 48 కార్లను మాత్రమే విక్రయించి, పోటీదారుల కంటే వెనుకబడింది. భారత లగ్జరీ కార్ల మార్కెట్లో ఇప్పటికే పట్టు సాధించిన బీఎండబ్ల్యూ, నవంబర్‌లో ఏకంగా 267 ఎలక్ట్రిక్ కార్లను విక్రయించింది. ఈ గణాంకాలు టెస్లా ఎదుర్కొంటున్న తీవ్రమైన పోటీని స్పష్టం చేస్తున్నాయి. అమెరికాకు చెందిన ఈ సంస్థ, మోడల్ వై ఎలక్ట్రిక్ ఎస్‌యూవీతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఆరంభంలో భారీ అంచనాలు ఉన్నప్పటికీ, అమ్మకాల సంఖ్య ఆశించిన స్థాయిలో లేదు. అమ్మకాలు నెమ్మదిగా ఉన్నప్పటికీ టెస్లా తన విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేస్తోంది. గతవారం గురుగ్రామ్‌లోని ఆర్కిడ్ బిజినెస్ పార్క్‌లో మొట్టమొదటి ఆల్ ఇన్ వన్ టెస్లా సెంటర్‌ను ప్రారంభించింది.

ఇక్కడే రిటైల్, సర్వీస్, డెలివరీ, ఛార్జింగ్ సదుపాయాలను ఒకేచోట అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఉత్తర భారతంలో టెస్లా కమ్యూనిటీకి మద్దతుగా ఈ సెంటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా వినియోగదారుల్లో నమ్మకాన్ని పెంచి, ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కొత్త సెంటర్‌లో మోడల్ వై టెస్ట్ డ్రైవ్ చేయడంతో పాటు అత్యాధునిక ఇ4 సూపర్ ఛార్జర్లను, కంపెనీకి చెందిన హ్యూమనాయిడ్ రోబోట్ ఆప్టిమస్ జెన్ 2ను కూడా ప్రదర్శనకు ఉంచారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 3, డిసెంబర్ 2025



# సింహగిరిపై తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు



**సింహాచలం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

శ్రీ వరాహాలక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో పంచమ దివ్యప్రబంధకారులైన తిరుమంగై ఆళ్వార్ వారి తిరునక్షత్ర ఉత్సవాలు మూడవ రోజు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కన్నుల పండుగగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాలలో భాగంగా, ఉదయం శ్రీ గోవింద రాజ పెరుమాళ్ల వారిని దివ్యమైన అలంకరణలతో ఆస్థాన మండపంలో వేంయింప చేశారు. ఈ పవిత్ర ఘట్టానికి అనుగుణంగా, ఇతర ఆళ్వార్లను కూడా స్వామివారి సన్నిధిలో ప్రతిష్ఠించారు. ఉత్సవాలకు ముఖ్యమైన ఆకర్షణ శ్రీవారికి ఇష్టమైన నాలాయిర దివ్య ప్రబంధ పారాయణం. ఆలయ స్థానాచార్యులు 10వ పేజీలో

# విశాఖ వేదికగా ఫిబ్రవరిలో ఐఎఫ్ఆర్

**అంతర్జాతీయ అతిథులు విచ్చేయున్నందున విశాఖ మ్యూజియంను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**

విశాఖ వేదికగా ఘనంగా వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) కార్యక్రమం జరుగనున్నందున, విశాఖ మ్యూజియంను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్‌కు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ దేశాల అతిథులు, ప్రతినిధులు నగరంలో విహరించనున్నారని వివరించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో విశాఖ మ్యూజియం అంతటా కలియతిరిగి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో విశాఖ నగరంలో జరుగునున్న అంతర్జాతీయ వేదికగా ఐఎఫ్ఆర్ కార్యక్రమం జరుగనున్నదని, ఈ విషయమై ఎపెక్స్ కమిటీ కో-ఆర్డినేషన్ మీటింగ్‌లో నేవల్ అధికారులు పలు విషయాలను, అతిథులు 10వ పేజీలో

# 13 ఏళ్ల నిరీక్షణకు తెర..

**246 మంది రైతులకు 186 ఎకరాల భూమి అప్పగింత -అన్‌రాక్ కంపెనీలో నిర్వాసితులకే ఉద్యోగాలు ఇవ్వాలి : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

గత 13 ఏళ్లుగా రికార్డుల్లో చిక్కుకుపోయిన భూ సమస్యను పరిష్కరించి, మాకవరపాలెం మండలానికి చెందిన 246 మంది రైతులకు 186.14 ఎకరాల భూమిని తిరిగి అప్పగించినట్లు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2012లో ఏపీఐఐసీ కోసం సేకరించిన భూముల్లో రికార్డుల పరమైన లోపాలు తలెత్తాయని, దీంతో రైతులు తమ భూమి ఎక్కడుందో తెలియక, రుణాలు అందక, ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో సమగ్ర విచారణ జరిపించినట్లు తెలిపారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్ పాత రికార్డులన్నింటినీ పరిశీలించి, ఆ భూములను తిరిగి రైతులకు అప్పగిస్తూ (ఆర్.సి.నెం. 1219/2025/డి3) ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే ఆర్డీవో, ఎంఆర్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, రైతు భరోసా వంటి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్‌రాక్ అల్యూమినియం కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను స్పీకర్ వెల్లడించారు. కంపెనీ నిర్వహణలో భూములు కోల్పోయిన రైతులకు, స్థానికులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని షరతు విధించినట్లు చెప్పారు. నిర్వాసిత కాలనీలో రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులను వెంటనే పూర్తి చేయాలి. ఉద్యోగాల విషయంలో సిఫార్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోనని, అర్హులైన నిర్వాసితులకే న్యాయం జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ వివి రమణ, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు, మాకవరపాలెం తహసీల్దార్ వెంకటరమణ, మాకవరపాలెం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆర్‌వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లునాయుడు, రాచపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే

# సస్పెండ్ చేస్తా..

**సాగర్ నగర్-1 సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఘాటు హెచ్చరిక**



**విశాఖపట్నం డిసెంబర్ 2, ప్రభాతవార్త**

నిర్దేశించిన లక్ష్యాల మేరకు వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేయక తప్పదని సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సాగర్ నగర్-1, 2 వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం-1లో ప్రభుత్వ లక్ష్యాల మేరకు తగిన విధంగా 10వ పేజీలో

# వేడుకగా ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త :**

వన్ టౌన్ ఏరియా రాజప్ప నాయుడు వీధిలోగల గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన శ్రీ గీతా జయంతి ఉత్సవాలు వేడుకగా ముగిశాయి. ముందుగా ఆలయ అర్చకులు ఆదిత్య శర్మ విశ్వరూప సహిత శ్రీకృష్ణార్జున దివ్యమూర్తులను సుందరంగా అలంకరించి తదుపరి శ్రీకృష్ణ భగవానునికి అష్టోత్తరము, ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రామకృష్ణ వారి బృందం నిర్వహించిన భక్తి గీతాలాపన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీకృష్ణుడి పైన, శ్రీరాముని పైన, శ్రీ వెంకటేశ్వర స్వామి పైన భక్తి గీతాలను మధురంగా ఆలపించారు. తదుపరి కళాకారులను సంస్థ తరఫున ఘనంగా సత్కరించినాము. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, కోశాధికారి జివిఆర్ ప్రసాద్, జి లక్ష్మీనరసింహ, శ్రీ గీతా ప్రచార సమితి మహిళా సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన 10వ పేజీలో



## ఓల్డ్ గాజువాకని.. గోల్డ్ గాజువాకగా

# మార్చడమే నా లక్ష్యం

**ఏపీ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా**



**(ప్రభాతవార్త-గాజువాక)**

ఓల్డ్ గాజువాకని.. గోల్డ్ గాజువాకగా మార్చడమే నా లక్ష్యం అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక టీడీపీ క్యాంపు ఆఫీస్ లో జీవీఎంసీ అధికారులతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వున్న అన్ని ప్రధాన రహదారులు మరమ్మత్తులకు చేసిన శంకుస్థాపన పనులను వెంటనే ప్రారంభించాలని అన్నారు. రహదారుల విస్తరణలో భూములు కోల్పోయిన వారికి తక్షణమే టీడీఆర్ లను మంజూరు చేయాలనీ ఆదేశించారు. కూర్మన్నపాలెం దువ్వాడ ప్రధాన రహదారి పనులు, బీసీ రోడ్డు నుండి పెదగంట్యాడ సర్వీస్ రోడ్డు వరకు, గంగవరం ప్రధాన రహదారుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఏడాది క్రితం వంటిల్లు వద్ద శంకుస్థాపన చేసిన పనులు ఇప్పటికి పూర్తికాకపోవడం తో అసంతృప్తి వ్యక్తం చేశారు. శంకుస్థాపన చేసిన ప్రతీ పని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో గాజువాక జోనల్ కమీషనర్ శేషాద్రి, ఈఈ రాయల్ బాబు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకట రావు, డీ ఈ నారాయణ రావు, ఏఈ శివ, నియోజకవర్గం సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి (కలెక్టరేట్) డిసెంబర్ 2, ప్రభాతవార్త**

జిల్లాలో నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి, సేవలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని అనకాపల్లి జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. గత నెల నవంబర్ 8వ తేది న కలెక్టర్ వారి సమావేశ మందిరం లో జిల్లా రెడ్ క్రాస్ నూతన అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు జిల్లా రెవెన్యు అధికారి, జిల్లా రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుల సమక్షంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు అనంతరం జిల్లా రెడ్ క్రాస్ నూతన కమిటీ చైర్మన్‌గా జి.శేషుకుమార్, వైస్-చైర్మన్‌గా పప్పల సురేష్, కోశాధికారి పి.కృష్ణంరాజు, సభ్యులు గౌరిపతి, పి.రాజేశ్వర్ ప్రసాద్, 10వ పేజీలో

# అన్నవరం రైతుల సమస్యకు పరిష్కారం

**ఇంటికో ఉద్యోగం, 6 సెంట్ల నివేశన స్థలం: గంటా**




# అల్లూరి జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఛత్తీస్‌ఘడ్ మావోయిస్ట్

**మావోయిస్ట్‌లు జనజీవన స్రవంతిలోకి రావాలి.. లొంగిపోయిన మావోయిస్ట్‌లకు ప్రభుత్వ రాయితీలు సకాలంలో అందజేస్తాం :జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టీకరణ**




# అయ్యన్నపాత్రుడు అంటేనే అభివృద్ధి

**మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆరోపణలు అవాస్తవం**

**బలిఘట్టం ఆలయ భూములు సోలార్ ప్రాజెక్ట్ కోసమే.. అది లీజు మాత్రమే -ఏటా రూ. 9.30 లక్షల ఆదాయం వచ్చేలా ఒప్పందం : మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ధ్వజం**




# గీతంలో ఐఐసి ప్రాంతీయ సమావేశం




# 'కనకమ్మ' ఆలయంలో భక్తులకు కల్పించే ఏర్పాట్లు పరిశీలన



# 'గంటా'కు సినీప్రముఖుల విషెస్



# గీతంలో ఐఐసి ప్రాంతీయ సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్2, ప్రభాతవార్త

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని ఇన్నోవేషన్ సెల్ మరియు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) ఆధ్వర్యంలో ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి) ప్రాంతీయ సమావేశాన్ని మంగళ వారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్.హరేంధిరప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ యువతలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతంలో వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి)ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ సిఇఓ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్‌రెడ్డి, సిఇఓ సుధాకర్ పాటుకూచి, ఆరిజిబిహైవ్ విశాఖపట్నం సిఇఓ డాక్టర్ రవిశంకర్రావు, వాద్వాని ఫౌండేషన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్స్ డైరెక్టర్ దయాకర్ ఎస్.మూర్తి, విద్యామంత్రిత్వ శాఖ ఏఐసిటిఇ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ బుద్ధ, విద్యామంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్ ఏఐసిటిఇ ఇన్నోవేషన్ ఆఫీసర్ సెల్వరాణి సెల్వకుమార్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఉన్నత విద్యా సంస్థలో ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్కృతిని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఐఐసి పనిచేస్తుందని వారు తెలిపారు. అలాగే ఈ ప్రాంతీయ సమావేశంలో నూతన ఆవిష్కరణలపై చర్చా వేదికలు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు, స్టార్టప్ షోకేస్‌లు, ఆలోచనల సమర్పణలు, శిక్షణ సెషన్లు, యువ ఇన్నోవేటర్లు మరియు సంస్థాగత బృందాలకు మార్గదర్శనం చేసే పరిజ్ఞానం పంచుకునే కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇన్నోవేటర్లు, అధ్యాపకులు, ఎకోసిస్టమ్ ఎనేబ్లర్లు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు, స్టూడెంట్ అంబాసిడర్లు, ఐఐసి సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింహగిరిపై తిరుమంగై ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు

9వ పేజీ తరువాయి ..

నాలాయిర దివ్య ప్రబంధ అధ్యాపకులు శ్రీ గోవింద రాజ పెరుమాళ్ళ వారి సన్నిధిలో, ఆళ్వార్ ఎదురుగా ఈ దివ్య ప్రబంధాన్ని భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. శ్రీవారి సన్నిధిలో 3వ రోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల ద్వారా భక్తులు దివ్యప్రబంధాల ప్రాముఖ్యతను, తిరుమంగై ఆళ్వార్ భక్తి మార్గాన్ని ఆస్వాదించే అద్భుత అవకాశం కలుగుతుందని ఆలయ స్థానాచార్యులు డా.టి.పి రాజగోపాల్ తెలియజేశారు.

# 'కనకమ్మ' ఆలయంలో భక్తులకు ..

## ప్రసాదాల కౌంటర్, సామాన్య భక్తుల సదుపాయాలు, ఇతర అంశాలపై ఆరా -ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉత్సవ కమిటీకి పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మార్గశిర మాసోత్సవాలు సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో భక్తులకు కలిగే ఏర్పాట్లను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రజలు, భక్తులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవ కమిటీ, ఆలయ సిబ్బంది సహకారం తో అత్యంత వైభవోపేతంగా మొదటి గురువారం భక్తులకు దర్శనాలు కల్పించిన సంగతి తెలిసిందే. రానున్న రెండో గురువారం దృష్టిలో పెట్టుకుని పలు సదుపాయాలు కల్పనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్థానిక పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు. భక్తుల అధిక రద్దీ నేపద్యంలో స్థానిక సిబ్బంది సమన్వయంతో మరిన్ని ఏర్పాట్లు కల్పించే విధంగా చర్యలకు పలు సూచనలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి అమ్మవారి మార్గశిర మహోత్సవాలలో భక్తులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఆలయ ఈవో శోభారాణి, ఏఈఓ ఆనంద్ కుమార్, రాజేంద్ర, ఈఈ రమణ, సిఐ ప్రసాద్, బిజెపి, టీడీపీ, జనసేన నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# 'గంటా'కు సినీప్రముఖుల విషెస్

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను సోమవారం హైదరాబాద్ లో పలువురు సినీ ప్రముఖులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణంరాజు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సీనియర్ నటులు ఎం.మురళీమోహన్, సాయికుమార్, శ్రీకాంత్, అలీ, శివాజీరాజా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# విశాఖ వేదికగా ఫిబ్రవరిలో ఐఎఫ్ఆర్..

9వ పేజీ తరువాయి ..

సందర్శించవలసిన ప్రాంతాలను ప్రస్తావించారన్నారు. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుండి అధిక సంఖ్యలో నేవల్ అధికారులు, ప్రతినిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ముఖ్య అతిథులు విశాఖ నగ రంలో పలు ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. అందుకు జీవీఎంసీ నిర్వహిస్తున్న విశాఖ మ్యూజియంను అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, మ్యూజియంలో ఉన్న ప్రదర్శనలను అన్ని వివరాలతో క్రమ పద్ధతిలో ప్రదర్శనకు ఏర్పాటు చేయాలన్నారు. మ్యూజియంలో ప్రదర్శించిన అన్ని వస్తువుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రత పనులు చేపట్టాలని, అవసరమగు మరమ్మత్తులు, ల్యాండ్ స్కాపింగ్, గార్డెన్ అభివృద్ధి పనులు, పెయింటింగులు, లైటింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, అలాగే డ్రింకింగ్ వాటర్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి విశాఖ మ్యూజియంలో గల మేరీ టైం, హెరిటేజ్ మ్యూజియం లను అతిథులు, ప్రతినిధులను ఆకర్షించేలా అందంగా తీర్చిదిద్దాలని, త్వరితగతిన అవసరమగు పనులను పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీరు గంగాధర్, సహాయక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే..

9వ పేజీ తరువాయి ..

పురోగతి లేకపోవడాన్ని గమనించిన ఆయన అసంతృప్తి చెందారు. సిటిజన్ సర్వే, ఈ-కేవైసీ చేయటంలో బాగా వెనుకబడి ఉన్నారని, ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని నిలదీశారు. ఇంకా 400 మంది తాలూక ఈ-కేవైసీ పెండింగ్ ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన వారం రోజుల సమయం ఇచ్చారు. ఈ వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే అత్యంత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై అప్డేట్‌గా ఉండాలని, ఎప్పటి పనే అప్పుడే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి ఉన్నారు. అనంతరం అదే కాంపౌండ్‌లో ఉన్న యూపీహెచ్సీని సందర్శించిన కలెక్టర్ అక్కడి పరిస్థితులను గమనిం చారు. అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలువురు సామాన్య ప్రజలతో మాట్లాడారు. రోజువారీ ఓపీ, సిబ్బంది హాజరు, ఇతర వివరాలపై అక్కడ అధికారులను ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన రీతిలో మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు.

# కాంగ్రెస్ పూర్వ వైభవానికి సైనికుడులా కార్యకర్తలు కృషి చేయాలి

## -ఏఐసిసి పరిశీలకుడు సునీల్ కొండాజీ అహిరే పిలుపు



గాజువాక,డిసెంబర్ 02 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త కష్టించి పని చేయాలని ఏఐసీసీ పరిశీలకుడు సునీల్ కొండాజీ అహిరే పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియా మకం కోసం జిల్లా వ్యాప్త పర్యటనలో భాగంగా పశ్చిమ నియో జకవర్గ పరిధి శ్రీహరిపురం గల్లా ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సూచన మేరకు ఆయా జిల్లాలకు అధ్యక్షుల ఎంపిక చేపడుతున్నామని తెలి పారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకు వెళతామని చెప్పారు. పశ్చిమ కాంగ్రెస్ నేత అంగ భానోజీ నర్సింహ వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీసీసీ పరిశీలకులు మార్టిన్ లూథర్, అమర్ జహ బేగ్,జమ్ము ఆదినారాయణ, వేగి వెంకటేష్, గాదం మహేష్, హాసిని వర్మ,లక్కరాజు రామారావు, దాకారపు నూకరాజు, రజియా బేగం, సబ్బవరపు శ్రీనివాస్, ఎర్రయ్య, వెంకట రమణ పాల్గొన్నారు.

# కొవ్వాడ గ్రామంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ

పద్మనాభం, డిసెంబరు 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణకి వ్యతిరేకంగా మండలంలో కొవ్వాడ గ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. గ్రామంలో వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకి ప్రభుత్వ వైద్యం అందకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఎంపిటీసీ బి.రమణమ్మ,సర్పంచ్ మురళీరాజు, నాయకులు సన్యాసినాయుడు, సత్యన్నారాయణ, వెంకటరావు, పైల గోవింద్, పద్మనాభం, గాడు అప్పలరాజు, అముజూరి వెంకటరావు పాల్గొన్నారు.

# మహిళను సోషల్ మీడియా వేదికగా వేధించిన వ్యక్తి అరెస్ట్



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వేదికగా చేసుకొని మహిళను వేధించిన వ్యక్తిని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. వివరాల్లోకి వెళితే నగరానికి చెందిన ఒక మహిళకు ఇంస్టాగ్రామ్ ద్వారా ఓ వ్యక్తి పరిచయ మయ్యాడు. ఆమెను ప్రేమిస్తున్నానని, నీట్ సీట్ ఇప్పిస్తానని పరిచయం పెంచుకున్నాడు.సాధారణ ఫోటోలను సేకరించి, నీట్ సీట్ కావాలంటే రూ 30 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పాడు. దానికి ఆమె నిరాకరించింది..దీంతో తాను గతంలో సేకరించిన సాధారణ ఫోటోలను న్యూడ్‌గా మార్ఫ్ చేసి దొంగతనం చేసిన సెల్ ఫోన్‌లు సిమ్ కార్డులను ఉపయోగించి క్రియేట్ చేసిన వాట్సాప్ అకౌంట్స్ నుండి పిర్యాదికి పంపించి డబ్బు కోసం బెదిరింపు మెసేజెస్ చేశాడు. అవి చూసి భయానికి లోనైన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది..పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించి బాధితురాలికి ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం అయిన వ్యక్తి డబ్బు కోసం వేదింపులకు పాల్పడినట్లు, గుర్తించి సదరు వ్యక్తి గతంలో కూడా ఇలాంటి నేరానికి పాల్పడి నగరానికి చెందిన ఒక మహిళ వద్ద నుండి రూ.3.5 లక్షలు మోసగించినట్లు దర్యాప్తులో బయటపడటంతో, దర్యాప్తు ప్రక్రియలో ముద్దాయి గుంటూరు జిల్లా, చెందిన మదిన పతి నాగుల్ మీరాగా వ్యక్తిగా గుర్తించారు. అనంతరం గత నెల 29వ తేదీన అతడిని అరెస్ట్ చేసి, చట్టపరమైన ప్రక్రియలతో రిమాండ్‌కు తరలించారు.

# ఎల్‌యుబితో గీతం అవగాహన ఒప్పందం..చిన్న, మధ్యతరహ పరిశ్రమలకు సహకారం



విశాఖపట్నం, డిసెంబర్2, ప్రభాతవార్త

దేశంలోని చిన్న మధ్యతరహ పరిశ్రమలకు సహకరించడానికి లఘు ఉద్యోగ్ భారతి (ఎల్‌యుబి) సంస్థతో గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం మంగళవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు ఎల్‌యుబి ప్రతినిధులు ఓం ప్రకాష్‌గుప్తా, టి.యోగేష్ చంద్ర, ఎ.కృష్ణబాలాజి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. గీతం ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లా డుతూ గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వందకోట్ల రూపాయిల వ్యయంతో గీతం డీమ్డ విశ్వవిద్యాలయంలో మూర్తి ప్రయోగశాలలను ఏర్పాటు చేసి పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలను చేపడుతున్నామని వెల్లడిరచారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం ఆధ్వర్యంలో గీతం టెక్నాలజి ఎనేబిలింగ్ సెంటర్ ద్వారా పరిశోధనల ఫలితాలను పరిశ్రమలకు అందిస్తున్నామని తెలిపారు. లఘు ఉద్యోగ్ భారతి (ఎల్‌యుబి) జాతీయ కోఆర్డినేటర్ జయంతి గోయల మాట్లాడుతూ దేశంలోని 27 రాష్ట్రాలలోని 590 జిల్లాలలో గల 60 వేలకు పైగా చిన్న, మధ్యతరహ పరిశ్రమలు ఎల్‌యుబిలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశ ఆర్ధిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న చిన్న,మధ్యతరహ పరిశ్రమలలో పనిచేస్తున్న యువతకు నైపుణ్య శిక్షణ, విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనలను పారిశ్రామిక ఉత్పత్తులుగా మలుచుకునే నేర్పును అందించడానికి ఈ అవగాహన ఒప్పందం ఉపయోగపడగలదన్నారు. వంద రోజులలో వంద టెక్నాలజీలను విద్యాలయాల నుంచి పరిశ్రమలకు అందించాలనే లక్ష్యంతో ఇప్పటికే దేశంలోని ప్రముఖ ఐఐటిలు, గీతం వంటి విద్యాసంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. అనంతరం ఎల్‌యుబి ప్రతినిధి బృందం గీతంలోని వివిధ పరిశోధన కేంద్రాలను, ప్రయోగశాలలను సందర్శించారు.

# నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో పని చేయాలి..

9వ పేజీ తరువాయి ..

కె.వి.ఎస్. ప్రకాశరావుతో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు నూతనంగా ఎన్నికైన అనకాపల్లి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు సభ్యులు జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, అనకాపల్లి జిల్లా బ్రాంచ్ వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. సభ్యులు తమను పరిచయం చేసుకొని, రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు, జిల్లా స్థాయిలో అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజాసేవకు తమవంతు కృషిని సమర్పించుకుంటామని తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులను అభినందించి, రెడ్ క్రాస్ చేపట్టే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేయాలనే సంకల్పంతో సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి, అనకాపల్లి వారు పాల్గొన్నారు.

# అన్నవరం రైతుల సమస్యకు పరిష్కారం

విశాఖపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

భీమిలి మండలంలోని అన్నవరం భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతంలో మే ఫెయిర్, ఒబెరాయ్ వంటి ప్రముఖ హెూటల్స్.. రిసార్ట్స్.. కు ప్రభుత్వం భూములు కేటాయించిన విషయం విదితమే. 28 మంది రైతులు ఒకొక్కరు 50 సెంట్లు చొప్పున దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నారు. ఆతిథ్య రంగానికి ప్రభుత్వం భూములిచ్చిన సమయంలో రైతులు ఆందోళన చేశారు. అయితే భూ సాగుకు సంబంధించి ఎలాంటి అధికారిక రికార్డులు లేకపోవడంతో రైతులకు పరిహారం చెల్లింపు సాధ్యపడదని అధికారులు అప్పట్లో తేల్చి చెప్పారు. దీంతో తమకు న్యాయం చేయాలని రైతులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రైతులు ఎమ్మెల్యే గంటా ను మంగళవారం ఎం.వి.పి. కాలనీ లోని ఆయన నివాసంలో కలిశారు. రైతులు.. భీమిలి ఎమ్మార్వో పి.రామారావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, చిక్కాల విజయ్ బాబు లతో చర్చించిన తర్వాత ఒక్కో రైతుకు స్థానికంగా 6 సెంట్ల స్థలాన్ని, కుటుంబానికి ఒకరికి ఉద్యోగ అవకాశం ఇవ్వనున్నట్టు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ ప్రతిపాదనకు రైతులు సానుకూలంగా స్పందిస్తూ.. సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న గంటా కు కృతజ్ఞతలు తెలిపారు. కోర్టులో దాఖలు చేసిన కేసు విత్ డ్రా సహకరించడానికి రైతులు సుముఖత వ్యక్తం చేశారు.

# వేడుకగా ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు

9వ పేజీ తరువాయి ..

వారందరికి తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము వితరణ చేయడమైనది. మందిర ప్రాంగణం భక్తజనుల శ్రీకృష్ణనామంతో ప్రతిధ్వనించింది.

# అల్లూరి జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఛత్తీస్‌ఘడ్ మావోయిస్ట్

పాడేరు,డిసెంబర్2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎదుట నిషేదిత సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన మావోయిస్ట్ పార్టీ సభ్యుడు ముచ్చకీ నందా (21) స్వచ్ఛందంగా ఎస్పీ వద్ద మంగళవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్ లొంగిపోయిన మావోయిస్ట్ వివరాలను వెల్లడించారు. ఛత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా కెర్లపాల్ పోలీసు స్టేషన్ పరిధిలో గల గోగోండ మిస్సీపార గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ సభ్యుడు ముచ్చకీ నందా జన జీవన స్రవంతిలో కలవడానికి స్వచ్ఛందంగా వచ్చి లొంగిపోయాడన్నారు.. లొంగిపోయిన మావోయిస్ట్ ముచ్చకీ నందా 19 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు 2023 లో, సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన పోడియం భీమ అలియాస్ రోషన్, ఏసిఎం, సాల్వం జోగి అలియాస్ లక్కే ఏసిఏం కెర్లపాల్ ఏరియా కమిటీ, దర్భా డివిసి వారు ఇతని స్వగ్రామాన్ని సందర్శిస్తూ నందాను ఆకర్షిస్తూ బాలసంఘాటన పార్టీలో చేరేలా ప్రభావితం చేశారన్నారు. ఆ తర్వాత నందా గోగొండ పంచాయతీలో సిఎన్ఏం సభ్యుడిగా చేరి 2024 నవంబర్ నెలవరకు పనిచేశాడనీ ఎస్పీ తెలిపారు. 2024 డిసెంబర్ నెలలో మావోయిస్ట్ పార్టీ కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యులు ఉంటూ పార్టీ సభ్యునిగా నియమిస్తూ మాద్వి జైలాల్ డివిసిఎం ఆధ్వర్యంలో ఉన్న 26వ ప్లాటూను నందాను బదిలీ చేశారు. పశ్చిమ బస్తర్ నందు మావోయిస్టు పార్టీ వ్యవసాయ విభాగంలో పని చేశాడు. పశ్చిమ బస్తర్ నందు బీజాపూర్ జిల్లా, పిడియా ప్రాంతానికి సమీపంలో అటవీ ప్రాంతంలో 10 మంది సభ్యులతో పాటు ఏసిఏం భీమా ఆద్వర్యంలో ప్రాథమిక శిక్షణ పొందాడన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మావోయిస్ట్ ముచ్చకీ నందా కేరళపాల్ ఏసిలో 26వ ప్లాటూన్ లో పార్టీ మెంటర్ గా కొనసాగుతున్నాడనీ ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.

## మావోయిస్ట్ ముచ్చకీ నందా లొంగుబాటుకు ముఖ్య కారణాలు ..

ప్రస్తుతం, పశ్చిమ బస్తర్ ప్రాంతంలో కేడర్ల మానసిక ధైర్యం, పోలీసు కూంబింగ్ చర్యలు, నిరంతర నిర్బంధం వల్ల మావోయిస్ట్ లు గణనీయంగా తగ్గిపోయిందన్నారు. 2024 నుండి మావోల ప్రధాన కార్యకలాప ప్రాంతాలలో అనేక పోలీసు శిబిరాలు ఏర్పాటు మావోయిస్ట్ పార్టీ కార్యకలాపాలను తీవ్రమైన రీతిలో దెబ్బతీసిందన్నారు. భద్రతా బలగాల నిరంతర ఒత్తిడి, వ్యూహాత్మక ప్రాంతాల్లో పోలీసు శిబిరాల విస్తరణ కారణంగా, పలువురు మావోయిస్ట్ పార్టీ కమిటీ సభ్యులు లొంగిపోయారనీ దీని వల్ల ప్రజలలో మావోయిస్ట్ పార్టీ ప్రభావం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. 2024 తర్వాత పశ్చిమ బస్తర్ ప్రాంతంలో మావోయిస్ట్ పార్టీలో ఎవరు చేరలేదనీ, ఎందుకంటే సాయుధ పోరాటంపై ఏకాభిప్రాయం లేకపోవడం పార్టీ యొక్క సంస్థాపనా సామర్థ్యం, ఆకర్షణ తగ్గిపోవడాన్ని సూచిస్తుందనీ ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. అలాగే అనేక మంది మావోయిస్ట్ కేడర్లు పోలీసులకు లొంగిపోయా న్నారు, దీని వలన పార్టీ నిర్మాణం మరింత బలహీనపడిందన్నారు. మావోయిస్ట్‌ల్లో అంతర్గత విభేదాలు పెరిగాయన్నారు.

## ఎస్పీ అమిత్ బర్దర్ సూచన

యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలను, సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పడాలని మావోయిస్టులకు ఎస్పీ పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేసారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్ఛందంగా గాని, బంధు మిత్రుల ద్వారా గాని, తమ దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికా రులను గాని సంప్రదించాలని ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు. మావోయిస్ట్‌లు స్వచ్ఛందంగా లొంగిపోవటానికి మార్చి 31వ తేదీ వరకు అవకాశం ఉగాదని మావోయిస్ట్‌లు ఆయుధాలు వీధి జనజీవన స్రవంతిలో కలవాలని ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడు అంటేనే అభివృద్ధి

నర్సీపట్నం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

నర్సీపట్నం నియోజకవర్గంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మండిపడ్డారు. సోమవారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న వాస్తవ అభివృద్ధిని గమనించకుండా, లేనిపోని బురద చల్లడం గణేష్ మానుకోవాలని హితవు పలికారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గత ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని గవిరెడ్డి తెలిపారు. మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో అరకు కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారని, రూ. 1234 కోట్లతో భారీ యంత్రాల ప్రాజెక్టును, ఎంఎస్ఎంఈ పార్కును తీసుకువచ్చి పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు వస్తుంటే మాజీ ఎమ్మెల్యే అడుగడుగునా అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. బలిఘట్టం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి సంబంధించిన 30 ఎకరాల భూమిని ధారాదత్తం చేస్తున్నారంటూ గణేష్ చేసిన ఆరోపణలను గవిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అక్కడ సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు కోసం మెగా సంస్థకు భూమిని కేవలం 'లీజు'కు మాత్రమే ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ లీజు ద్వారా ఎకరాకు ఏడాదికి రూ. 31 వేలు చొప్పున, మొత్తం 30 ఎకరాలకు గాను రూ. 9.30 లక్షల ఆదాయం దేవాదాయ శాఖకు సమకూరుతుందని వెల్లడించారు. అంతేకాకుండా ప్రతి రెండేళ్లకు 2 శాతం లీజు మొత్తం పెరుగుతుందని తెలిపారు. గతంలో వైసిపి హయాంలో ఇదే భూములను గణేష్ తన అనుచరులకు 30ఎకరాలకు గాను కేవలం రూ. 12 వేల, రూ. 23 వేలకు నామమాత్రపు లీజుకు ఇప్పించారని గవిరెడ్డి విమర్శించారు. ఆ మొత్తాన్ని కూడా సక్రమంగా చెల్లించకుండా ఎగ్గొట్టారని, పైగా లీజు ముసుగులో గ్రావెల్ తవ్వేసుకుని లక్షల రూపాయలు వెనకేసుకున్నారని ఆరోపించారు. నర్సీపట్నం ప్రాంతంలో పుట్టని గణేష్ కు ఇక్కడి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, అయ్యన్నపాత్రుడు అంటేనే అభివృద్ధి అని ప్రజలు గమనించాలని కోరారు. ఈ సమావేశంలో నర్సీపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, టిడిపి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం మురళి కృష్ణ, మాజీ కౌన్సిలర్ పైల గోవింద్ పాల్గొన్నారు.



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చిత్ర పటానికి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. (ప్రభాతవార్త - విశాఖపట్నం)


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ZAREENA SYED W/O AKBAR PASHA SYED previously called ZAREENA SYEDA R/O D.NO.7-24-13/19, FNO. 504 SWA-GRUHA TOPAZ, KIRLAMPUDI, VIZAG now changed my name from ZAREENA SYEDA to ZAREENA SYED Henceforth I will be called as ZAREENA SYED for all purposes. (Ro.No.32702)

★ I, SHAMSHUN W/O MADEENA SHAIK previously called SHAIK SHAMSHUNNISHA R/O D.NO.2-37, CHINNAPALEM,STEEL PROJECT MAIN ROAD, PEDAGANTYADA, VIZAG now changed my name from SHAIK SHAMSHUNNISHA to SHAMSHUN Henceforth I will be called as SHAMSHUN for all purposes. (Ro.No.32705)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సిరిపురం జంక్షన్ బ్రాంచ్ (63649), 47-3-36, త్రిభువనం, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.
మొబైల్ నెం.8903041059, Email:sbi.63649@sbi.co.in

స్వాధీనతా ప్రకటన (Rule 6(2)) (చరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క నెం.3) ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సిరిపురం జంక్షన్ బ్రాంచ్ (63649), విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): 1.మెస్సర్స్ యామిని ఏజన్సీస్, ప్రొప్రయిటరిక్స్: శ్రీమతి పెద్దిరెడ్డి రాధమ్మ, డి.నెం.8-31/1, శ్రీ ముత్యమాంబ గుడి దగ్గర, తోటగరువు, ఆరిలోవ, చినగదిలి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040, 2.మెస్సర్స్ యామిని ఏజన్సీస్, ప్రొప్రయిటరిక్స్: శ్రీమతి పెద్దిరెడ్డి రాధమ్మ, ఫ్లాట్ నెం.54, ఎస్‌కెఆర్ భవన్, 80 అడుగుల రోడ్డు, విశాలాక్షినగర్, వెటర్నరీ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530043, 3.శ్రీమతి పెద్దిరెడ్డి రాధమ్మ, భర్త: పి.గోపి, డి.నెం.55-40-241, సింహాద్రిపురం, హెచ్‌బి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530022, 4.శ్రీమతి పెద్దిరెడ్డి రాధమ్మ, భర్త: పి.గోపి, డి.నెం.55-14-5/2, ఎపిఎస్ఇబి కాలనీ, హెచ్‌బి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530022.(ఖాతా నెంలు: CC A/c No.42129481754, CC (VSP ADB) A/c No.42381937751) వారు తేది.02.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,97,78,653/- (అక్షరాల ఒక కోటి తొంభై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది: 02.09.2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం భవిష్య వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.02-09-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఏదైనా చెల్లించినచో తీసివేయబడును).

ఋణగ్రహీత/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి రూలు 8 & 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.27-11-2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.02.09.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,97,78,653/- (అక్షరాల ఒక కోటి తొంభై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది: 02.09.2025 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సిరిపురం జంక్షన్ బ్రాంచ్ (63649), విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

చరాస్తి వివరములు

హైపాథికేటెడ్ ఆస్తి, స్టాక్‌లు, బుక్ డెట్స్, రాబడులు, వినియోగ దుకాణాల వివరములు:
అన్ని హైపాథికేటెడ్ ఆస్తులు అనగా మొత్తం వస్త్ర నిల్వలు, స్టాక్‌లతో సహా ప్రస్తుత ఆస్తులు, పుస్తకాలు డెట్స్, రిసీవబుల్స్, వినియోగ దుకాణాలు & విడిభాగాలు మరియు హైపాథికేటెడ్ మూవబుల్ ప్లాంట్ & మెషినరీ మొదలగునవి మరియు బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేయబడిన ఇతర చరాస్తులు. విశాలాక్షినగర్ మరియు తోటగరువులో ఉన్న అన్ని హైపాథికేటెడ్ నిల్వలు.

తేది : 27-11-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
SME సిరిపురం జంక్షన్ బ్రాంచ్, విశాఖపట్నం



ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक) | సీతమ్మపేట శాఖ
47-7-32, సూర్య గార్డెన్స్, 4వ లేన్, ద్వారకా నగర్, విశాఖపట్నం - 530016

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.20-12-2025న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, సీతమ్మపేట శాఖ, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.30-11-2025 నాటికి రూ.15,78,303/- (అక్షరాల పదిహేను లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.01.12.2025 నుండి తదుపరి జమకాదు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : 1. శ్రీ పాటి శ్రీనివాసరావు (దరఖాస్తుదారు), తండ్రి : పి. నాగేశ్వరరావు (దరఖాస్తుదారు), నివాస చిరునామా: డి.నెం.6-253/2, సాయి నగర్ కాలనీ, గోశాల దగ్గర, సింహాచలం, విశాఖపట్నం - 530028. 2. శ్రీమతి పాటి శైలజ (సహ-దరఖాస్తుదారు), భర్త : పాటి శ్రీనివాసరావు, నివాస చిరునామా: డి.నెం.6-253/2, సాయి నగర్ కాలనీ, గోశాల దగ్గర, సింహాచలం, విశాఖపట్నం - 530028. 3. శ్రీ కె. రవి కుమార్ (హామీదారు), తండ్రి : కె. శంకర్‌రావు, డి.నెం.14-381, ఫ్లాట్ నెం.7, బాలాజీ గార్డెన్, సింహాచలం, విశాఖపట్నం - 530029.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం జిల్లా, యలమంచిలి రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం పంచాయితీ & మండలం, సుప్పిటూరు గ్రామం, ఎస్.నెం.399/3, 398/1, 399/2 లోని 1571.15 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 1266.15 చ॥గ॥లు లేదా 1058.66 చ॥మీ॥ల మొత్తంలో 50 చ॥గ॥లు (41.80 చ॥మీ॥లు) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల లోటస్ ఆర్కేడ్-బి బ్లాక్ మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.106 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: అమ్మకందారులకు చెందిన భూమి, అప్రోచ్ రోడ్డు మరియు సుప్రజ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్, దక్షిణం : కె. అప్పారావు గారికి చెందిన ఎస్.నెం.399/3 లోని భూమి, పడమర : ఇప్పటి గోర్తి రోడ్డు, ఉత్తరం : ఎస్.నెం.399/2 పార్ట్ లోని సుప్రజ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.106కు హద్దులు: తూర్పు: ఓపెన్ డక్ట్, దక్షిణం : కామన్ కారిడార్, ఓపెన్ డక్ట్, పడమర : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్, ఉత్తరం : సెట్‌బ్యాక్ ఓపెన్ స్పేస్. | రూ. 24,46,000/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,44,600/- (అక్షరాల రెండు లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) | 20-12-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB3215925954 | | | | |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.19.12.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.baanknet.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయుటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 08291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.comను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 08291220220 నందు సంప్రదించండి. https://baanknet.com లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలు దారే భరించవలెను.

ప్రదేశం : సీతమ్మపేట
తేది : 01-12-2025

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

## టౌన్ ప్లానింగ్ నిబంధనలు అందరికీ నా.. కొందరికేనా..

### అధికారులకు కావలసిన వారికి ఒకలా.. లేకపోతే కఠిన చర్యలు.. వింత పోకడల మధ్య టౌన్ ప్లానింగ్ అధికారులు



ఎలమంచిలి, డిసెంబర్ 02, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉన్న ఉన్నది అనడానికి చాలా నిదర్శనాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలోనే అక్రమంగా నిర్మాణాలు చేపడు తున్నారంటూ ఒక నిర్మాణాన్ని తొలగించారు. అదే రాజకీయ పలుకుబడి ఉన్నవారికి టౌన్ ప్లానింగ్ అధికారులు అటుగా కనీసం చూడడానికి కూడా వెళ్లడం లేదు. గృహ నిర్మాణాలు చేపట్టేవారు వారికి నచ్చినట్లు నిర్మాణాలు చేస్తున్నారు. నిర్మాణాలు చేపట్టే ముందు టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి ప్లాన్ అనుమతులు పొందాలి. అనుమతులను పొందిన విధంగా నిర్మాణాలు చేపట్టాలి కానీ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ అలా నిర్మాణాలు చేపట్టడం లేదు. ప్లాన్ ఒకటి నిర్మాణాలు మరో విధంగా చేపడుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలోని ఒక టౌన్ ప్లానింగ్ సెక్రటరీ తమ విధులను నిర్వహిస్తున్నారు. కానీ వారు వచ్చామా వెళ్లేమా అన్న విధంగా వ్యవహరిస్తున్నారే తప్ప నూతనంగా గృహ నిర్మాణాలను చేపట్టే వారి దగ్గరికి వెళ్లి ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపడుతున్నారా లేదా అన్నది కనీసం చూడడానికి కూడా వీలు ఖాళీ ఉండటం లేదు. ఒకవేళ టౌన్ ప్లానింగ్ సెక్రటరీని సచివాలయంలో కలిసి విషయం చెబుదామని వెళ్ళగా అక్కడ వారు అందుబాటులో ఉండడం లేదు. ఫోన్లో సంప్రదించగా ఫీల్డ్ వర్క్‌లో ఉన్నామని ధీమాగా సమాధానం చెబుతున్నారు. మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ సెక్రటరీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## రెండవ రోజుకు చేరిన ఆమరణ నిరాహార దీక్ష..

### చెరువును కాపాడాలంటూ యువకులు ఆమరణ నిరాహార దీక్ష..

ఎలమంచిలి డిసెంబర్ 02 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ప్రభుత్వ చెరువును కాపాడాలంటూ ఆ గ్రామ యువకులు సోమవారం నుండి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. ఈ దీక్షకు మూడు గ్రామాల నుండి ప్రజలు మద్దతుగా దీక్షా శిబిరం వద్దకు చేరుకుంటున్నారు. యువకులతో పాటు మహిళలు విద్యార్థులు కూడా దీక్షకు సంఘీభావం తెలుపుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వ చెరువును కాపాడటమే తమ లక్ష్యం అంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన యువకులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

## యువకుల ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన పప్పల చలపతిరావు..



ఎలమంచిలి, డిసెంబర్ 02, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి సర్వేనెంబర్ 286లో చెరువు భూమిని నిషేధిత జాబితాలో చేర్చి అక్రమదారుల నుండి కాపాడాలన్న డిమాండ్ తో సోమవారం పెద్దపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆమరణ నిరాహారదీక్ష రెండో రోజు మంగళవారం కూడా కొనసాగడంతో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి యువకులకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యువకులు పప్పల చలపతిరావుతో సుమారు మూడు గ్రామాల ప్రజలు ముఖ్యంగా యువకులు ఈ చెరువు స్థలాన్ని క్రీడా స్థలంగా ఉపయోగించుకుంటున్నారని ఇక్కడే శిక్షణ పొంది పోటీలకు కూడా వెళ్తున్నారని తెలిపారు.

## డిప్యూటీ ఎంపిడిఓ కార్యదర్శి బాలదొరకు పదోన్నతి

మాకవరపాలెం డిసెంబర్ 2 ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ మాకవరపాలెం కార్యదర్శిగా పని చేస్తున్న సేవా బాలదొరకు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందారు. ఈమెరకు మండల పరిషత్ అదేశాలు అందినట్లు ఎంపిడివో చాయి-సుధ తెలియజేశారు.బాలదొర పదోన్నతిపై విజనగరం జిల్లా బాడంగి మండలానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి. మండలంలో పెద్ద పంచాయతీ లయిన తామరం,తో పాటు మేజర్ పంచాయతీ మాకవరపాలెం గ్రేడ్ -1 కార్యదర్శిగా పని చేస్తూ,విధి నిర్వహణలో ప్రజలు, అధికారం మన్ననలు పొందారు. గతంలో ఇంచార్జ్ మాకవరపాలెం మండల విస్తరణ అధికారిగా పనిచేసిన బాలదొర కొయ్యూరు మండలానికి ఈవో పిఆర్డీ గా కుడా ఇంచార్జ్ భాద్యతలు నిర్వహించారు. బాలదొరకు పదోన్నతి రావడం పట్ల మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అభినందనలు తెలియ జెస్తున్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం


### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం,డిసెంబర్ 2, ప్రభాతవార్త




విశాఖ డెవలప్‌మెంట్, ఫెసిలిటేషన్ ఆఫీస్, అనకాపల్లి జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో, మంగళవారం అనకాపల్లి జిల్లా చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనకాపల్లి జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు పాల్గొన్నారు. సాంప్రదాయ చేతివృత్తులవారు, చేతివృత్తులవారు, కార్మికులు, చిన్న వ్యాపారవేత్తల వ్యవస్థాపక సామర్థ్యాలు, ఆర్థిక అవగాహన, డిజిటల్ సంసిద్ధతను బలోపేతం చేయడంలో ఈ చొరవ కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు హాజరై మాట్లాడుతూ.. నైపుణ్యాభివృద్ధి జీవనోపాధి మెరుగుదల కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లిలోని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పి.కె.పి. ప్రసాద్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యనారాయణ, జిల్లా చిన్న అభివృద్ధి అధికారి గోవిందీ,పోస్టల్ శాఖ శృతి, కామన్ సర్వీసెస్ సెంటర్ జగదీష్, డీపీఎంయు సిహెచ్. శివ శంకర్, పిఎం విశ్వకర్మ అధ్యక్షుడు దిమిల్లి రాజేష్, అనకాపల్లి సిఐఓ కె.మదికుమార్, ఆర్క్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.ఎస్.ప్రసాద్ హాజరయ్యారు. లబ్దిదారులకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, సాంకేతిక సహాయాన్ని అందించ చడం ద్వారా వారి ఉనికి కార్యక్రమానికి గొప్ప విలువను చేకూర్చింది.ఈ కార్యక్రమాన్ని ఈ.ఎం ఎస్ ఎంఈ డీఎఫ్ఓ విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీను అప్పికొండ, యంగ్ ప్రొఫెషనల్ మేనేజర్ ప్రభాత్ సమన్వయం చేశారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ పథకాలు, ఆర్థిక అక్షరాస్యత, ప్రకటనలు మరియు ప్యాకేజింగ్ ప్రమోషన్, ఆర్థిక, డిజిటల్ హ్యాండ్స్-ఆన్ శిక్షణ, ఆర్డర్ డెలివరీ మరియు ఇన్వెంటరీ నిర్వహణపై నిపుణుల నేతృత్వంలోని సెషన్స్ జరిగాయి. ఈ సెషన్లు వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ మద్దతు విధానాలను యాక్సెస్ చేయడంపై ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించాయి.అదనంగా, క్యూ ఆర్ కోడ్ జనరేషన్, ఉద్యమం రిజిస్ట్రేషన్ పోర్టల్ నమోదు, ఉద్యమం అసిస్ట్ ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌బోర్డింగ్ కోసం లబ్దిదారులకు ప్రత్యక్ష మద్దతు లభించింది. దీని సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న లబ్దిదారులకు ప్రత్యేక మార్గదర్శకత్వం హ్యాండ్‌హోల్డింగ్ సహాయం కూడా అందించారు. ఈ విధానాలను బాగా అర్థం చేసుకోవడానికి, కార్యాచరణ సవాళ్లను పరిష్కరించడానికి వీలు కల్పిస్తుంది.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నర్సీపట్నం,డిసెంబర్ 02,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మన స్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, అలివేలు మంగ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బార్ ఇస్తామని నగదు వసూలు చేశారు..

### ఇప్పుడు సంబంధం లేదంటున్నారు...

ఎలమంచిలి, డిసెంబర్ 02, ప్రభాతవార

ఎలమంచిలి పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వం రెండు బార్లకు అనుమతులను మంజూరు చేయడంతో ఒక బార్ మద్యం వ్యాపారస్తులు ఎవరు దరఖాస్తు చేయకపోవడంతో ఎక్సైంజ్ అధికారులు ప్రైవేటు వ్యక్తులు పేరుతో దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు కోసం ఒక్కొక్క మద్యం షాప్ నుండి 1.25 లక్షల రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు పై అధికారులకు స్థానిక బార్ సంబంధించిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు. గతంలో బార్ ఇస్తామని నమ్మబలికి మా దగ్గర నుండి డబ్బులు వసూలు చేశారంటూ మద్యం దుకా ణానికి సంబంధించిన వ్యక్తులు కర్రీ మహాలక్ష్మి నాయుడు, కిరణ్ కుమార్, బోద్ధపు రాజకుమార్, లాలం శేఖర్‌లపై అధికారులకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. స్థానిక మహిళా సిఐ జిల్లా స్థాయి అధికారి ఒకరు ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపించారని ఇప్పుడు తమకు సంబంధం లేదంటున్నారంటూ ఈ వ్యక్తులు వాపో యారు. పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని ఫిర్యాదుదారులకు తెలిపారు. దీనిపై మంగళవారం గతంలో ఎలమంచిలి ఎక్సైజ్ సీఐగా పనిచేసిన మహిళ సిఐ మద్యం షాపుల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న వారితో ఎవరు ఎటువంటి నగదు ఇవ్వలేదంటూ బలవంతంగా సంతకాలు సేకరిస్తున్నట్లు ఫిర్యాదుదారులు వాపోతున్నారు.

## బిల్డింగ్ పీనలైజేషన్ పై సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు...



ఎలమంచిలి ,డిసెంబర్ 02, ప్రభాతవార్త:

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం బిల్డింగ్ పేనలైజేషన్ స్కీం 2025పై టౌన్ ప్లానింగ్ అధికారులు, కూటమి నాయకులు వార్డ్ ఇన్చార్జిలతో కమిషనర్ ప్రసాద్ రాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ 1985 నుండి 2025 8 మధ్యలో నిర్మించిన అక్రమ కట్టడాలు అనుమతి పొందని ప్లాన్లకు విరుద్ధంగా నిర్మించిన కట్టడంలను తగిన అపరాధ రుసుము చెల్లించి క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని దీని ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో గల అక్రమ కట్టడాలు అనుమతి పొందిన ప్లాన్లకు విరుద్ధంగా నిర్మించిన కట్టడం లను వెంటనే బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం ద్వారా మార్చి 2026 లోపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . దీనిపై నాయకులకు వార్డు ఇన్చార్జిలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రమబద్ధీకరణ వలన దరఖాస్తు చేసుకున్న వారు భవనం నాకు చట్టబద్ధత కలిగిస్తారని భవిష్యత్తులో లీగల్ సమస్యల నుండి రక్షణ ఉంటుందని ఇంటి పన్నుపై ఉన్న దీర్ఘకాలిక అనధికారిక రుసుము నుండి విముక్తి పొందుతారని అనధికారికి నిర్మాణాలపై విధించిన దండన కూల్చివేత కేసులు మొదలైన వాటి నుండి రక్షణ పొందుతారని, ప్లాన్ అప్రూవల్ పొందు సమయంలో నగరపాలక సంస్థ మార్జిన్ గేజ్ చేసి స్థలాలను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కూటమి నాయకులు దాడి రమేష్ ,కరెడ్ల మల్లికార్జునరావు, టౌన్ ప్లానింగ్ అధికారి, సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## గాంధీ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

చోడవరం, డిసెంబరు 2, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో" గాంధీ గ్రామ పంచాయతీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం "మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల రెండు నుంచి 8వ తేదీ వరకు దత్తత గ్రామంలో ఈ శిబిరం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ,సర్పంచ్ గాడి అప్పారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు నిర్వహించి చాలా ఏళ్ళు అయ్యిందన్నారు. ఇలాంటి క్యాంపులు వల్ల విద్యార్థుల్లో జాతీయతాభావము సేవా గుణము,మానవతా దృక్పథం అలవర్చుకుని వ్యక్తిత్వ వికాసంతో బయటికి వెళ్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథి సర్పంచ్ గాడి అప్పారావు మాట్లాడుతూ మా గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభదాయక మని, అలాగే ప్రజలకు న్యూట్రిషన్, పచ్చదనము పరిశుభ్రత,మొదలు విషయాల గురించి తెలియజేయవల సిందిగా కోరారు. ముఖ్య అతిథి రిటైర్డ్ పాలిటిక్స్ లెక్చరర్ ఎన్ దేముడు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని శ్రీకృష్ణుడు బోధించిన గీతా సారాన్ని మనిషి ఎడల మానవతా దృక్పధాన్ని ప్రదర్శించాలని విద్యార్థుల కు బోధించారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి సత్యవతి,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి ,డి మాల్యాద్రి,బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన ఎలమంచిలి క్రీడాకారులు

ఎలమంచిలి, డిసెంబర్ 02, ప్రభాతవార్త



షీల్డ్ ఫోర్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో అగనంపూడి లోని ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ ఎలమంచిలి ఇన్స్పెక్టర్ సెన్సీ నక్క వెంకటరమణ శిష్యుడు కసింకోట శ్రీను ఆధ్వర్యంలో ఎలమంచిలి నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్, 20 బ్రౌన్జ్ పథకాలు సాధించారు. వెంకటరమణ బృందాన్ని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు. 10 సంవత్సరాల కాటా విభాగంలో బంగారు పతకం సాధించిన పి కుషాలని, 9 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించిన చంద్రిక, 13 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించిన ఎస్కె అఫ్రీన్ బానులను అభినందించారు.

## కూటమి నాయకుల మధ్య విభేదాలు..

### కొత్తలి గ్రామంలో జనసేన టిడిపి మధ్య ఘర్షణ,..

ఎలమంచిలి, డిసెంబర్ 02 ,ప్రభాతవార్త

మండలంలోని కొత్తది గ్రామంలో జనసేన తెలుగుదేశం పార్టీ చెందిన కార్యకర్తలు ఒకరు ఒకరు ఘర్షణ పడే స్థితికి వచ్చింది. ఇన్చార్జి ఎంపీపీగా రాజాన శేషు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాజాన శేషు వర్గమైన జనసేన కార్యకర్తలు సోమవారం ఉదయం ర్యాలీ నిర్వహించడంతో, కొత్తలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఒక పార్టీ నుంచి వచ్చి కూటమిలో పదవులు పొందడం ఏమిటి అంటూ ప్రశ్నించారు దీంతో ఒకరు మీద ఒకరు ఘర్షణకు దిగారు. రాత్రి సమయంలో రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా మంగళవారం ఉదయం ఇరువర్గాల వారిని పిలిపించి పోలీసులు మాట్లాడారు.

## మత్స్యకారుల పక్షాన కూటమి ప్రభుత్వం: "కొప్పిశెట్టి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మత్స్యకారుల పక్షాన కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వారి సంక్షేమానికి అనేకమైన పథకాలను తీసుకొచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని, అందులో భాగమే ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం అని పాయకరావుపేట నియోజక వర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా రాష్ట్రస్థాయి మత్స్యశాఖ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో జిల్లా మత్స్యశాఖ అధికారి, నక్కపల్లి మండల ప్రత్యేక అధికారి విజయ నేతృత్వంలో మంగళవారం నియోజక వర్గంలోని పాయకరావుపేట, నక్కపల్లి మండలాలకు చెందిన 15 మంది మత్స్యకారులకు 40 శాతం రాయితీపై మంజూరైన మోటార్ ఇంజన్లను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో అర్హులేని మత్స్యకారులకు అందజేశారు. నక్కపల్లి క్యాంప్ కార్యాల యంలో పార్టీ నాయకుల తోపాటు మత్స్యకార నాయకులు వెంకటేష్ ప్రసాద్ విజయ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ ఇచ్చే పారితోషకం 20 వేల రూపాయలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర నాయకులు దేనని అన్నారు. మత్స్యకారులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో వారి కోసం ప్రత్యేకమైన పథకాలను తీసుకొచ్చి ఆర్థికంగా ముందుకు నడిపించాలని ఉద్దేశంతో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. మత్స్యకార గ్రామాలతో పాటు వారికి అన్ని విధాల ఆదుకునేం దుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వేట సమయంలో ప్రమాదవశాత్తు ఎటువంటి సంఘటనలు ఎదురైన ఆ కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని చెప్పారు. పాయకరావు పేట నియోజకవర్గంలో మత్స్యకారులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రానున్న కాలంలో అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, నాటక అకాడమీ డైరెక్టర్ విలియం కేరి, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు వరహాలు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, యస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు అమలంకంటి అబద్ధం, మత్స్యకార నాయకులు గోసల శ్రీకాంత్, వంకా రమణ, రమకుమారి, నానేపల్లి రాఘవులు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, మండల మత్స్యశాఖ అధికారి సృతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పథకం ద్వారా లబ్ధి పొందిన మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసిన రాష్ట్ర హెూంమంత్రి "అనిత"

నక్కపల్లి, ప్రభాతవార్త



కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో తుఫాన్ కార ణంగా జరిగిన నష్టంపై నివేదికను సమర్పించారు. ఆ సమర్పించిన సమయంలో కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ లతోపాటు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత కూడా ఉన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుని కలిసిన "బోడపాటి"



నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా శివ దత్ పలు విషయాలు స్పీకర్‌తో మాట్లాడారు.

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

గాజువాక,డిసెంబర్ 02,ప్రభాతవార్త



జీవీఎంసీ 66 వ వార్డులో అజిమబాద్ నుండి ఇందిరా కాలనీ వెళ్లే బ్రిడ్జి నిర్మాణ పనులను వార్డ్ టీడీపీ ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సుమారు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నా యన్నారు. అభివృద్ధి,సంక్షేమం కూటమిప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి, మోతి అన్వర్ మౌలాలి, అర్షద్ నబీ అన్సర్ వల్లి ,మున్వర్ అక్బర్ ,స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి..



### అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా

పాయకరావుపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అనకాపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తూహిన్ సిన్హా సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయన నర్సీపట్నం డిఎస్పి పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్టేషన్ రికార్డులను పరిశీలించారు.ఇందులో భాగంగా ఎస్పీ తూహిన్ సిన్హా స్టేషన్ పరిసరాలు, కేసు రికార్డులు, ప్రజా సంబంధాలు సిబ్బంది విధి నిర్వహణ తదితర కీలక అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన నేరాల సంఖ్య,జనరల్ డైరీ నిర్వహణ విధానం (దినచర్య నమోదు పుస్తకం)పాత కేసుల వివరాలతో పాటు ఫిర్యాదుదారులకిచ్చే రసీదుల జారీ విధి విధానాలు,ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నిర్వహణ తీరుతెన్నులు సహా స్టేషన్లో పోలీస్ సిబ్బంది ఏయే షిఫ్ట్ ల్లో ఏఏ విధులు నిర్వహిస్తున్నారనే దానిమీద స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అప్పన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా స్టేషన్ డ్యూటీ రోస్టర్, పెట్రోలింగ్ పాయింట్లు, బీట్ పుస్తక నిర్వహణ రాత్రివేళ గస్తీ వంటి అంశాలను సమీక్షించిన మీదట ప్రతి ఒక్క సిబ్బంది తమ బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీసింగ్ వ్యవస్థ ప్రతిష్టను మరింత ఇనుమడిచేలా వ్యవహరించాలని సూచించారు. అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించేలా మరింత బాధ్యతగా సమయ పాలనను మెరుగుపరచాలని ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశించారు.అలాగే పోలీస్ సిబ్బంది 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలి తప్పిస్తే వేరే ప్రాంతాల నుండి రాకపోకలు సాగించరాదని సూచించారు.సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.జాతీయ రహదారి తదితర ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది రాత్రి వేళ గస్తీ సమయంలో విధిగా రేడియం జాకెట్లు సహా హెల్మెట్లు ధరించాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సిఐ అప్పన్నను ఆదేశించారు.జాతీయ రహదారిపై ట్రాఫిక్ క్రమ బద్ధీకరణతో పాటు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి మీద ప్రమాదాల ప్రదేశాలను గుర్తించాలని సూచించారు.ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా రహదారి భద్రత చర్యలకు సంబంధించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఏఎస్ఐలు గోవిందరావు, నాయుడు బాబు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే విజేతలకు అభినందనలు



గాజువాక,డిసెంబర్ 02,ప్రభాతవార్త :

అమరావతి పార్కులో యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు శరత్ ఆధ్వర్యంలో కరాటే క్రీడాకారుల అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబరు నెల 28 నుండి 30వ తేదీ వరకు గాజువాక ఆర్.జి.ఐ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ ,సర్టిఫికేట్లు ,టీషర్ట్ లు అందజేసి అభినందించామని తెలిపారు. క్రీడా కోటాలో ఉన్నత విద్యలలో గవర్నమెంటు ఉద్యోగాలలో చేరడానికి అవకాశం ఉంటుందని అన్నారు. గత పదిహేను సంవత్సరాలుగా పలువురు క్రీడాకారులకు జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించిన సీనియర్ కోచ్ శరత్ కుమార్ ని అభినందించారు. కార్యక్రమంలో అమరావతి పార్కు అధ్యక్షులు వెంకటరావు, సీనియర్ కోచ్లు శ్రీహరి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఉదయం పోషకాహారం"

గాజువాక,డిసెంబర్ 02,ప్రభాతవార్త:



అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గంలోని 68వ వార్డు పాఠశాలల్లో "ఉదయం పోషకాహార కార్యక్రమం" మంగళవారం ప్రారంభించారు. పాఠశాలకు అల్పాహారం చేయకుండా వచ్చే విద్యార్థుల ఆరోగ్యం, శారీరక శక్తి, చదువుపై దృష్టి పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రయోగాత్మకంగా ఈ సేవను వారంలో మూడు రోజులు మంగళవారం, గురువారం, శనివారం నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు చిరుధాన్యాలతో తయారైన ఆహారాన్ని అందించనున్నామని, దాతల సహకారంతో ఈ కార్యక్రమం నవంబర్ 2025 నుండి మార్చ్ 2026 వరకు అమలు కానుందని తెలిపారు. కార్యక్రమ ఫలితాలను పరిశీలించిన అనంతరం మరిన్ని రోజులు విస్తరిస్తామని అన్నారు. ముఖ్య అతిధులుగా జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గూడివాడ అనుష,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గూడివాడ లతీష్ లు పాల్గొని నిర్వాహకులు పై అభినందనల వర్షం కురిపించారు. మింది అక్కిరెడ్డిపాలెం జడ్పీ హై స్కూల్‌లలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జింక్ శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణబాబు



గాజువాక,డిసెంబర్ 2,ప్రభాతవార్త :

ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు గాజువాక ఆర్ టి సి డిపో వద్ద నున్న జింక్ ఆలయంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయంలో జరిగిన ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ వ్రతం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తోలుత ఆలయ ఇ ఓ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గణబాబుకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో జింక్ ఆంజనేయ స్వామి ఆలయ మాజీ ట్రాస్టి కాకిపోలిరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జోజి బాబు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్ -3లో ఈ నెల 9న బహిరంగ వేలం

విశాఖపట్నం, డిసెంబరు 2, ప్రభాతవార్త:



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలో ఖాళీగా వున్న షాపు రూములు, కమ్యూనిటీ హాల్‌లకు డిసెంబరు 09న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. 3వ జోన్ పరిధిలో గల యం.వి.పి కాలనీ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.10,11,12,13,14,15,16 లకు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.08 , 09 లకు, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.06 నకు మరియు బి.టి.ఆర్ కాలనీ, రెల్లివీధి లో గల కమ్యూనిటీ హాల్ లకు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చుటకు ఈ నెల 9న ఉదయం 11 గంటలకు జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయంలోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### ఏరోడ్ సేఫ్టీ మీటింగులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబరు 2, ప్రభాతవార్త:



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హైవేలో జీబ్రా క్రాసింగ్ వద్ద సోలార్ బ్యాంకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయం త్రం కలెక్టర్ సమావేశ మందిరంలో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో కలసి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం విశాఖ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రుల వివరాలను, వారికి ప్రభుత్వం తరపున అందజేసిన వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గుర్తు తెలియని వాహనాల ద్వారా ప్రమాదానికి గురైన బాధితులకు అందుతున్న పరిహారం గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యల గూర్చి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మేజర్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పాఠశాల, కళాశాలల పరిసర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. రోడ్ల పై జీబ్రా మార్కింగ్, రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట బస్ షెల్టర్ల ఏర్పాటుతో పాటు భారీ వాహనాలు నిలిపేందుకు ట్రక్-బేలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురి కాకుండా ప్రజలు వినియోగించుకునేలా పోలీస్, జీవీఎంసీ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాల న్నారు. ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన చోట సిసి కెమోరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల వల్ల రోడ్లపై వాహనదారులకు లైటింగ్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలీస్ కమిషనర్ పలు అంశాలపై సూచనలు చేశారు. జిల్లా రవాణా అధికారి ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ గత సమావేశంలో చర్చించిన అంశాలను చేపట్టిన పురోగతిని సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

vsp - 11_vsp - 11.qxd 12/3/2025 12:45 AM Page 1






# రహదారి దుస్థితిని కలెక్టర్ పరిశీలన అనంతగిరిలో పాఠశాల తనిఖీ..

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

అడ్డతీగల నుండి రాజవొమ్మంగి మండలం అనంతగిరి, మొల్లి మెట్ల గ్రామం మీదుగా రాజవొమ్మంగి వరకూ 41 కి. మీ బి. టి. రహదారి దుస్థితిని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మంగళ వారం పరిశీలించారు. అడ్డతీగల మండలం రేగులపాడు, రేగడివీధి గ్రామాల్లో ఒక్కో ప్రాంతంలో రూ. 60 లక్షలు వ్యయంతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్మించిన బహుళ ప్రయోజన భవనాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అనంత గిరి గ్రామంలో కలెక్టర్ కు గ్రామస్తులు పూలతో స్వాగతం పలికారు. ఎస్టీ వాల్మీకి కులధ్రువపత్రాలు మంజూరు చేయక ప్రభు త్వ పథకం లో ఇల్లు, సంక్షేమ పథకాలను కోల్పోతున్నామని పెద్దలు పురుషోత్తం, రాజు, సూర్యరావు, గ్రామస్తులు కలెక్టర్ కు సమస్యను వివరించారు. ఆనంతగిరి గ్రామ జి. పి. ఎస్ పాఠశాలను సందర్శించి విద్యా సామర్థంను పరిశీలించారు. బోధన పద్ధతిని ఉపాధ్యాయులు రజని,



లలిత తెలిపారు. మొల్లిమెట్ల గ్రామం మీదుగా రాజవొమ్మంగి మండల కేంద్రానికి కలెక్టర్ చేరుకోవడం జరిగింది. అనంతగిరి నుండి మొల్లిమెట్ల మీదుగా రాజవొమ్మంగి వరకూ 11 కి.మీ బి.టి. రహ



దారి అనంతగిరి సమీపంలో మదేరు వాగుపై వంతెన నిర్మించి రహదారి పూర్తికి రూ 12కోట్లు అంచనా వ్యయంగా వేయడం జరిగిందని ఇఇ శ్రీనివాసరావు, డి.ఇ గౌతమి కలెక్టర్‌కు వివరించారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించిన విదేశీ పర్యాటకులు భారతీయ సంస్కృతి వెలకట్టలేనిది

**అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంగళవారం విదేశీ పర్యాటకుల జంట సందర్శించారు. అమెరికా దేశానికి చెందిన క్రిస్టోఫర్, ఇన్సూక్ రోషర్ దంపతులు భారతదేశంలోని సంస్క ృతి, విద్య అంశాలను పరిశోధనలో భాగంగా అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ను, కళాశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులతో ముచ్చటిస్తూ ఎవరికైనా విదేశాలలో విద్యా భ్యాసం చేయటానికి ఇష్టపడినట్లైతే తమ వంతు సహాయం చేస్తామని తెలియజేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు అనేక అంశాలను గూర్చి దిశా నిర్దేశం చేశారు. విద్య అన్నిటికీ మూలమని, విద్య ద్వారానే సమాజాన్ని అభివృద్ధి చేయగలమని విద్యార్థులకు తెలియజేశారు. కాగా కళాశా లను సందర్శించిన విదేశీ పర్యాటక జంటను కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రూ.2లక్షల88వేల పెన్షన్ సొమ్ముతో సచివాలయ ఉద్యోగి అదృశ్యం?

**- ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్న ఎంపీడీవో ప్రసాద్‌రావు**

**కొయ్యూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త**



వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇవ్వాల్సిన పెన్షన్ సొమ్ముతో సచివాలయ ఉద్యోగి అదృశ్యమైన సంఘటనిది. వివరాలు ఎలా ఉన్నాయి. ఈ నెల సామాజిక పెన్షన్దారులకు ఇవ్వాల్సిన రూ.2 లక్షల88 వేల పెన్షన్ సొమ్ముతో మండలంలోని ఎమ్. మాకవరం గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ చైతన్య ఈ నెల 1 నుండి అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ సొమ్మును సచివాలయ పరిధిలోని చింతలపూడి పంచాయితీ లబ్ధిదారులకు అందించాల్సి ఉంది. అయితే ఈ నెల 2న కూడా వెల్ఫేర్ అసిస్టెంట్ చైతన్య కనిపించకపోవడంతో, గుర్తించిన సచివాలయ కార్యదర్శి శివశంకర్, చింతలపూడి పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ ఇరువురు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు ను వివరణ కోరగా, పెన్షన్ సొమ్ముతో వెల్ఫేర్ అసిస్టెంట్ చైతన్య అదృశ్యమవడం వాస్తవమేనని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పాటు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా తమకు అందాల్సిన పెన్షన్ సొమ్ము అందక, పెన్షన్ దారులు ఆందోళనతో ఎదురుచూస్తున్నారు.

## 40 మంది విద్యార్థులు.. ఒక్కరే ఉపాధ్యాయుడు.!

**- బూదరాళ్ల ఎంపీపీఎస్ దుస్థితి పట్టించుకోని అధికారులు**

**కొయ్యూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, బూదరాళ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు, ప్రస్తుతం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, అందులో ఒకరైన గోకిరి రామకృష్ణ మూడు నెలల క్రితం మృతి చెందారు. అప్పటినుంచి హెచ్ఎం అంధ్ర గణేష్ బాబు మాత్రమే ఉపాధ్యాయుడుగా ఉన్నారు. పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విద్యాబోధన అందించడం కష్టతరమవుతుందని, మరొక ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై నియమించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, స్పందన లేదని సర్పంచ్ తనయుడు, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా మరొక ఉపాధ్యాయుని పాఠశాలకు డిప్యూటేషన్ పై నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నెల్లూరు గంజాయి మాఫియాను అరెస్టు చేయాలని నిరసన

**అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**




నెల్లూరు నగరంలో హత్యకు పాల్పడిన గంజాయి మాఫియాలను వెంటనే అరెస్టు చేయాలని మంగళవారం అరకులోయ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం జరిగింది. నెల్లూరు సిపిఎం పార్టీ యువ నాయకుడు కె పెంచలయ్య మృతి కి కొవ్వొత్తిల తో శ్రద్ధాంజలి ఘటిస్తూ గంజాయి మాఫియాలకు వ్యతిరేకంగా నిరసన చేసారు. ఈ నిరసనలో భాగంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ కళాకారుడు సిపిఎం పార్టీ యువ నాయకుడు కె .పెంచలయ్య నెల్లూరు జిల్లాలో డ్రగ్స్, గంజాయి అరికట్టాలని పాటల రూపంలో సభలు సమావేశాలు పెట్టి, గంజాయి వలన వచ్చే నష్టాలను వివరించేవారని, గంజాయి అరికట్టాలని ఎంతో దృఢ సంకల్పంతో పనిచేసేవారన్నారు. అయితే నెల్లూరు జిల్లా లో ఉన్న గంజాయి మాఫియాలకు ఈ ప్రచారం నచ్చలేదని, దీంతో కుటుంబ సభ్యులతో స్కూటీ మీద ప్రయాణం చేస్తున్న పెంచలయ్యను వేట కొడవలి తో హత్య చేశారన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన గంజాయి మాఫియాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య నెల్లూరు జిల్లాలో అనేక సమస్యలపై పోరాటం చేసి, పేదలకు అండగా ఉండి తన జీవితాన్ని గడిపేవారని, గంజాయి వలన నెల్లూరు జిల్లాలో ఉన్న యువత నష్టపోకూడదని గంజాయి నిర్మూలన చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తున్న పెంచలయ్య ను నడిరోడ్డు మీద వేటకుడవలతో హత్య చేశారని, హత్య చేసిన వారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పొద్దు బాలదేవ్ ,తాంగుల హరి ఎస్.బాబురావు, ఎస్ .వెంకట్, సంజీవరావు, జయరాం, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై తెలుపండి

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

ఈనెల 21 తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజలకు ముందుగా తెలియజేయాలని ఎంపి హెచ్. ఇ ఓ గొడుగు నాగవాసు ఆశవర్కర్స్, వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో ఆశ డే కార్యక్రమం జరిగింది. ఈసందర్బంగా హెచ్. వి నీలాద్రి లక్ష్మీ మాట్లాడుతూ 6 నెలలు నుండి 2 సం. లోపు చిన్నారులకు పాలు కాకుండా అదనపు పోషకాహారాన్ని ఇవ్వాలనే విషయంపై తల్లులకు తెలుపాలన్నారు. స్కబ్ టైఫస్ అనే బ్యాక్టరియా కుట్టడం వల్ల వచ్చే జ్వరం, ప్రాణాపాయంపై ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. వ్యాధులపై ఇంటింటా సర్వే చేయాలని హెచ్. వి రమణ తెలిపారు. ఈకార్యక్రమంలో యం. టి. ఎస్ సోమరాజురెడ్డి, ఎంపిహెచ్. ఇ ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మీ, భూముల రమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కోండ్ల రాజబాబు, సింగిరెడ్డి పద్ధరాజు, ఎ. ఎన్. యం లు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## ఘనంగాపాడేరు శ్రీ అయ్యప్ప స్వామివారి దేవాలయం 33 వ వార్షికోత్సవం వేడుకలు

**- ఆలయంలో ప్రత్యేక పూజల: వేలాది మందితో భారీ అన్న సమారాధన**

**పాడేరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ పూర్ణ పుష్కల సమీప అయ్యప్ప స్వామి వారి దేవాలయం 33 వ వార్షికోత్సవం వేడుకలు ఆలయ ధర్మకర్త కొట్ట గుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 33 వ ఆలయ వార్షికోత్సవం సందర్బంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి పేరిట ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ధర్మ కర్త సుబ్బారావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించగా ఈ కార్యక్రమానికి పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది ప్రజలు, మహిళలు, అయ్యప్ప స్వాములు హాజరై స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సుబ్బారావు, సర్పంచ్ ఉషారాణి, శ్యామల, ఆలయ సెక్రెటరీ రొబ్బి రాము, ఇమ్మడిశెట్టి అనిల్, కోశాధికారి ఆదిత్య, దాము ప్రచార కార్యదర్శులు హోటల్ వర్మ సత్తిబాబు, ప్రశాంత్, మెకానిక్ సత్తిబాబు, అయ్యప్ప శ్రీనివాస్, జ్యోతి మందిర్ ప్రకాష్ అన్నదాన కమిటీ సీతారాం, అశోక్ కమిటీ, ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ, పాడేరు పంచాయితీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, కొట్టగుల్లి వెంకటరావు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సర్దార్ జి ధ్యేయం

**: ముంబై నుంచి గుజరాత్ చేరుకున్న ఎక్తా యాత్ర:**

**పాడేరు,డిసెంబర్ 2, ప్రభాతవార్త**



దేశ తొలి ఉప ప్రధాన మంత్రి, హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్బంగా మేరా యువ భారత్, కేంద్ర యువ జన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎక్తా యాత్ర లో అల్లూరి జిల్లా నుంచి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు పాల్గొన్నారు, ఈ సందర్బంగా వీరికి బీజేవైఎం జాతీయ పాలసీ మేకింగ్ రీసెర్చ్ కన్వీనర్ వినయ్ జవేరి మెమంటో తో ఘనంగా సత్కరించారు, డిసెంబర్ 24 న ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ యాత్ర మొదలయ్యి ముంబై, మహారాష్ట్ర, డామన్, డయ్యు, దాద్ర నగర్ హవెలి, మీదుగా సూరత్ నుంచి గుజరాత్ వడొదార లో డిసెంబర్ 2న రోడ్ యాత్రతో ముగిసిందనీ వారు పేర్కొన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 36 మంది ప్రతి నిధులు పాల్గొన్నమన్నారు, అనంతరం వారిరువూరు మాట్లాడుతూ భారత దేశానికీ స్వాతంత్రం వచ్చిన తరువాత పలు సంస్థనాలు దేశం లో విలీనం చేయకుండ అప్పటి నిజాం పాలకులు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసేవారినీ, ఇవన్నీ చూసి చలించి పోయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దపదపాలు గా 562 సంస్థనాలను భారతదేశంలో విలీనం చేసారని అన్నారు, ఒకే దేశం లో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండరాదని సర్దార్ పటేల్ జి అభిప్రాయ పడేవారని అన్నారు, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం మే సర్దార్ పటేల్ జి ధ్యేయం అన్నారు, ఈ యాత్ర లో భాగంగా ముంబై లోని ప్రసిద్ధి చెందిన సిద్ధి వినాయక దేవాలయం, దాద్ర నగర్ హెవీలి లోని నమో మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ సెంటర్, సిల్వాసా లోని అత్యాధునిక, రోబోటిక్, నవీన యంత్ర పరికరాలతో కూడిన నమో ఆసుపత్రి నీ బీజేవైఎం ప్రతినిధులతో సందర్శించమని అన్నారు, ఈ ఆసుపత్రి రోజు 6 వేల మంది కి ఉచిత వైద్య సేవలు అందిస్తుండటం విశేషం అన్నారు, గుజరాత్ బరోచి లో నుంచి వడొదర వరకు పాదయాత్ర విజయవంతం గా నిర్వహించుకుని వడొదర లో వున్నా ఐక్యత శిల్పం సర్దార్ వల్ల భాయ్ పటేల్ కు ఘన నివాళులు అర్పించామని తెలిపారు, ఈ ఎక్తా యాత్ర వల్ల భిన్నత్వం లో ఏకత్వం ను ప్రత్యక్షం గా అనుభూతి చెందమన్నారు, అనేక కీలక అంశాలు తెలుసుకోవడం జరిగిందన్నారు, ఈ యాత్ర కు తమను ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ మంత్రిత్వ శాఖకు ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, డామన్ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యలో వెనుకబడిన వారిపై దృష్టి సారించాలి.. యం. ఇ. ఓ


**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**



విద్యలో వెనుకబడిన వారిపై దృష్టి సారించాలని మండల విద్యాధికారి కె.వి.వి సత్యనారాయణ దొర అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన మెగా పేరెంట్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించాలని అన్నారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తో బోధన సాగాలన్నారు. గత నెల 29వ తేదీన నిర్వహించిన ఉపాధ్యాయుల క్రీడల్లో క్రికెట్ ప్రధమ, ద్వితీయ స్థానాలను గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను ఎంఈఓ కె.వి.వి సత్యనారాయణదొర అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కె.వి.వి సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, హెచ్ఎంలు ఆదిలక్ష్మి, ప్రసన్నకుమారి, సిఆర్పీలు విష్ణువర్ధన్, శ్రీనివాస్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయాలు వద్ద కేశఖండన భవనాలు నిర్మించండి..నాయి బ్రాహ్మణ సంఘం

**రాజవొమ్మంగి, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గ్రామంలో స్థానిక శివాలయం, నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద నాయి బ్రాహ్మణులకు కేశఖండన భవనాలు లేకపోవడంతో భక్తులు, నాయి బ్రాహ్మణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఉదయం ఏపీఐఐసీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణిని నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు కలిసి సమస్యను తెలిపారు. కేశకం డన భవనాలు లేక ఉపాధి కోల్పోతున్నామని సంఘ మండల అధ్యక్షులు తాటితూరి శ్రీనివాస్, తాటితూరి చిన్న, ఆరిపాక సూరిబాబు వివరించారు. తలస్నానానికి చేయడానికి కూడా తగిన ఏర్పాట్లు లేని కారణంగా భక్తులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ పెద్దిరాజు, స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి మాట్లాడుతూ ఆదివారం ఉదయం రెండు ఆలయాల వద్దకు వెళ్లి ప్రదేశాలను పరిశీలించి సాధ్యమైన త్వరలోనే కేశఖండన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జిల్లాలో 17 అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లు పోస్టులకు అర్జీలు చేసుకోండి:డిఇఓ

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

ఈనెల 5 తేదీ లోపు విద్యాశాఖలో 17 ఇన్ స్ట్రక్టర్లు పోస్టులకు ధరకాస్తులను సంభంధిత మండల విద్యాధికారి కార్యాలయాలకు అందజేయాలని జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీ రావు తెలియజేస్తున్నారు. 15 ఎస్. జి. టి లు, 2 స్కూల్ అసిస్టెంట్స్ అని వివరించారు. ఎస్. జి. టి లకు నెలకు జీతం రూ. 10 వేలు, స్కూల్ అసిస్టెంట్ కు నెలకు రూ. 12,500 లు అన్నారు. అడ్డతీగల, దేవీపట్నం, జి. కె వీధి, కొయ్యూరు, కూనవరం, ముంచింగిపుట్టు, నెల్లిపాక, రాజవొమ్మంగి, డుంబ్రిగూడ మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పోస్టు అని యం. ఇ.ఓ కె. వి.వి సత్యనారాయణదొర తెలిపారు.

## మహిళా సంఘాలు బలోపేతంకు ఆరు మండలాల వారికి శిక్షణ

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**

భవిష్యత్తులో గ్రామస్థాయి నుండే మహిళా సంఘాలు మరింత బలోపేతంకు ఎలా చేయాలనే లక్ష్యం కై మూడో తేదీ నుండి ఆరో తేదీ వరకూ నాలుగు రోజులు పాటు రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ట్రైనర్లు కనకారావు, మధు తెలిపారు. ఈ శిక్షణకు నెల్లిపాక, గూడెం కొత్తవీధి, దేవీపట్నం, వి. ఆర్ పురం, అరకువెలి మండలాలకు చెందిన ఎ.పి. యంలు, సీసీలు, కంప్యూటర్ ఆపురేటర్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## ఆదమరిచారా.. అంతే సంగతులు...?

**- ప్రమాదకరంగా ఆర్ అండ్ బి రోడ్డుపై పడిన గుంత**

**కొయ్యూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త**



వాహన చోదకులు ఆర్ అండ్ బి తారు రోడ్డుపై అక్కడ ఏమాత్రమైయినా ఆదమరిచారా.. ఇక అంతే సంగతులు. ప్రమాదానికి గురై గాయాల పాలవక తప్పదు. మండలంలోని కాకరపాడు నుండి మండల కేంద్రం కొయ్యూరు వచ్చే ప్రధాన రహదారి మార్గమధ్యలో ఐటీడీఏ కాలనీ సమీపంలో తారు రోడ్డుపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. ఈ గుంత రోజురోజుకు మరింత పెద్దదిగా మారుతుంది. ఆర్టీసీ బస్సులు సైతం తదితర భారీ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఈ గుంతలో పడితే ప్రమాదం సంభవించే సూచనలు కనబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడ రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## జడ్పీ నిధులతో అంబేద్కర్ పార్కులో బోర్ వేల్

**అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



అరకులోయ అంబేద్కర్ పార్కులో జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరును అరకు లోయ జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి మంజూరు చేశారు. అంబేద్కర్ పార్కులో మంచి నీటి బోరు ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించిన్నప్పటికి ఈ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో అంబేద్కర్ పార్క్ లో ఏ పని చేయాలన్నా నీటి సదుపాయం లేక ఆటంకం ఏర్పడేది. ఈ నేపథ్యంలో అందరికీ ఉపయోగపడే అంబేద్కర్ పార్కులో మంచినీటి బోరు మంజూరు చేయాలని అరకులోయ అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు ఇటీవల జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన జెడ్పిటిసి తన హాయంలోనే బోరు వేస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన కొద్ది రోజుల్లోనే బోర్ వెల్ ను మంజూరు చేశారు. మంగళ వారం బోర్వెల్ వాహనం ను తెప్పించి దగ్గరుండి బోరు వేయించారు. దీంతో ఎట్టకేలకు అంబేద్కర్ పార్కులో నీటి సమస్య పరిష్కారమైంది. బోర్ వేల్ మంజూరు చేసిన జెడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణికి అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు, స్థానికులు, అభినందించారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళండి..

**- ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవి**

**రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త**





ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మంగళవారం చెరుకుంపాలెం గ్రామంలో టిడిపి పార్టీ సమావేశం మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ మద్దత్తు అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి జరుగుతాదన్నారు. గుర్తేడు మండలం, పోలవరం ప్రత్యేక జిల్లా ఇచ్చినందుకు ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కి ప్రజలు తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైస్సార్సీపీ నుండి మడకం కమలాదేవి, చెరుకుంపాలెం, సంజీవనగరం, బోర్నగూడెం గ్రామాల నుండి 50 మంది టిడిపిపార్టీలో చేరగా, ఎమ్మెల్యే పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలు నుండి వినతులు ఎమ్మెల్యే స్వీకరించారు. పింఛన్లు, భూ సమస్యలు, సదరమ్ పత్రాలు, అంగన్వాడీ వర్కర్ పోస్టులు భర్తీ చేయాలని అర్జీలు ఇచ్చారు. సమస్యలను సంబంధిత అధికారులకు పంపి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లాపై ప్రభాతవార్తతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 10 తేదీ వరకూ జిల్లాపై అభ్యంతరాలుంటే అర్జీలను అధికారులు స్వీకరిస్తారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కొల్లుబోయిన శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, డైరెక్టర్ గట్టు మాణిక్యం, ఎంపిటిసి లు మీనవల్లి సుబ్బారావు, నల్లా సత్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు జెట్టి మధుశేఖర్, సురేష్, ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్, జనసేన, టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీహనుమ ద్రోత్సవం మహోత్సవం

**అరకులోయ, డిసెంబర్ 2, ప్రభాత వార్త :**



అరకులోయ పెట్రోల్ బంకు సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళ వారం శ్రీహనుమ ద్రోత్సవం ఆలయ కమిటీ నాయకులు కాపుగంటి కృష్ణారావు, కలియా సాహు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎం.వి సత్యనారాయణ శర్మ మంత్రార్చనల మధ్య ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఉదయం 6 గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర శతనామ పూజలు జరిగాయి. అదేవిధంగా రెండు గంటలకు భక్తులు తీసుకువచ్చిన పుష్పాలతో స్వామివారి అలంకరణ, వస్త్రాలంకరణ భక్తిశ్రద్ధలతో జరిగాయి. అలాగే సాయంత్రం నాలుగు గంటలకు లక్ష నామ సింధూరార్చన మరియు సహస్ర నాగవల్లి పత్ర ( 1000 తమలపాకులు ) పూజ వైభవంగా జరిగింది. అంతే కాకుండా సాయంత్రం ఏడు గంటలకు నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

## వై.టి.సి నందు ఉచిత శిక్షణ

**ఎటపాక: డిసెంబర్ 2, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఏటపాక గ్రామం లో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందుభారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న డి డి యు జి కె వై ప్రోగ్రాం సీడాప్ ఆధ్వర్యంలో బి యం జి ఎస్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతి యువకులకు ఎలెక్ట్రానిక్ హార్డ్ వేర్ అసెంబ్లీ ఆపరేషన్ అండ్ మల్టీ స్కిల్ టాస్కింగ్ కోర్సుల యందు 90 రోజులు పాటు ఉచిత శిక్షణ తో పాటు స్కాలర్ షిప్ , ఉచిత భోజనం, ఉచిత వసతి కల్పించి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, సెంటర్ మేనేజర్ జి రవితేజ మంగళవారం పత్రిక ప్రకటన లో తెలిపారు. పూర్తి వివరముల కోసం 9182805102 8466938262 నంబర్లను సంప్రదించాలిని కోరారు.

## విశాఖపట్నంలో సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

### కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటానికి కార్మికులకు సీఐటీయూ పిలుపు



కొత్తూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త: విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31 నుండి 5 రోజుల పాటు జరిగే సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ కొత్తూరు మండల కన్వీనర్ పనస రమేష్ పిలుపు నిచ్చారు. ఈ మహాసభల పోస్టర్‌ను మంగళవారం కొత్తూరు మండల కేంద్రంలో ఆయనతో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు కె. జ్యోత్స్న, ఎస్.గౌరమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.ధనలక్ష్మి, ఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేందుకు, కార్మిక వర్గ హక్కులను హరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సీఐటీయూ అగ్రభాగాన నిలిచిందని తెలిపారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే ఈ అఖిల భారత మహాసభలు దేశంలో వివిధ రంగాల కార్మికులను, సంఘాలను ఏకం చేసి, బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించేందుకు దోహదపడతాయని వారు వెల్లడించారు. కార్మిక వర్గం దశాబ్దాలుగా అశేష త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఇది దుర్మార్గమైన చర్య అని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాలపై పలు డిమాండ్లు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ చట్టం చేయడం దారుణమన్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వం పెట్టుబడిదారులకు సేవ చేస్తోందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి, కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, వీఓఏ, వీఆర్ఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సహా అన్ని స్కీం వర్కర్లకు వేతనాలు పెంచాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆటో, రిక్షా, కళాసీ, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు గొల్లపిల్లి జనార్ధన్, కె. వెంకటమ్మ, శ్రీలత, పద్మ, రమేష్, ఆనంద్, సల్ల రాజు, శంకర్, నిర్మళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం రాజీపడదు

### ప్రత్యేక వైద్య బృందాలతో వైద్య పరీక్షలు చేయాలని ఆదేశం -నీటి నమూనాలను విశాఖలోని లేబరేటరీలో పరీక్షించాలని మంత్రి ఆదేశం -ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలన్న రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలంలోని తాళ్లవలస గ్రామంలో వెలుగులోకి వచ్చిన డయేరియా బాధిత కుటుంబాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వయంగా పరామర్శించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ఇతర శాఖల అధికారులు గ్రామానికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమగ్రంగా పర్యవేక్షించి గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా యంత్రాంగం అంతా ఇక్కడే ఉండి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు జారీ చేశారు. తక్షణమే డయేరియాకు గల కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో తాగునీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించాలని, ఇందుకోసం నీటి శాంపిల్‌ను విశాఖపట్నం పంపాలని సూచించారు. సమీప గ్రామాల పరిస్థితిపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు ట్యాంకర్లతో అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గ్రామ పంచాయతీకి ఇంటింటికి తాగు నీరు అందించేందుకు ఇటీవల రూ.60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. త్వరలో ఆ ప్రక్రియ కూడా జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులను పరిస్థితులపై అడిగి తెలుకున్నారు. వృద్ధుడు మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశమయ్యారు. సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీపడదు. ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న రాజపు లక్షుమమ్మ పరిస్థితిని మంత్రి వైద్య సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 8 మంది ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అనిత, ఆర్డీవో కృష్ణమూర్తి, సంతబొమ్మాళి మండల రెవెన్యూ అధికారి హేమసుందర్ రావు, డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు, తాళ్లవలస పంచాయతీ సర్పంచ్ గున్న జానకి ప్రభాకరరావు తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే నీవు ఎమ్మెల్యే కాగలవా...!

### ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక బ్రాండ్ ..తప్పుడు ఆరోపణలు చేస్తే ఇంటికొచ్చి వాయిస్తాం ..వైసిపి ఆరోపణలపై టిడిపి నాయకుల మండిపాటు



ఆముదాలవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త
ఎమ్మెల్యే కూనపై అసత్య ఆరోపణలు చేసిన వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఎమ్మెల్యే అయిపోతానన్న అహంభావంలో ఉన్నారా అని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్‌రావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీతాసాగర్ తదితరులు మాట్లాడారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇది మీ బొన్సత్యానికి తగదన్నారు. ఏ క్యాడర్ లేని నీకు వైసిపి లీడర్ ను చేస్తే ఎమ్మెల్యేని విమర్శించే స్థాయికి ఎదిగి పోయావా అంటూ దుయ్యబట్టారు. ఆరావళుల దొడ్డన్యాలు దోపిడీలు శవాలపైన నిర్మించిన వైసిపి పార్టీ అయితే ఒక విజన్ ఉన్న నాయకుని శిక్షణలో ఉన్న టిడిపి పార్టీ వ్యక్తులను విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన వైన్ షాప్ లో పనిచేసిన వ్యక్తితో పాటు రమణ పోలీసులకు ఇచ్చిన వివరణను ఒక్కసారి చూసుకోవాలని హితవు పలికారు. చౌకబారు ఆరోపణలు తగదని ఇటువంటి ఆరోపణలతో ఎమ్మెల్యే ప్రతిష్టను భంగం కలిగించాలని ప్రయత్నం చేస్తే చింతాడ రవికుమార్ కే ఇంటికి వచ్చి వాయిస్తామని హెచ్చరించారు. షాపుల్లో పనిచేస్తున్న వారు వైసీపీ సభ్య త్వం ఉన్నవారే అని గుర్తు చేశారు. వ్యాపారం చేసుకునే వారికి బాగా పనిచేసేవారిని నీకు ఉంచుకుంటారని విద్యావేత్త ని అని చెప్పుకుంటున్న నీకు తెలియదా అన్నారు. ఎమ్మెల్యేపై చేస్తున్న ఆరోపణలు తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని దీనిపై చర్యించి పరువు నష్టం దావా వేస్తామన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే వారిపై అవాకులు చవాకులు మానుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజా సేవ చేసుకుని పైకి రావాలని సూచించారు. 1947 నుంచి వారిది జమీందారీ వంశమని మీలా రోడ్లపై తిరిగే వ్యక్తి ఎమ్మెల్యే కూన కాదని స్పష్టం చేశారు. మొదలవలస రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్ అంటే పేదలకు ఒక భరోసాని తెలిపారు. ఎవరో పని వారు చేసిన తప్పులను ఎమ్మెల్యేపై నెట్టడం సరికాదని అన్నారు. న్యాయబద్ధంగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మద్యం షాపు దక్కించుకున్నామని ఎవరో కేటాయించింది కాదని తెలిపారు. పనిచేసే వద్ద ఒకర్ని ఉంచిదాని వైసిపి వారు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, పట్టణ అధ్యక్షులు బోయిన సునీత, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, టిడిపి నాయకులు ఎన్ని శ్రీదేవి, మాజీ మునిసిపల్ ఉపాధ్యక్షులు కూన వెంకట రాజ్యలక్ష్మి, కొత్తకోట అమ్మి నాయుడు, తంగి గురయ్య, అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఏఐసిసి ఓబిసి విభాగపు జాతీయ కోఆర్డినేటర్ గా డా.జీవితేశ్వరరావు



పలాస, డిసెంబర్ 2, ప్రభాతవార్త

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) ఓబీసీ విభాగపు జాతీయ కోఆర్డినేటర్ గా కాశీ బుగ్గకు చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ జీవితేశ్వర రావును పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు సోమవారం ఏఐసిసి ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్, పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులను అందుకున్నారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సిఫార్సుల మేరకే నియామకం జరిగిందని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవితేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం అధిష్ఠానం కల్పిస్తారనడానికి తన నియామకమే ఉదాహరణ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేయడం అదృష్టమని దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉందని అన్నారు. ఈ గుర్తింపు రానిచ్చిన జాతీయ స్థాయిలో సముచిత స్థానం కల్పించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.



కవిటి మండలం గొండ్యాలపుట్టుగకు చెందిన రమేష్ ఇటీవల మరణించడంతో రమేష్ పిల్లల భవిష్యత్తు కోసం ఎస్ఏజెఫ్ సంస్థ తరుపున రూ.20,500 అందించడం జరిగింది. సభ్యులు, యువజన సంఘాలు వచ్చి సదరు కుటుంబానికి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభాతవార్త-కవిటి

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### -జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:
ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం భామిని ఏపి మోడల్ స్కూల్ సమావేశపు మందిరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డా.ఆర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ నిర్వహించను న్నారని ఎటువంటి అవసరం ఉన్నా వారిని సంప్రదించలన్నారు. డిసెంబర్ 5వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుగనున్నదని, ఈ కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని మండలంలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైందని చెప్పారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు భామిని ఏపీ మోడల్ స్కూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు మోడల్ స్కూల్లో జరిగే మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్ర మాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియం త్రణ, పారిశుధ్యం ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్‌ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నా రు. హెలిప్యాడ్, రచ్చబండ వద్ద ఇంటర్నెట్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిపిఓను ఆదేశించారు, సభాస్థలిలో పబ్లిక్ అడ్రస్ సిస్టం, డిజిటల్ స్క్రీన్స్, లైవ్ ఇంటర్నెట్ ఏర్పాట్లకు, అలాగే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్‌కి సంబం ధించి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారికి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి ఎస్.భాస్కరరావు, డి.ఆర్.డి.ఏ, జిల్లా నీటియాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఎం.సుధారాణి, పోలీ సు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ జిల్లా అధికారులు, మండల తహసిల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## తాళ్లవలసలో తాగు నీరు వల్ల డయేరియా రాలేదు

### జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో ప్రబలిన డయేరియా త్రాగునీటి వల్ల రాలేదని తినే ఆహారం ఇన్‌డైజెషన్ వల్ల వాంతులు విరోచనాలు అయ్యాయని జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలసి గ్రామంలో పర్యవేక్షించిన కలెక్టర్ అనంతరం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ఇళ్లలో నీటిని నిల్వ ఉంచకూడదని తెలిపారు. వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని అన్నారు. మురికి నీరు చెరువులో కలవకుండా డ్రైనేజీ ద్వారా మళ్ళించడానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఎస్సీ వీధిలో కలెక్టర్ సందర్శించి పారిశుధ్యం మెరుగుపరచాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు. మెడికల్ క్యాంప్ ఇంకా కొనసాగించాలని వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఇంటింటికి వెళ్లి గ్రామస్తులు తాగుతున్న నీటిని పరీక్షలు చేసి గ్రామస్థులకు భరోసా కల్పించారు జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, డిఎం అండ్ హెచ్ ఓ కె.అనిత, తహసీల్దార్ హేమ సుందర్‌రావు, ఇన్చార్జి ఎంపిడిఓ దుంప శ్రీనివాసరావు, స్థానిక పీహెచ్సీ విశ్వనాథ్ గంగాధర్ ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల అధికారులు



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:
మూడో తేదీన జరగనున్న రైతన్న మీకోసం వర్క్ షాప్‌ను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సూచించారు. ఈ వర్క్ షాప్‌లో ఖాళీగా ఉండే భూములను సాగులోకి తీసుకు రావడం, భూసార పరీక్షలు, పంట మార్పిడి, డ్రోన్స్ వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై చర్చించి యాక్షన్ ప్లాన్‌ను రైతు సేవా కేంద్రం వారీగా తయారు చేయాలని సూచించారు. ప్రతి ఆఫీసులో ఫైల్స్ అన్ని ఈ ఆఫీసు విధానం ద్వారా పంపించాలని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ఖచ్చితంగా జరగాలన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చే అర్జీలు అన్ని లబ్ధిదారుడు సంతృప్తి పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని తద్వారా ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. డయేరియా కేసులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులను మరియు పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు, తహశీల్దార్ ప్రసాదరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో తిరుపతి పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవోలు రవీంద్ర, కృష్ణారావు, డిప్యూటీ తహశీల్దార్ రమణ మరియు మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి :ఎంపీడీవో సూర్యనారాయణ

వేపాడ డిశంబర్ 02, ప్రభాతవార్త



గ్రామ సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని నీలకంతరాజపురం, నల్లబిల్లి సచివాలయాలను ఆయన సందర్శించి సిబ్బంది కి తగు సూచనలు సలహాలు అందించారు. సిబ్బందికి ఇచ్చిన సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్త, వేరువేరుగా సేకరించి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని కార్యదర్శికి సూచించారు. నల్లబిల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి వేతనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు తేనెటీగల పెంపకంపై శిక్షణ

రణస్థలం, డిసెంబర్ 2 ప్రభాతవార్త
తేనెటీగల పెంపకం ద్వారా రైతులకు తమ పంటల దిగుబడి పెంపొందించుకోవచ్చని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎంటమాలజీ హైద్రాబాద్ సిద్దిపేట శైలజవి అన్నారు. మంగళవారం స్థానిక పైడి భీమవరం మహిగ్రాండ్‌లో తేనెటీగల పై శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంటలకు తేనెటీగల పరాగ సంపర్కం వలన అధిక దిగుబడి సాధ్యమని, తేనెటీ గలే లేకపోతే మానవ మనుగడ లేదని, పంట దిగుబడులకు తేనెటీగలు ప్రధాన పాత్ర పోషిస్తాయని రైతులు వ్యవసా యం, ఉద్యాన పంటల్లో తేనెటీగలు ప్రధానంగా పరాగ సంపర్కం ద్వారా పంట దిగుబడులు పెంచుతాయి. తేనెటీగల పూల లోని మక రందాన్ని సేకరించి తేనెగా మార్చి పరాగ సంపర్కానికి సహాయపడతాయి. పంట దిగుబడులు తగ్గిపోవడానికి ప్రధాన కారణం తేనెటీగలు లేకపోవడం అని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు అన్నారు. తేనెటీగలు జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చుట్టుపక్కల ఉన్న మండలాల్లో ఉన్న రైతులకు 100 తేనె పెట్టెలను అందించి వాటి ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. తేనెటీగలు అంతరించిపోతే మనుగడ కష్టం మనం తినే పదార్థాలు 80 ఈ తేనెటీగల పరాగసంపర్కం వల్లనే జరుగుతుందని టెక్నికల్ అసోసియేట్ బయో డైవర్సిటీవి అరుణ అన్నారు. డా.రెడ్డీస్ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ వై.లహరి, ఆగ్రోఫారెస్ట్రీ ఏరియా మేనేజర్ నరసింహమూర్తి, దేవుడుబాబు, తవిటి నాయుడు, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ కేసుల్లో 33 మంది నిందితులకు కోర్టుల నుండి జరిమానాలు

### తరచుగా పట్టుబడిన వారికి జైలు శిక్షలు తప్పవు : జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం , డిసెంబరు 2, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రత కోసమే మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం (ఓపెన్ డ్రింకింగ్)పై జిల్లా పోలీసుల కఠిన చర్యలు కొనసాగుతున్నాయిని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్., మంగళవారం ద్వారా తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కాశీబుగ్గ, టెక్కలి, మెళియాపుట్టి స్టేషన్ పరిధుల్లో పట్టుబడిన 33 మంది నిందితులపై సంబంధిత కోర్టులు జరిమానాలు విధించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్: కాశీబుగ్గ పలాసలో పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురు వాహన చోదకులను కాశీబుగ్గ పోలీసు వారు కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు (టెక్కలి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యు.మాధురి) ఒక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.30,000 జరిమానా విధించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ సృష్టించిన 18 మందికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించారు. టెక్కలి పోలీసు స్టేషన్ –మూడు కేసుల్లో ముగ్గురికి జరిమానా: టెక్కలి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన నందలాల్ మహాపాత్ర (టెక్కలి), కూన రఘు (సీతాపురం, టెక్కలి మండలం) కోటిలింగాల గోపి (పెద్ద పద్మపురం, మెళియాపుట్టి మండలం) ఈ ముగ్గురు నిందితులపై విచారణ జరిపిన టెక్కలి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యు.మాధురి, ఒక్కొక్కరికి రూ 10,000 చొప్పున 30 వేలు జరిమానా విధించారు. మెళియాపుట్టి స్టేషన్ కేసుల్లో: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన శ్రీరామ్ సంతోష్ ,సవర భీమారావు అనే ఇద్దరు నిందితులకు టెక్కలి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ యు.మాధురి రూ 10,000 చొప్పున జరిమానా విధించారు. అదేవిధంగా మెళియాపుట్టి పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 7 మందికి రూ 1,000 చొప్పున జరిమానా విధించబడింది. జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డీ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయి.మద్యం సేవించి వాహనం నడిపే వారి వల్లన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ఇటువంటి కేసుల్లో జరిమానాలు మాత్రమే కాకుండా, తరచుగా పట్టుబడిన వారికి జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## మైనర్ డ్రైవింగ్ చేసీ పట్టుబడితే ఓనర్‌పై కేసు నమోదు చేస్తాం..సీఐ వీఎన్.మూర్తి



శృంగవరపుకోట,డిసెంబర్2,ప్రభాతవార్త..

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన ఓనర్ పై కేసు నమోదు చేస్తామని సీఐ వీఎన్ మూర్తి తెలిపారు. లైసెన్స్ లేకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అంతేకాకుండా ఓనర్ పై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఎటువంటి యాక్సిడెంట్ చేసినా ఇటు వాహన ఓనర్ అటు మైనర్ బాధ్యులవుతారని తెలిపారు.అందువలన మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సీఐ వీఎన్ మూర్తి వాహనదారులకు ముందస్తుగా సూచించారు.

## కొండపాలెం స్మశాన అభివృద్ధి పనుల నిర్వహణ అనుమతుల కోసం వినతి

గరివిడి డిసెంబర్,2 ప్రభాతవార్త



విశ్వ భారత ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్ట నున్న కొండపాలెం స్మశాన అభివృద్ధి కార్యక్రమాలకు సంభందించిన అనుమతు లు మంజూరు కోరుతూ మంగళవారం కొండపాలెం కార్యనిర్వాహక అధికారి ఎస్.నాగమణి, సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్ ఇతర పాలక వర్గానికి గరివిడి రీ యూనియన్ సభ్యులు, విశ్వ భారత్ ట్రస్ట్ ప్రతినిధులు వినతి పత్రం అందించారు. కొండపాలెం స్వర్గ దామం అభివృద్ధి ట్రస్ట్ ద్వారా నిర్వహిం చేందుకు అనుమతులు మంజూరు చేయాలని రీ యూనియన్ సభ్యులు జి.హరి గంగాధరరావు వినతిపత్రం సమర్పించారు. కాగా కార్యక్రమంలో ప్రాదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు, పి.కుమార్, వాల్లె శ్రీనివాసరావు, నీలాతి సూర్యనారాయణ, విసినిగిరి ఈశ్వర రావు పాల్గొన్నారు.కాగా పాలకవర్గం,అధికారులు స్మశాన అభివృద్ధి పనులు నిర్వహణకు సానుకూలంగా స్పందించారు.



## మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మతుకు చర్యలు

కొమరాడ, డిసెంబర్ 2, ప్రభాతవార్త

పాఠశాలలో మరామత్తులో ఉన్న మిన రల్ వాటర్ ప్లాంట్‌ను తక్షణమే మరమ్మ తులు జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు కొమరాడ ఎంపీడీవో రమేష్ అన్నారు. మంగళవారం గుమడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని ఎంపీడీవో గుర్తించారు. తక్షణమే ప్లాంట్ మరమ్మత్తు చేపట్టి విద్యార్థులకు మినరల్ వాటర్ అందేలా చర్యలు చేపడతా మన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ ఉన్నారు.

## పాఠశాల స్థాయిని పెంచేలా కృషి చేయాలి : పాఠశాల ఆకస్మిక తనిఖీ

రామభద్రపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



ప్రాథమికోన్నత పాఠశాల స్థాయినుండి ఉన్నత పాఠశాల స్థాయి కు పెంచేలా ఉపాధ్యాయులు సంఘటితంగా విద్యాబోధన చేసి సమాజ నమ్మకాన్ని పొందాలని రామభద్రపురం మండల విద్యా శాఖాధి కారి తిరుమల ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాయుడువలస పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. 6,7,8,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం విషయాలను, నోట్ పుస్తకాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు.ప్రాథమిక తరగతుల వర్క్ బుక్స్‌లను పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, ఈ నెల 5న నిర్వహినున్న మెగా తల్లిదండ్రులు సమావేశం నిర్వహణకు సూచనలు చేశారు. పండుగ వాతావరణంలో తల్లిరాండ్రుల సమావేశాలను నిర్వహించాలన్నారు. హెచ్ఎమ్ వేణు ఉపాధ్యాయులు జెసి రాజు, రాజమ్మ, జగదీశ్వరి, కృష్ణం నాయుడులు వున్నారు.

## ప్రతీ ఒక్కరూ ధ్యానం ద్వారా మనసు శుద్ధి పరుచుకోవాలి : రాజయోగి బికె సుబ్బారెడ్డి



గరివిడి డిసెంబర్,2 ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ ధ్యానం ద్వారా మనసు శుద్ధి పరచుకోవాలని విజయనగరం బ్రహ్మకుమారీస్ సంస్థ రాజయోగి బి కె సుబ్బారెడ్డి అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవ మాసోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో శాంతి, సంతోషం, సమతుల్యతలను పొందేందుకు ధ్యానం అనివార్యమన్నారు. ధ్యానం వలన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21 న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా పేర్కొన్న నేపథ్యంలో డిసెంబర్ 2 నుండి 21 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవంతీస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు,గరివిడి ఓం శాంతి ఇంచార్జి, బ్రహ్మ కుమారి బి.వి.హేమలత,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ,పరిపాలనా ధికారి గరికిపాటి అనీల్ కుమార్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. అలసిన మనసుకి ధ్యానం అవసరమని వక్తలన్నారు.

## ప్రభుత్వమే మమ్మల్ని మోసం చేస్తుంది..జిందాల్ నిర్వాసితులు ఆరోపణ..

శృంగవరపుకోట,డిసెంబర్2,ప్రభాతవార్త



మాభవిష్యత్తు మాపిల్లల భవిష్యత్తును అన్యాయం చేసిన జిందాల్ సంస్థకు ప్రభుత్వం అండగా నిలవడంపై తీవ్ర స్థాయిలో జిందాల్ నిర్వాసితులు విమర్శలు గుప్పించారు.మంగళవారం మండలంలోని బొడ్డవరలో నిరాహారదీక్షలో పాల్గొన్న పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ భూములను తీసుకున్న తరువాత కంపెనీని నిర్మించకుండా మోసం చేశారని ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపారని కంపెనీలో వాటా (షేర్లు) ఇస్తామని నమ్మబలికి ఘోరంగా మోసం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.నిరాహార దీక్షలో కూర్చున్న నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి తమ న్యాయ పరమైన డిమాండ్‌లను నెరవేర్చాలని తెలిపారు.లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నిర్వాసితులు తేల్చి చెప్పారు.

(See Regulation-15(1)(a)/16(3)

**DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM**

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No.: O.A. No.781 of 2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Bank of Baroda**
**And**
**Smt. Lingam Parvathi Devi**

To,
**Smt. Lingam Parvathi Devi,** W/o. Sri B.N.V.S.S.Ramesh, Flat No.502, 4th Floor, V.K. Towers, S.No.89/21 Part, Plot No.34 & 160, Naidu Colony, Thotapalem, Vizianagaram - 535003.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA /781/2025** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **04/12/2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.33,29,570/-** (Application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **04/12/2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this date: 02-12-2025**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**

## ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



రాజాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం కోసం రాజాం పట్టణ ఎస్సై కె.అశోక్ కుమార్ ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో వ్యవహరించి మంచి గుర్తింపు పొందాలని, ఆటోలో మీముందు మీ ఫ్యామిలీ ఫోటోలు పెట్టి వారిని గుర్తు చేసుకుంటూ ఆటో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి డియస్పి ఎస్.రాఘువులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. అందులో పాల్గొన్న వారికి రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి విధానాలు మరియు మంచి అలవాట్లు గురించి మంచి నడవడిక గురించి, ముఖ్యంగా చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, పట్టణ ఎస్సై అశోక్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రబీ డ్రై షోయింగ్ పద్ధతిలో పంటల సాగు



కంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

కంచిలి మండలం అంపురం గ్రామంలో రబీ డ్రై షోయింగ్‌లో ప్రధాన పంట మినుము. అనుబంధ పంటలుగా ఆముదం, కంది, గోరుచిక్కుడు, అనుములు. సజ్జలు ఐదు రకములు ఒక ఎకరానికి మినుములు 12 కేజీలు ఆముదం కేజీ కందులు రెండు కేజీలు సజ్జలు 1 కేజీ గోరుచిక్కుడు, 1 కేజీ అనుములు, అంతర పంటలుగా గోంగూర, తోటకూర, ముల్లంగి, చుక్కకూర మొదలగు పంటలు వేసుకో వలెను. ఈ విధముగా వేయడం వలన ప్రధాన పంట వలన మంచి ఆదాయం వస్తుంది. ప్రధాన పంటతో పాటు గోంగూర, గోరుచిక్కుడు, సజ్జలు వేసుకోవలెను. ప్రధాన పంట పూత దశలో కంది, ఆముదము నాటవలెను. చుక్కకూర మరియు ముల్లంగి బెండ వరికోసిన వెంటనే నాటించవలెను. ఈ విధముగా చేయడం వలన అధిక ఆదాయంతో పాటు భూమిని సారవంతంగా చేయడానికి మరియు గాలిలో కార్బన్ డయాక్సైడ్ భూమిలోకి సేంద్రీయ కర్బనంగా పంపించడానికి వీలుగా ఉంటుందని మరియు భూమి తేమశాతం కాపాడవచ్చును. భూమిపైన జీవవైవిధ్యము మరియు భూమి లోపల జీవవైవిధ్యము పెరుగుతుందని మండల యాంకర్ శివానందం రైతులకు వివరించడం జరిగినది. ఎఫ్ఎంటి సంజీవరావు, రేవతి, మీనా, భవాని, జయలక్ష్మి, జ్యోతి, ఐసిఆర్పిలు మరియు రైతులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## పీఏసీఎస్ అధ్యక్షున్ని కలిసిన తెలుగు యువత బృందం



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసియస్) అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కూచెట్టి కాంతారావును మండల తెలుగు యువత బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులను దుశ్శాలువతో సన్మానించారు. అతని నాయకత్వంలో సొసైటీ మరింత పారదర్శకతతో, రైతులకు ప్రజలకు చేరువగా పని చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో సంత బొమ్మాళి మండలం తెలుగు యువత అధ్యక్షుడు కూచెట్టి భానుప్రకాష్, ప్రధానకార్యదర్శి ఎన్ని గౌరు నాయుడు, ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు, సార లక్ష్మణరావు, కార్యదర్శులు చింతాడ భీమారావు, ధర్మాన అచ్చుతరావు, బై తులసీదాసు, ధీర్ఘాశి జయరాం, కింజరాపు యువదళం అధ్యక్షుడు డొక్కరి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి



వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని భామిని మండలంలో పర్యటించనున్నారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ పర్యటనను విజయ వంతం చేయాలని, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పడాల భూదేవి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును మరింత మెరుగైన రీతిలో తీర్చిదిద్దేందుకు గాను, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నట్లు ఆమె తెలిపారు. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం, భామిని మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో జరుగనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొంటారని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు రోజు గురువారం సాయంత్రం నారా లోకేష్ రోడ్డు మార్గం గుండా శ్రీకాకుళం,పాలకొండ పట్టణాల మీదుగా మీదుగా భామిని చేరుకుంటారని అక్కడ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లుతోపాటు, మీటింగ్ నిర్వహించనున్న పాఠశాలను కూడా పరిశీలిస్తారని భూదేవి తెలిపారు. గురువారం రాత్రి ఆయన అక్కడే బస చేస్తారని,శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రికి, మంత్రి లోకేష్ స్వాగతం పలకనున్నట్లు ఆమె వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి తో పాటు, అక్కడ జరిగే అన్ని కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొంటారని ఆమె తెలిపారు. అరుకు పార్లమెంటు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు వారాడ సుమంత్ నాయుడు, రాష్ట్ర తూర్పు కాపు బోర్డు డైరెక్టర్ గండి రామినాయుడు, పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు గుమ్మిడి సింహాద్రి, సీటి సంఘం మాజీ అధ్యక్షుడు మజ్జి జయశంకర్, తెలుగుదేశం పార్టీ యువత నాయకులు చొంగ శివానంద్, వీరఘట్టం మండల పార్టీ నాయకులు సాకులెల్లి బుజ్జితోపాటు, పాలకొండ, వీరఘట్టం మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు,పాల్గొన్నారు.

## ఐకేపీ వెలుగులో అక్రమాలు : ఏపీఎంపై ఎంఎంఎస్ ప్రతినిధుల ఆరోపణలు

### ఏపీఎం లలిత ఇష్టారాజ్యం, రహస్యంగా ఎంఎంఎస్ ఎన్నిక ప్రయత్నం



కొత్తూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

కొత్తూరు మండల ఐకేపీ-వెలుగు వ్యవహారాలు ఇష్టారాజ్యంగా మారిపోయాయని, ఏపీఎం లలిత అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని మండల మహిళా సమాఖ్య (ఎంఎంఎస్) ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. జిల్లా కలెక్టర్, డీఆర్డీఏ పీడీ, సీతంపేట ఐటీడీఏ పీఓల పర్య వేక్షణ లోపం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వ్యాఖ్యానించారు. ఈ విషయమై ప్రస్తుత ఎంఎంఎస్ అధ్యక్షురాలు రవ్వల జయమ్మ తెలిపారు. గత కొన్నేళ్లుగా జరిగిన ఎంఎంఎస్ ఎన్నికను ఏపీఎం లలిత రహస్యంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారు అని. సోమవారం స్థానిక ఎంఎంఎస్ కార్యాలయంలో మహాజన సభ పేరుతో ఎన్నిక నిర్వహించేందుకు తహతహలాడారని ఆమె తెలిపారు. మండలంలోని 46 గ్రామైక్య సంఘాల్లో కొంతమందికి మెసేజ్‌ల ద్వారా సమాచారం ఇచ్చి, తనకు అనుకూలంగా ఉన్న మహిళా సంఘాలతో ఎన్నిక జరపాలనే ఉద్దేశ్యమని సమావేశంలో చెప్పారు. ఎంఎంఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ ఏపీఎం లలిత మరియు హిరమండలానికి చెందిన అకౌంటెంట్ బేబీ పాణిగ్రాహి కలసి నిధుల దారి మళ్లింపుకు పాల్పడ్డారని ఆరోపించారు. మండల తీర్మానం పుస్తకాలను మహిళా సంఘ అధ్యక్షులకు వద్ద ఉంచకుండా, తమ నియంత్రణలో ఉంచుకుంటున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నించగా, ఏపీఎం అసభ్యంగా ప్రవర్తించి కార్యాలయం నుంచి వెళ్లగొట్టిందని జయమ్మ తెలిపారు. అదే సమయంలో కొత్తూరు ఐకేపీ వెలుగు రికార్డులు అన్నీ బేబీ పాణిగ్రాహి తన ఇంట్లో ఉంచుకుంటుందని, ఆమె పేరిట ఉన్న మహిళా ఐతరుల పేర్లతో చెక్కుల రూపంలో నిధులు విత్‌డ్రా చేసినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ అక్రమాలు బహిర్గతం కాకుండా ఉండేందుకే ఏపీఎం తనకు అనుకూలమైన వారితో కొత్త ఎంఎంఎస్ కమిటీ ఏర్పాటు చేయాలని చూస్తోందని వారు అన్నారు. ఈ విషయాలపై కలెక్టర్, పీడీ, ఐటీడీఏ పీఓ, ఏపీడీకి ముందుగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎం.జి.ఆర్ ఈ విషయంపై దృష్టి సారించి, ఏపీఎం లలిత అవినీతి వివరాలపై దర్యాప్తు జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని లీగల్ సెల్ అధికారి సాహు సమక్షంలో ఎంఎంఎస్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## మల్లి పివిటిజి పాఠశాలలో డిప్యూటీ డిఇఒ వార్షిక తనిఖీ



సీతంపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మల్లి గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి గున్నా రామ్మోహన్ రావు మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉందని, సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలని విద్యార్థులకు అందజేసే మెనూ పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వాసుదేవరావు లాభాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్ కుమార్



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్ కుమార్, జిల్లా గురుకులాల సమన్వయాధికారిణి వై.యశోదలక్ష్మి మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని వారు సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలన్నారు. హాస్టల్ గదులను, మరుగుదొడ్లను, డైనింగ్ హాల్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని, ఆహార పదార్థాల సరుకులను,డార్మెటరీని, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మావతి మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## ఎర్నాకులం చేరుకున్న ఆమదాలవలస అయ్యప్ప స్వాములు



ఆమదాలవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త

ఆముదాలవలసలో దీక్ష చేపట్టి 40 ఒక రోజు దీక్ష ముగించుకొని అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కట్టుకొని సోమవారం షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో ఎర్నాకులం మంగళవారం అయ్యప్ప భక్తులు చేరుకున్నారు. సీల్లా మల్లి గురుస్వామి ఆధ్వర్యంలో భక్తులు శబరిమల చేరుకోవడానికి ఎర్నాకులం రైల్వే స్టేషన్లో సాయంత్రం ఇరుముడితో దిగి అక్కడి నుండి నేరుగా ఓవర్ స్వామిని దర్శించుకుని ఎరిమేలి మీదుగా బుధవారం ఉదయం అయ్యప్ప స్వామిని దర్శించుకుని వస్తారని ఆమదలవలస అయ్యప్ప స్వామి దేవాలయం కార్యదర్శి అన్నెపు సురేష్ తెలిపారు. ఎర్నాకులం చేరుకున్న వారిలో నాగరాజు స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి, గోండు రమణమూర్తి స్వామి, కె.వి రమణమూర్తి స్వామి, రెగన సత్యనారాయణ, వెంకన్న స్వామి, రమణ స్వామి, కన్నె స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు ఇతర వ్యాపారులకు అమ్మి మోసపోవద్దని తెలియజేశారు. ఇప్పటి వరకు కొనుగోలు జరిగిన డేటాను కంప్యూటర్లో పరిశీలించారు. జిల్లా ఎడి త్రినాధస్వామి, టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కృష్ణమూర్తి, టెక్కలి ఏ డి ఏ.జగన్మోహన్‌రావు, దండుగోపాలపురం మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, ఏవో రాళ్లపాటి అప్పారావు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం : పరిశీలకులు మల్లా శ్రీనివాసరావు



కంచిలి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం కంచిలి మండలం మఠం సర్వేపల్లి గ్రామంలో పర్యటించారు. గతంలో కంచిలి, మఠం సరియాపల్లి పంచాయతీలో నాలుగు బూత్‌లలో ఓట్లు తక్కువగా రావడంతో కారణం తెలుసుకోవడానికి పరిశీలనకు వచ్చారు. శతశాతం ఓట్లు సాధించేందుకు రాష్ట్ర పార్టీ ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం పథకాలు పట్ల ప్రజలు మక్కువ చూపుతున్నారని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, బంగారు కురయ్య, ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, బుడ్డెపు భాస్కర రెడ్డి, సనపల కామేష్, బుడ్డెపు శ్రీరాములు,పైల రామారావు, కొత్తకోట శ్రీకాంత్, బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో మెరిసిన జర్జాన ప్రవీణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే 'మామిడి'



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో ఇటీవల నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో పాతపట్నం నియోజకవర్గంలోని హిరమండలం మండలం గులుమూరుకు చెందిన జిల్లా పరిషత్ హైస్కూలు 9వ తరగతి విద్యార్థి జర్జాన ప్రవీణ్ కుమార్ రాష్ట్ర స్థాయి ఎంపికలో చోటు దక్కించుకుని ప్రత్యేకంగా మెరిశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థి జర్జాన ప్రవీణ్ కుమార్‌ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా, వారి భవిష్యత్తుకు దారి దీపాలుగా నిలుస్తాయని చెప్పారు. పిల్లల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న మంచి చర్యల్లో మాక్ అసెంబ్లీ ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జర్జాన ప్రవీణ్ మరింత ఎత్తులకు ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే 'మామిడి'



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమల్లిపురం గ్రామానికి చెందిన ఏనుగుతల చలపతిరావు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేపించి ఆర్థిక సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.82,384ల చెక్‌ను కుటుంబ సభ్యులకు మంగళవారం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి, సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోర్టు వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మూలపేట పోర్టు కోసం మెటీరియల్ తరలించే వాహనాలను మండలంలోని కుర్మానాధపురం గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. వాహనదారులు, డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో గ్రామస్తులు రోడ్డెక్కి వాహనాలు నిలిపి వేశారు. పోర్టు టిప్పర్లు మెయింటెనెన్స్ కోసం రోడ్డు పక్కన పార్కింగ్ చేసి మెంయింటినెన్స్ పనులు పూర్తయిన తర్వాత టిప్పర్ లిఫ్ట్ డౌన్ చేయకుండా రోడ్డుపైకి రావడంతో విద్యుత్ వైర్ టిప్పర్ మధ్యలో చిక్కుకుంది. అది గమనించని ట్రిప్పర్ డ్రైవర్ ముందుకు వెళ్లడంతో విద్యుత్ ఐటెమ్స్ మధ్య రాపిడ్ జరిగి మంటలు వచ్చి పెద్ద శబ్దం వచ్చింది. దీంతో గ్రామస్తులందరూ ఒక్కసారిగా రోడ్డు మీదకి ఎక్కి పోర్టు వాహనాలను అడ్డుకున్నారు. సమస్య పరిష్కరించేంత వరకు వాహనాలను కదలనీయమని రోడ్డుమీద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వాహనాల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా నడపడం వలన విద్యుత్ వైర్లు తెగి ఇంటిలో టీవీలు ఫ్రిడ్జ్ దగ్ధమయ్యావని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే తంతు జరిగినప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయంతో ఏర్పడడంతో సంఘటన స్థలానికి సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం చేరుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడిన సెసమెరా అనడంతో గంటల తరబడి వాహనాలను కదలనియలేదు. దీంతో పోర్టు హెచ్ ఆర్ మేనేజర్ రాఘవరెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి సమస్యను పరిష్కరించే బాధ్యత యాజమాన్యం తీసుకుంటుందని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి చేసిన మంత్రి



సంతబొమ్మాళి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ డి మరువాడ గ్రామానికి చెందిన సాహుకార కళావతికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చేనాయుడు అందించారు. ఈమె ప్రస్తుతం అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.1.73లక్షలు మంజూరు అయ్యిందని మారువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులతో పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా చేకూరుతుందని దాసురాజు అన్నారు. మత్స్యకార సంఘం అధ్యక్షుడు లోకేష్ ఉన్నారు.

## విద్యా ప్రమాణాలను పరిశీలించిన వమ్మరవెల్లి డైట్ లెక్చరర్



వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

పాఠశాలలోని విద్యా ప్రమాణాలను, అభ్యసన పనితీరును, ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును వమ్మర వల్లి డైట్ సీనియర్ ఇంగ్లీష్ లెక్చరర్ కె.శ్రీనివాసరావు పరిశీలించారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తెట్టంగి, నీలానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,తలవరం ఎంపీపీ స్కూల్‌తో పాటు హై స్కూల్‌ను పనసనందివాడ పాఠశాలలను సందర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా సంస్కరణలు ఏ విధంగా విజయవంతం అవుతున్నాయో ఉపాధ్యాయుల పనితీరును అభివృద్ధి పరచడానికి విద్యా ర్థులు హాజరు శాతం పెంచడానికి పాఠశాలలో బలోపేతానికి పలు సూచనలు అందజేశారు. ప్రజల భాగస్వామ్యానికి అవకాశం కల్పిస్తున్న మెగా పీటీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నో బ్యాగ్ డే ఆక్టివిటీస్ పాఠశాలలో అమలు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. వారికి తగు సూచనలు అందచేశారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలోని లాభర, గంగువాడ గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## బూరాడలో ప్రభుత్వ భూమి కబ్జా!

### ప్రజా సమస్య వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సర్పంచ్ శశిభూషణరావు



రాజాం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

రేగిడి మండలం బూరాడ గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామ సర్పంచ్ వావిలీపల్లి శశిభూషణం తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవిన్యూ అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు ఆక్రమణ దారులు భూమిని కబ్జా చేసే గ్రావెల్స్ వేసి చదును చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా రెవెన్యూ అధికారులకు తెలిసినా తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యపై ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్య వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని సర్పంచ్ శశిభూషణరావు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతులకు గురి కాకుండా ఉండాలని గ్రామంలో తీర్మానం చేసినా కూడా ఆక్రమణదారులు పేట్రేగి పోతున్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంకు గురికాకుండా చూడాలని సర్పంచ్ శశిభూషణరావు డిమాండ్ చేశారు.

## మండలంలో 93.71 పెన్షన్లు పంపిణీ

వీరఘట్టం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:


మండలంలోని 24 సచివాలయాల్లో మంగళవారం నాటికి 93.71 శాతం పెన్షన్లును పంపిణీ చేసినట్లు ఎంపీడీవో బి.వెంకటరమణ విలేకరులకు తెలిపారు. మండలంలో 9,634 పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉండగా 9,028 పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## నేడు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వేలం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త

స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పాత కేసుల్లో జప్తు చేయబడిన రెండు ద్విచక్ర వాహనాలను శ్రీకాకుళం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వుల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో 3వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇచ్ఛాపురం ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

## జిల్లా స్థాయికి జలుమూరు ఉపాధ్యాయులు



జలుమూరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండల స్థాయిలో కరవంజి పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆటలు పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు క్రికెట్లో 17 మందిని, ఉపాధ్యాయినిలు త్రో బాల్‌కు 12 మంది మంగళవారం ఎంపికై, జిల్లాస్థాయిలో డిసెంబర్ 12న జరగబోయే పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆటల్లో ప్రాక్టీస్ విషయంలో కూడా మహిళలు రాణించారని పలువురు అంటున్నారు. ఈ నిర్వహణలో మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ శివకుమార్, పీడీలు వినోద్ కుమార్, డి.హరికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



కవిటి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

యుటిఎఫ్ కవిటి మండల శాఖ మహాసభ మరియు నూతన కమిటీ ఎన్నిక బి.జానకిరావు అధ్యక్షతన సీనియర్ నాయకులు కొర్రాయి. రామారావు, జుదిష్టి రౌలో, మామిడి. శ్రీను సమక్షంలో కవిటి ప్రైమరీ పాఠశాలలో ఘనంగా జరిగింది. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎం.మురళి ప్రకాష్, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు లండ బాబురావు పాల్గొన్నారు. కవిటి యూటీఎఫ్ నూతన కమిటిలో గౌరవ అధ్యక్షులులుగా మామిడి శ్రీను, అధ్యక్షులుగా నారద కామేష్, ప్రధాన కార్యదర్శిగా టి.సూర్యం, సహాధ్యక్షులుగా ఏవీ రమణ, సహాధ్యక్షులుగా వి.సుజాత, కోశాధికారిగా ఎస్.శ్రీధర్‌లు ఎన్నికయ్యారు.

## మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు



కవిటి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సోమవారం మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు రాజపురంలో జరిగాయి. కబడ్డీ సీనియర్స్ బాలికల విభాగంలో పెద్ద కర్రివాని పాలెం టీం ద్వితీయ స్థానం కైవసం చేసుకొని నియోజక వర్గస్థాయికి ఎంపికైంది. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మురళీప్రకాష్, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, పాపారావు, కుముదకరరావు, రామచంద్రరావు, రామకృష్ణ, మురళీధర్ రామారావు, దుర్యోధన, లింగరాజు, కె.లింగరాజు, ధర్మారావు, గాయత్రి అభినందనలు తెలియజేసారు.

## 50 సిమెంట్ బస్తాలు విరాళం



పాతపట్నం, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

ఉత్కళాంధ్రుల ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు పాతపట్నంకు చెందిన పొట్నూరు ప్రసాద్‌రావు, లక్ష్మి దంపతులు 50 బస్తాలు సిమెంటును విరాళంగా అందజేశారు. భక్తులందరూ అమ్మవారి సేవలో పాలు పంచుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు సైలాడ సతీష్, చలపతిరావు, పైల భాస్కరరావు, వట్టి మహేష్, ఆలయ సిబ్బంది సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహణ



మెళియాపుట్టి, డిసెంబర్ 2 ప్రభాతవార్త

సామాజిక తనిఖీలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, ఏపీ డి.శైలజ, పిఏసిఎస్ అధ్యక్షుడు సలాన మోహన్‌రావు తదితరులు అన్నారు. మంగళవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ సమన్వయ సమావేశానికి హాజరై మాట్లాడారు. సుమారు 27 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన పనులపై తనిఖీ జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ తనిఖీ ఉన్నవారికి దస్త్రాలు పూర్తిస్థాయిలో అందజేయాలని అన్నారు. తనిఖీ బృందం మాట్లాడుతూ సామాజిక తనిఖీ సమయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, పంచాయతీరాజ్ ద్వారా చేసిన రహదారులు భవనాలు, ఐటీడీఏ శాఖ ద్వారా చేసిన ప్రహరీ గోడలు భవనాలు రహదారులు అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పలు రకాల పనులు పరిశీలించి కొలతలు తీసుకొని నివేదిక తయారు చేసుకొని పైస్థాయి అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఎక్కడ ఇటువంటి తారతమ్యమైన లేకుండా ఆడిట్ నిర్వహణ జరుగుతుందని వారన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ తార ఆదినారాయణ రెడ్డి, డిఆర్పీలు శివ, రాజు, వెంకటేష్ పోలరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతానికి కృషి చేయండి : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పియుసి ఛైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమ రావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాల టీడీపీ పార్టీ అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరై, పలు విషయాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణపై పాల్గొన్న మండల అధ్యక్షులకు విలువైన సూచనలు అందించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లే విధానంపై కూడా ఆయన ప్రత్యేక శిక్షణను అందించారు. ప్రజలతో నిత్యం అనుసంధానం, సమస్యలపై వేగవంతమైన స్పందన, పార్టీ సిద్ధాంతాల ప్రచారం ఈ అంశాలు సంస్థ బలోపేతానికి కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



సోంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.మంగరాజు, కంచిలి ఎస్ఐ పారినాయుడు, కర్తలి గ్రామంలో స్త్రీలపై జరుగు నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రభాతవార్త-కంచిలి

3-12Pg8exHMNWJQE.qxd:3-12Pg8exHMNWJQE.qxd 1/1/02 6:22 AM Page 1




ఫ్లైఓవర్ నమూనా ఛాయాచిత్రం

# విజయవాడలో మరో ఫ్లైఓవర్

**● 65వ జాతీయ రహదారికి అనుబంధంగా నిర్మాణం ● ఫైవంతెన నిర్మాణ వ్యయం అంచనా రూ.500 కోట్లు ● తగ్గనున్న ట్రాఫిక్ రద్దీ... నగరవాసులకు ఊరట**

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో రూ.500 కోట్లతో మరో భారీ ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారు. 65వ జాతీయరహదారి విస్తరణలో భాగంగా విజయవాడలో భారీ ఫ్లైఒవర్ నిర్మాణానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుత రహదారిని సర్వీస్ రోడ్డుగా మారస్తున్నారు. విజయవాడ- హైదరాబాద్ ఎన్‌హెచ్65 ఆరు వరుసల విస్తరణలో భాగంగా నగర పరిధిలో మరో భారీ ఫైవంతెన నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. గొల్లపూడి నుంచి కనకదుర్గ వారధి వరకు 5 కి.మీ. మేర దీన్ని నిర్మించే ప్రతిపాదనలను కన్సల్టెన్సీ డీపీఆర్‌లో పొందుపరిచింది. ప్రస్తుతం హైద రాబాద్ నుంచి విజయవాడ వచ్చే వారికి ఈప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ ఇబ్బందిగా మారింది. ఈ ఫ్లై ఓవరు నిర్మించాలనే డిమాండ్ గట్టిగా ఉంది. ఈ క్రమంలో ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇక ప్రస్తుత రహదారిని సర్వీస్ రోడ్డుగా మారుస్తారు. ఆరు వరుసలగా రహదారి విస్తరణకు అవసరమైన భూమి వెడల్పు (ఆర్ఓడబ్ల్యూ) 60 మీటర్లు ఉండాలి. ఇక్కడ 4050 మీటర్ల మధ్యలో ఉంది. రహదారి పక్కన భూమి మార్కెట్ విలువ గజం దాదాపు రూ.లక్ష ఉంది. ఈ ఐదు కిలోమీటర్లు భూమి సేకరించి విస్తరించాలంటే రూ.1000 కోట్లు అవసరమని ఎన్‌హెచ్ అంచనా. ఫైవంతెన అయితే రూ.500 కోట్లు అవసరమవుతుంది. అంతే కాకుండా అన్ని విధాలుగా ప్రయోజనం కూడా ఉంటుంది. ఈ ప్రాంతం దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలకు కేంద్రం. దీనికితోడు ఆవాస గృహాలు సైతం ఉన్నాయి. అయితే విస్తరణ నేపథ్యంలో భూమిని సేకరిస్తే ఇవన్నీ తొలగించాల్సి ఉంటుంది.

ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో భారీ ఫైవంతెన నిర్మాణం కష్టమని భావించినప్పటికీ ఒకవైపు ట్రాఫిక్ వదిలి మరోవైపు నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుత డీపీఆర్ ప్రాజెక్టు అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ(పీఏటీఎస్‌సీ) ఎదుటకు వెళ్లింది. అక్కడ ఆమోదిస్తే మిగిలిన దశల్లో పరిశీలన పూర్తయ్యాక 2026వ సంవత్సరం ఏప్రిల్ నాటికి పనులు మొదలయ్యే వీలుంది.

విజయవాడ- హైదరాబాద్ మార్గంలో మొత్తం 221.5 కిలోమీటర్లను ఆరు వరుసలుగా విస్తరించాలని జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తొలుత ఈ రహదారిలో కేవలం హైదరాబాద్ సమీపంలోని దండు మల్కాపూర్ నుంచి జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి వరకూ విస్తరించాలని తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం సవరించింది. అనుమంచిపల్లి నుంచి గొల్లపూడి వరకూ ఆరువరుసలకు రోడ్డును విస్తరించనున్నారు.

తొలుత దండు మల్కాపూర్ నుంచి జగ్గయ్యపేట వరకూ విస్తరణ పనులను చేపట్టేందుకు అనుకూలంగా 181.5 కిలోమీటర్లకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని ఆదేశాలను ఇచ్చారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడి, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గొల్లపూడి వరకూ విస్తరించాలని నిర్ణయించి మరో 40 కిలోమీటర్ల పెరుగుదలకు అనుగుణంగా డీపీఆర్ రూపొందించాలని నిర్ణయించింది. డీపీఆర్ రూపకల్పనకు ఈనెల 24ను తుది గడువుగా నిర్ణయిస్తూ తాజా టెండర్లకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

# అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ప్రధాన భవన నమూనా సిద్ధం

**● రూ.42,958 చ.అడుగుల్లో నిర్మాణం ● త్వరలో సిఎం చేతుల మీదుగా శంకుస్థాపన**



విజయవాడ, డిసెంబరు 2 ప్రభాత వార్త ప్రతినిధి: అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఏడీసీసీ) ప్రధాన భవనాన్ని రెండు అంతస్థుల్లో నిర్మించేలా నిర్మాణ సంస్థ నమూనా సిద్ధం చేసింది. క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు, దాని నిర్వహణకు అవసరమైన ఇతర విభాగాల ఏర్పాటుకు వీలుగా నమూనాను రూపొందించింది. మొదటి అంతస్థు 21,517.06 చ.అడుగులు. రెండో అంతస్థు 21,441.71 చ.అడుగులు కలిపి... 42,958.77 చ.అడుగుల్లో భవనం రూపుదిద్దుకోనుంది. క్వాంటమ్ భవనాన్ని ఐకానిక్ టవర్‌గా తీర్చి దిద్దాలని భావించిన ప్రభుత్వం... నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పిలిచింది. ఈ నెలలో శంఖుస్థాపన చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, నిర్వహణలోనూ భాగస్వామ్యాన్ని వహించనున్నట్లు ఎల్అండ్‌టీ పేర్కొన్న విషయం తెలిసిందే. గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ కార్యకలాపాలు నిర్వహించే తమ అనుబంధ సంస్థ ఎల్‌టీఐ మైండ్‌ట్రీ ద్వారా సహకరించనున్నట్లు తెలిపింది. సంస్థ అనుభవాన్ని క్వాంటమ్ వ్యాలీ నిర్మాణంలో వినియోగిస్తామని ఈ సందర్భంగా పేర్కొంది.

క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారుతుందని సంస్థ తెలిపింది. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ క్వాంటమ్ సిస్టం 2ను ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. ఏపీ సర్కార్, ఐబీఎంతో సంయుక్తంగా కలిసి ఇందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపింది. ఇందుకోసం అవసరమైన భవనాలను నిర్మిస్తామని పేర్కొంది.

ఐకానిక్ భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని వివరించింది. ఈ పార్కులో సాంకేతిక పరిశోధనలకు భాగస్వామ్య సంస్థలతో కలిసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) నిర్వహణలోనూ ఎల్‌టీఐ మైండ్‌ట్రీ కీలక పాత్రను పోషిస్తుందని ఒక సంస్థ ప్రకటించింది. ఇక ప్రభుత్వం నిర్మిస్తున్న గ్రౌండ్, మొదటి అంతస్థుల మధ్య సిబ్బంది రాకపోకలకు వీలుగా ఒకే స్ట్రెచర్ లిఫ్ట్, టెర్రస్‌కు చేరుకోవడానికి రెండు చోట్ల మెట్ల మార్గం ఉంటుంది. రెండు మెట్ల మార్గాల్లో ఒకదాన్ని మాత్రం బేస్‌మెంట్ లోని పంప్ హౌస్ ప్రాంతం వరకు ఏర్పాటు చేయనున్నారు. నీటి శుద్ధి యూనిట్, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే నీటిని వినియోగించుకునేందుకు ప్రత్యేక ట్యాంకు ఉంటాయి.

ఈ భవనంలో క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్, మినిమం ఎస్కలేషన్ రిక్వైర్‌మెంట్స్ (ఎంఈఆర్) ల్యాబ్, అనుబంధంగా పరిశోధన, అభివృద్ధి వంటి కీలక విభాగాలు ఉంటాయి. వాటితో పాటు పరిపాలనా కార్యకలాపాల గదులు, వర్క్‌స్పేస్, సమావేశ మందిరం, మెకానికల్ ఎక్విప్‌మెంట్ కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తారు. పరిశోధనలకు ఇబ్బంది లేకుండా సందర్శకులకు అవగాహన కల్పించేందుకు గ్యాలరీ అందుబాటులో ఉంటుంది.




# విజయవాడ రైతు బజార్‌లో మంత్రి తనిఖీలు

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు నాణ్యమైన, సహేతుక ధరలతో ఉత్పత్తులు అందేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విజయవాడ పడమట రైతు బజార్ తనిఖీ చేసి, కూరగాయల ధరలను పరిశీలించారు. మంత్రి ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. అనంతపురం నుంచి సాధారణంగా వస్తున్న గింజ రకం చిక్కుడుకాయలు, గోరుచిక్కుడు, టమాటా వంటి కూరగాయలు అందుబాటులో లేవని వినియోగదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ అన్ని రకాల కూరగాయలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశించారు. బియ్యం, ఇతర ధాన్యాలు నాణ్యతతో విక్రయించాలి అన్నారు. రైతు బజార్ మొత్తం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి పర్యటనలో రైతు బజార్ అధికారి ఎం.రమేష్ ఇతర అధికారులు ఉన్నారు.

# ఆర్‌టిసి ఆస్తుల లీజు, తనఖా సరికాదు



## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య

విజయవాడ, డిసెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ఆర్‌టిసికి చెందిన విలువైన భూములు, భవనాలు, డిపోలు ఇతర స్థిరాస్తులు కార్పొరేట్ కంపెనీలకు నామమాత్రపు ధరలకే లీజుకివ్వాలని, తనఖా పెట్టాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. రాష్ట్రంలో 1,500 కిలోమీటర్ల రాష్ట్ర హైవేల నిర్మాణానికి రూ.22,826 కోట్లు అవసరమని, ఈ నిధుల కోసం ఆర్‌టిసి భూములు, భవనాలు, ఆస్తులు తనఖా పెట్టాలని ఆర్అండ్‌బి శాఖ ప్రతిపాదించినట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇతర విభాగాల మాదిరిగా ఆర్‌టిసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారులకు పన్నులు, టోల్ ట్యాక్స్‌లు చెల్లిస్తోందన్నారు. ఈ నిర్ణయం ఆర్‌టిసిని నిర్వీర్యం చేసేలా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు.

# రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు యలగలవంక విద్యార్థి సందీప్

అనంతపురం, డిసెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు నంతపురం జిల్లా బెలుగుప్ప మండలం యలగలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సందీప్ అనంతపురం జిల్లా నుంచి ఎంపికయ్యాడు. సందీప్ చదువులో రాణించడంతోపాటు క్రీడల్లో కూడా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల యలగలవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, యలగల వంక గ్రామస్థులు అభినందించారు. సందీప్ రాష్ట్ర స్థాయిలో పోటీల్లో రాణించాలని ఆ గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.


భాండాగారం(మ్యాగజైన్)లో జరిగిన చోరీ

# పేలుడు పదార్థాల చోరీ

తాడిపత్రి, డిసెంబరు 2 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం కోనాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నం.81లో కార్తికేయ ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఏర్పాటు చేసిన పేలుడు పదార్థాల భాండాగారం(మ్యాగజైన్)లో అపాయకరమైన పేలుడు పదార్థాలు మంగళవారం చోరీకి గురయ్యాయి. ఈ మ్యాగజైన్‌లో సోమవారం రాత్రి వరకు పేలుడు పదార్థాలు సక్రమంగానే ఉన్నాయని, మంగళవారం ఉదయం మేకల కాపరులు మ్యాగజైన్‌కు పెద్ద బొక్కసం పడి ఉండటం చూసి సంబంధీకులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం 11 గంటలకు కార్తికేయ ఎంటర్ ప్రైజెస్ మేనేజర్ శ్యామ్ కిరణ్ వచ్చి మ్యాగజైన్‌ను పరిశీలించి పోలీసులకు సమాచారమిచ్చాడు. దీంతో ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, సీఐ రామసుబ్బయ్యలు తమ సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ వచ్చి పరిసరాలను పరిశీలించి ఆధారాల కోసం ప్రయత్నించారు. ఈ చోరీలో 15,290 ఆర్డినరీ డిటోనేటర్స్‌ను, 2,500 కిలోల పవర్‌జెల్‌ను, 4,500 మీటర్ల డీకార్డ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు, వీటి విలువ సుమారు రూ.4.19 లక్షలు ఉంటుందని మేనేజర్ ఇచ్చిన సమాచారంలో తెలిపాడు. ఇక్కడ కాపలాదారుడు రాత్రి విధులకు రాకపోవడం, ఎక్కడా సీసీ కెమెరాల ఏర్పాటు లేకపోవడం, కనీసం కరెంటు కూడా లేకపోవడంతో ఎలాంటి ఆధారాల లభ్యతకు అవకాశం లేకుండా పోయింది. ఇంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు దుర్వినియోగమైతే ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందోనని పోలీసు వర్గాలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

# మామిడి రైతుకు చుక్కలు

**● చెల్లింపుల కోసం పల్ప్ ఫ్యాక్టరీల వద్ద పడిగాపులు ● ఫ్యాక్టరీ యాజమానులతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు సమావేశమైనా ఫలితం శూన్యం ● కేజీకి రూ.8 చెల్లింపులు ఎప్పుడు చేస్తారని రైతులు నిలదీత**



చిత్తూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త: ఈ సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలను మామిడి సరఫరా చేసిన రైతులకు ఫ్యాక్టరీ యాజమానులు చుక్కలు చూపిస్తున్నారు. ఫ్యాక్టరీకి మామిడి సరఫరా చేసి 6 నెలలు కావస్తున్నప్పటికీ మామిడి కేజీకి చెల్లించాల్సిన రూ.8ను రైతులకు ఇప్పటికీ ఫ్యాక్టరీలు చెల్లించలేదు. మామిడి సరఫరా చేసిన మొత్తం చేతికి వస్తుందని ఆశలు పెట్టుకున్న రైతులు అనునిత్యం ఫ్యాక్టరీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం వుండటం లేదు. జిల్లాలో ఈ సీజన్‌లో మామిడి పంట అధికంగా సాగు కావడంతో పంటకు గిట్టుబాటు ధర లభించలేదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మామిడి రైతులకు కేజీకి రూ.4 ప్రోత్సాహక ధర చెల్లిస్తామని, ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెల్లించాలని ఆ మేరకు రైతుకు కేజీ మామిడికి రూ.12 లభిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మే చివరి వారం నుండి జులై నెలాఖరు వరకు మామిడి పల్ప్ ఫ్యాక్టరీలు రైతుల నుండి మామిడిని సరఫరా చేసుకున్నాయి. మామిడి రైతుకు ప్రభుత్వం చెల్లిస్తానన్న ప్రోత్సాహకపు ధర కేజీపై రూ.4 రైతుకు ఇచ్చిన మాట ప్రభుత్వం ప్రభుత్వం మామిడి సరఫరా చేసిన బ్యాంకు ఖాతాలకు రూ.183 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. అయితే ఇప్పటి వరకు ఒకటి రెండు ఫ్యాక్టరీలు మినహాయించి రైతులకు ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు కేజీకి రూ.8 చెల్లిస్తామని హామీ ఇవ్వలేదు. అలాగే ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క రైతుకు సైతం ఇప్పటి వరకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన మొత్తాలను ఇవ్వడం లేదు. జిల్లాలోని పల్ప్ ఫ్యాక్టరీలు జూన్, జులై నెలల్లో మామిడి రైతుల నుండి 2.40 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని సరఫరా చేసుకున్నాయి. జిల్లాలోని ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెప్పున మామిడి రైతులకు రూ.366 కోట్ల రూపాయల మేరకు చెల్లించాల్సివుంటుంది. నెలలు గడుస్తున్నప్పటికీ ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన డబ్బులపై నోరు మెదపకపోవడంతో రైతులు ఆందోళనకు సిద్ధం కావడంతో జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లు ఇటీవల మామడి పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులతో మామిడి రైతులకు చెల్లించాల్సిన చెల్లింపులపై సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో మామిడి రైతులకు కేజీకి రూ.8 చెల్లించాలని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లు మామిడి పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులకు స్పష్టం చేశారు. అలాగే ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సైతం ఒకవేళ మామిడి రైతులకు కేజీకి రూ.8 చెల్లించకుంటే మీరు కేజీకి ఏ మేరకు మొత్తం చెల్లిస్తారనే విషయంపై చర్చించి తెలియజేస్తే ఆ మేరకు ఆపై ఏం చేయాలో నిర్ణయిస్తామని చెప్పారు. పల్ప్ ఫ్యాక్టరీలు ఎంపీ మాటలను సైతం పెడచెవినపెట్టి ఇప్పటి వరకు మామిడి రైతులకు చెల్లింపులు చేయకుండా జాప్యం చేస్తున్నారు. మామిడి రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన డబ్బుల విషయంలో జిల్లా అధికార యంత్రాంగం స్పందించి సత్వరం ఎదేని నిర్ణయం తీసుకోకుంటే ఈ విషయంపై మామిడి రైతులు రోడ్డెక్కె పరిస్థితి ఏర్పడనుంది. అలాగే జిల్లాలోని కొన్ని ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ధేశించిన ధర కంటే తక్కువ ధర చెల్లించడానికి సిద్ధమయ్యాయి. ఈ విషయంపై సైతం మామిడి రైతులు ఆగ్రహంతో వున్నారు. ఫ్యాక్టరీలు ప్రభుత్వం నిర్ధేశించిన ధర చెల్లించని పక్షంలో ఆందోళన తప్పదని మామిడి రైతులు హెచ్చరిస్తున్నారు.



# పంటలకు గిట్టుబాటు ధర కల్పించండి

అనంతపురం, డిసెంబరు 2 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం రోడ్డుపై నిలబడే పరిస్థితి తెచ్చారని, చంద్రబాబు సర్కార్‌లో రైతులు కాదు దళారులు మీసం మేలేస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు కష్టపడి పండించిన పంటలకు, పండ్లకు తగిన గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని, ఇందుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను విస్తృతంగా చేపట్టకపోతే వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, రైతు సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని, అందులో భాగంగా రోడ్లను, ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. క్రాప్ లోన్లు రద్దుచేసి బీడు భూములకు సంబంధించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని.. చెవులు, కళ్లున్నా వినలేని.. చూడలేని స్థితిలో వాళ్లున్నారని మండిపడ్డారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని.. ఈ ఖరీఫ్‌లోనూ అదే పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లా రైతాంగం దయనీయ పరిస్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతి నిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు ధైర్యం చెప్పాలి

రాయలసీమలో రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు. రూ.50 వేల కోట్లతో సీమను ఆదుకుంటామని చెప్పడం కాదని, ముందుగా రైతు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రులు తక్షణం స్పందించి పంటలను ఎంఎస్‌పీ ధరలకు కొనుగోలు చేయాలని వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.



# గిరిజన గురుకుల సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి

## ఎపి ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప

అనంతపురం, డిసెంబరు 2 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప అధ్యక్షతన మంగళవారం గిరిజన అధికారులు, ప్రిన్సిపల్ హాస్టల్స్ వార్డెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లాలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, హాస్టల్లో ఎటువంటి సమస్యలు లేకుండా గిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, గిరిజన గురుకుల హాస్టల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప వార్డెన్‌లకు ప్రిన్సిపాల్‌కు ఆదేశాలు జారీచేశారు. విద్యార్థులు పట్ల వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరగాలని తెలిపారు.

అలాగే అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దాన్ని పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు రావు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్లు, రవీంద్ర నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో కలువాయిని కలుపొద్దు

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 2 ప్రభాతవార్త : సుమారు 150 కిలోమీటర్లు దూరంలో వున్న తిరుపతి మాకొద్దు నెల్లూరే మాకు ముద్దు అని బిసివై పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. కలువాయిని తిరుపతిలో కలిపేందుకు ప్రభుత్వ గజిట్ రిలీజ్ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గజిట్ విడుదల చేసేటప్పుడు ఆప్రాంత ప్రజల మనోభావాలు, నైసర్గిక స్వరూపం ఖచ్చితంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది పాలకులు, అధికారులు మరిచారా అని ఆయన ప్రశ్నించారు. ఏ పద్ధతిలో కలువాయిని తిరుపతిలో కలుపుతారని ఆయన ప్రశ్నించారు. పెన్నానది ఒడ్డున వ్యవసాయం చేసుకునే వారిని తీసుకొని వెళ్లి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుపతిలో కలపడం దారుణమని ఆయన తీవ్రంగా ఖండించారు. కనీసం గ్రీవెన్స్‌డేకి వెళ్ళాలంటే పేద ప్రజలు 150 కిలోమీటర్లు తిరుపతికి వెళ్లాలా అని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. కలువాయి ప్రాంత ప్రజలతో మాట్లాడి సంఘీభావం తెలుపుతూ రామచంద్ర యాదవ్ భరోసా కల్పించారు.



**పెంచలయ్య హత్య కేసు**

# నిందితుల ఇళ్ళు కూల్చేసిన స్థానికులు

నెల్లూరు క్రైమ్, డిసెంబరు 2 ప్రభాతవార్త: నెల్లూరు నగర శివారులోని కల్లూరు పల్లిలో సంచలనం రేపిన సామాజిక కార్యకర్త పెంచలయ్య హత్య కేసులో ప్రధాన ముద్దాయి అయిన అరవ కామాక్షితో పాటు ఆమె అనుచరులకు సంబంధించిన ఆర్డిటి కాలనీలోని ఇళ్లను సోమవారం అర్ధరాత్రి స్థానికులు ధ్వంసం చేశారు. కామాక్షి చేసిన అరాచకాలు, చిన్న వయస్సు పిల్లలకు గంజాయి అలవాటు చేసి వారి జీవితాలను నాశనం చేస్తూ వచ్చిన లేడి డాన్ కామాక్షి, చివరకు అడ్డుకున్న పెంచలయ్యను హత్య చేయించడానికి స్థానికులు జీర్ణించుకోలేకపోయారు. విసుగు చెందిన బాధిత తల్లితండ్రులు, స్థానికులు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఆర్డిటి కాలనీలో కామాక్షికి చెందిన ఐదు ఇళ్లను నేలమట్టం చేశారు. కామాక్షి తమను అనేక ఇబ్బందులకు గురిచేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెను తమ ప్రాంతానికి రానివ్వబోమని స్థానికులు స్పష్టం చేశారు. కామాక్షి ఇంటితో పాటు ఆమె అనుచరుల ఇళ్లను కూడా నేలమట్టం చేశారు.

3-12 pg 9.qxd:3-12 pg 9.qxd 1/1/02 6:25 AM Page 1



## ఎల్లలు దాటిన స్ఫూర్తి !



ఊరు తప్ప మరో ప్రపంచమే ఆమెకు తెలియదు. అలాంటి మ్మాయి ఏకంగా సముద్రాలు దాటింది. వేరే దేశంలో అడుగు పెట్టింది. ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లలకు స్ఫూర్తిగా మారిన సీమా కుమారి ప్రయాణం ఇది.. ఝార్ఖండ్‌లోని దాహూ అనే చిన్న గ్రామం సీమది. 19 మంది సభ్యులున్న ఉమ్మడి కుటుంబం అమ్మానాన్నలే ఊరు దాటలేదు. ఇక తనకి మాత్రం వేరే ప్రపంచం ఎలా తెలుస్తుంది? బాల్య వివాహాలు అక్కడ సహజం దీంతో అమ్మాయిల డ్రాపవుట్లు ఎక్కువగా ఉండేవి. పైగా అక్కడ అమ్మాయిలంటే బాధ్యత కాదు భారం. పెళ్లి, కట్నాలంటూ బోలెడు ఖర్చులు. అందుకే ఎంత త్వరగా భారాన్ని దింపేసుకుందామా అనే ఆలోచిస్తారు తల్లిదండ్రులు. అలాంటిచోట కాళ్లకు కనీసం చెప్పులేని పరిస్థితి సీమది. చదువేమో ప్రభుత్వ పాఠశాలలో ఇంట్లో పనులున్నా, కుటుంబానికి తన అవసరం ఉన్నా ఆ రోజు స్కూలుకి సెలవన్నట్లే, సీమకి ఇంతకు మించిన ప్రపంచం తెలియదు. ఇలా సాగుతున్న తన జీవితంలోకి 'యువ' అనే ఫౌండేషన్ వచ్చింది. ఈ సంస్థ ఆడపిల్లలకు ఫుట్‌బాల్ నేర్పించేది. నచ్చి ఆటలో చేరింది సీమ. చదువు, ఇంట్లో పనులు చేస్తూనే ఆటనీ కొనసాగించింది. ఆటలో రాణిస్తుండటంతో పక్కఊళ్లకు పోటీలకు తీసెకెళ్లారు 'యువ వాలంటీర్లు. అలా తొలిసారి బయటి ప్రపంచాన్ని చూసింది సీమ. అదే సంస్థ ఈ పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ఓ స్కూలు ఏర్పాటుచేసింది. దానిలో చేరిన తొలి ఆరుగురిలో సీమ కూడా ఉంది. ఇక్కడకు, విదేశాల నుంచి వచ్చి టీచర్లు పాఠలు చెబుతుంటారు. వాళ్ల శిక్షణలో రాటుతేలిన సీమ.. స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కింద హైస్కూల్లో ఉన్నప్పుడే సియాటెల్‌కి వెళ్లింది. ఆపై కేంబ్రిడ్జ్‌లో సమ్మర్ ప్రోగ్రామ్, వాషింగ్టన్ యూనివర్సిటీలో మరో కోర్సు చేసింది. ఓసారి వాళ్ల స్కూలుకి హార్వర్డ్ పూర్వ విద్యార్థి టీచర్‌గా వచ్చారు. ఆవిడ అనుభవాలు విన్న సీమకి అక్కడ చదవాలనిపించింది. టీచర్ల సాయంతో దరఖాస్తు చేయగా అవకాశమైవచ్చింది. అక్కడ గ్రాడ్యుయేషన్‌లో చేరిన సీమ తాజాగా చదువు పూర్తిచేసుకుంది. □

## ఫ్రిజ్‌లో పెడితే పాడవుతాయి

**మార్కెట్ నుంచి కూరగాయలు తేవడం ఆలస్యం... శుభ్రంగా కడిగి, ఆరక బ్యాగుల్లో సర్దుతాం. బద్ధకస్థులయితే కవరులో పెట్టేసి ఫ్రిజ్‌లో పెట్టి హమ్మయ్య అనుకుంటారు.** కానీ వాటిల్లోని తేమ పోవడం లేదా ఎక్కువపడి రోజుకే తాజాదనాన్ని కోల్పోతాయి. ఆకుకూరలైతే మచ్చలొచ్చి పాడవుతాయి చల్లని, పొడిగాలి వాటిల్లోని తేమను పీల్చేస్తుంది. ప్లాస్టిక్ కవర్‌లో పెట్టడంతో వాటిల్లోని తేమ బయటకు వస్తుంది. దాంతో ఫంగస్ చేరి, ఆకులమీద మచ్చలు.



అందుకే జపనీయులు ప్లాస్టిక్, అల్యూమినియం ఫాయిల్స్ లాంటివేమీ వాడే విధానాన్నే పాటిస్తారట. అదేమిటంటే..

- శుభ్రమైన కాటన్ వస్త్రం లేదా కాస్త తడి ఉన్న పేపర్ టవల్లో చుట్టి లేదా లాక్ చేసుకోగలిగే బ్యాగ్‌లో ఉంచి ఫ్రిజ్‌లో పెడతారు. దాంతో తజాగా ఉంటుంది. ఎండిపోవడం లేదా కుళ్లిపోవడం రెండూ జరగవు. సహజ రుచి వాసన పోవు.
- నిజానికి అన్ని రకాల పండ్లనీ కూరగాయలను ఫ్రిజ్‌లో పెట్టాల్సిన అవసరం బంగాళదుంపలు, ఉల్లిపాయలు, గుమ్మడి, వెల్లుల్లి... పచ్చిగా ఉండే ప్రదేశంలో గది ఇంటి దగ్గరే ఉంచాలి. సిట్రస్, ఆపిల్స్, పియర్ టొమాటో వంటివీ గది ఉష్ణోగ్రత దగ్గరే నిల్వచేయొచ్చు. పూర్తిగా పం వాడలేం అనుకున్నప్పుడే ఫ్రిజ్లో పెట్టాలి.
- ఆపిల్స్, ఆవకాడో.. వంటి పండ్ల పక్కనే ఆకుకూరల్ని ఉంచితే.. వాటి నుంచి విడుదల య్యే ఇథిలీన్‌తో త్వరగా పాడైపోతాయి.
- బ్రాకలీ, క్యాబేజీ, వంకాయ, బీన్స్, స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, ద్రాక్ష.. వంటి వాటికే ఫ్రిజ్ ఎక్కువ అవసరం. కాబట్టి ఫ్రిజ్ ఉంది కదాని అన్నీ తోసేయకుండా ఈ జాగ్రత్తలు పాటించండి. □

## చెరువుల పునరుద్ధరణ కోసం..



**అదో చిన్న గ్రామం. ఉపాధి కోసం ఇంటి యజమానులు వలసలు వెళితే.. చుట్టుపక్కల గ్రామాల్లో కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు మహిళలు. కొవిడ్ మహమ్మారి వాళ్ల జీవితాల్ని కుదిపేసింది. దాంతో పొట్ట నింపుకోవడానికి వాళ్లు అనుసరించిన మార్గం చెరువుల పునరుద్ధరణకు కారణమైంది. వీళ్ల గురించి తెలియాలంటే..**

తమిళనాడులోని పుదుక్కోట్టై జిల్లాలోని కట్టు బావ పల్లివాసల్ గ్రామం ఈ మహిళలది. 200 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయి ఇక్కడ. వీళ్లలో 52 కుటుంబాలకు చెందిన పురుషులు కొవిడ్ మహమ్మారికి బలయ్యారు. కుటుంబ పోషణ భారం మహిళలమీద పడింది. కరోనా వల్ల ఉపాధి అవకాశాలూ తగ్గిపోయాయి. దాంతో వ్యవసాయాన్ని ఆసరాగా చేసుకున్నారు ఆ వితంతువులు. వరి పండించడం మొదలుపెట్టారు. కానీ నీటి కొరతతో ఇబ్బందులు పడేవారు. వీళ్లుండే గ్రామానికి పక్కనే ఓ మసీదు ఉంది. కానీ నీటి కొరతతో ఇబ్బందులు పడేవారు. అదో చారిత్రక కట్టడం. దాని ఆధ్వర్యంలో సామాజిక సేవ చేస్తూ ఉంటారు. అది తెలుసుకుని అక్కడికి వెళ్లారీ మహిళ లు. వాళ్లు ఢిల్లీలో ఉన్న 'ప్రదాన్' అనే సంస్థను సంప్రదించి విషయం చెప్పారట. గ్రామీణ, వెనకబడిన మహిళలకు అవసరమైన చేయూతను ఇస్తుందీ సంస్థ. మేము పెద్దలకి సమస్య చెప్పినప్పుడు వాళ్లు సహాయం చేయడానికి అంగీకరించారు. బావులు, ఆనకట్ట కట్టే అవకాశం ఉందేమో వెతకడం మొదలుపెట్టారు. అప్పుడే స్థానికంగా వినియోగానికి నోచుకోని, నిర్వహణ కరవై ఎండిపోయిన రెండు చెరువులు కనిపించాయి. వాటిని పునరుద్ధరించాలని అనుకున్నాం. ఇదే విషయాన్ని అధికారులకి చెప్పాం. వాళ్లూ మేమూ కలిసి పనులు మొదలుపెట్టాం అంటారు మహిళలు.

**మగవాళ్లు చేయాల్సిన పనుల్ని...**

అనుకున్నట్లుగానే అనతి కాలంలోనే పనుల్ని పూర్తిచేశారు. దాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. చెరువుల పునరుద్ధరణ చాలా శ్రమతో కూడుకున్నది. పూడిక తీయడం, నీటి నిర్వహణ, గుర్రపు డెక్కని తొలగించడం ఇవన్నీ మగవాళ్లు చేసే పనులు. కానీ ఇక్కడ పనులన్నీ ఈ మహిళలే చేశారు. వ్యవసాయానికి అవసరమయ్యే నీటి వనరుల్ని సమకూర్చుకున్నారు అంటారు. ఇంజినీర్ కనకవల్లి. ఈ రెండు చెరువుల ద్వారా దాదాపు 50వేల ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. నీటి లభ్యత బట్టే పంటలూ వేస్తున్నారు. ప్రస్తుతం వరి మాత్రమే పండిస్తున్న మహిళలు.. భవిష్యత్తులో అన్ని రకాల పంటల్ని పండించడమే తమ లక్ష్యం అంటున్నారు. □

## మొటిమలు సమస్యకు కలబంద!



మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబంద ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.. మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. □

## సంకల్పబలం

ఒక ఊరిలో ఓ జ్యోతిష్కుడు ఉండేవాడు. ఆయన జాతకం చెప్తే కచ్చితంగా జరుగుతుందని ప్రజల నమ్మకం. ఓరోజు చీకటి పడ్డాక ఒక రైతు ఆయన దగ్గరికి వెళ్లాడు. తన జాతకం చూపించి భవిష్యత్తు ఎలా ఉందో చెప్పమన్నాడు. దాన్ని చూసిన జ్యోతిష్కుడు నిర్ఘాంతపోయాడు. రైతు జీవితం కొన్ని గంటల్లో ముగియనున్నది. రెండు గండాలు చూపిస్తున్న ఆ జాతకం ద్వారా అతనికి. ఆ విషయం అతనికి చెప్పలేక మరుసటిరోజు రమ్మని చెప్పాడు జ్యోతిష్కుడు. దాంతో రైతు తిరిగి వెనక్కి వెళ్తుండగా వర్షం మొదలైంది. తడిచిపోకుండా ఓ పాడుపడిన ఆలయంలోకి వెళ్లాడు. అక్కడ ఓ పెద్ద శివలింగం ఉంది. అయ్యో! ఇక్కడ దీపమైనా లేకుండా ఉందే అని విచారించాడు. తాను ఎలాగైనా ఆ గుడిని బాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. గుడి నిర్మించాక మహా కుంభాభిషేకం చేయిస్తే ఇంకా బాగుంటుందని మనసులోనే అనుకున్నాడు. అదే సమయంలో ఏదో అలికిడి వినబడి వెనక్కి తిరిగి చూసేసరికి ఓ పాము పడగవిప్పి కాటు వేయడానికి సిద్ధంగా ఉండటం కనిపించింది. భయంతో ఒక్క ఉదుటున పరుగెత్తి గుడి బయటికి వెళ్లాడు. అప్పుడే ఓ పెద్ద మెరుపుతో పిడుగుపడి గుడి మొత్తం నేలమట్టమైంది. రైతు చాలా భయపడి 'పాము కనిపించడం మంచిదైంది. లేదంటే గుడి గోపురం నా మీద పడేది' అనుకొని ఇంటికి చేరుకున్నాడు. మర్నాడు జ్యోతిష్కుని దగ్గరికి వెళ్లాడా రైతు. అతణ్ణి చూసి ఆశ్చర్యపోయిన జ్యోతిష్కుడు.. ఇదెలా సాధ్యం? అనుకుని, ఏం జరిగిందో చెప్పమని రైతుని ప్రశ్నించాడు. రైతు చెప్పినదంతా విని... ఓహో! నువ్వు గుడిని బాగుచేయాలి అని తీసుకున్న నిర్ణయమే నిన్ను కాపాడుతుంది. మంచి పని చేయాలనే సంకల్పం ఉంటే ప్రకృతి కూడా మనకు సహకరిస్తుంది అని అన్నాడు. □

## రాగుల్లో దాగున్న 'ఆరోగ్యం'



మారుతున్న జీవనశైలి, ఆహారపుటలవాట్ల కారణంగా చాలామంది చిన్న వయసులోనే పలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీటిని దూరం చేసుకోవాలంటే సరైన ఆహార నియమాలు పాటించాలని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా రాగుల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాగువల్ల ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.

**ఎముకల దృఢత్వానికి ...** రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకల దృఢత్వానికి తోడ్పడుతుంది. అలాగే దంతాలు గట్టిగా ఉండేలా చేస్తుంది. అందుకే ఎదిగే పిల్లలకు రాగులను క్రమం తప్పకుండా ఇవ్వాలంటున్నారు నిపుణులు. అలాగే వయసు మళ్లిన వారు కూడా రాగులను తీసుకోవడం ద్వారా ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

**బరువు అదుపులో..** అధిక బరువుతో బాధపడే వారు రాగులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బరువును అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. రాగుల్లో ఫైబర్ ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటుంది. దానివల్ల రాగులు కొదినద మొత్తంలో తీసుకున్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఫలితంగా ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలన్న కోరిక దరిచేరదు. అదే సమయంలో శరీరానికి కావాల్సిన పోషకాలు కూడా అందుతాయి.

**.. గ్లూకోజ్ అదుపులో...** బియ్యం, గోధమలతో పోలిస్తే రాగుల్లో 'గ్లైసెమిక్ ఇండెక్స్' చాలా తక్కువగా ఉంటుంది. ఫలితంగా రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**గర్భిణులు, పాలొచ్చే తల్లులకు..** రాగుల్లో క్యాల్షియంతో పాటు ఫోలిక్ యాసిడ్ కూడా అధికంగా ఉంటుంది. ఇది గర్భిణులకు ఎంతగానో ఉపయోపడుతుంది. రాగుల్లో ఉండే ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే ఇందులో ఉండే క్యాల్షియం, ఐరన్, అమైనో ఆమ్లాలు పాలిచ్చే తల్లుల్లో పాలు ఉత్పత్తి పెరగడానికి దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**అందానికీ :** రాగులు కేవలం ఆరోగ్యానికే కాదు అందాన్నీ ద్విగుణీకృతం చేస్తాయంటున్నారు నిపుణులు. రాగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫినోలిక్ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండా కాపాడతాయి. అలాగే వీటిలో ఉండే అమైనో ఆమ్లాలు చర్మంలో కొలాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మం ముడతలు పడకుండా చేస్తాయి. □

# తెర

## అఖండ 2 అంచనాలకు మించి ఉంది..



లెజెండ్ సినిమా మేమే చేసాము. 2014 ఎలక్షన్స్‌కి ముందు ఆ సినిమా వచ్చి పెద్ద విజయాన్ని సాధించింది. అదే కాంబినేషన్లో మళ్లీ ఈ ఎలక్షన్స్‌కి ముందు ఒక సినిమా చేయాలనుకున్నాం. మేము అనుకున్న కథ సరిగ్గా ఎలక్షన్స్ ముందే రావాలి. అప్పుడే ఆ క్యారెక్టర్, కథ కనెక్ట్ అవుతుంది. సరిగ్గా ఎలక్షన్ డేట్ అనేది ఒక క్లారిటీ లేకపోవడంతో ఆ కథని పక్కనపెట్టి అఖండ2 కథని ముందుకు తీసుకెళ్లాం.

**బాలయ్య బాబు గారితో మళ్ళీ వర్క్ చేయడం ఎలా అనిపించింది.. పాన్ ఇండియా ప్రాజెక్ట్ కదా ?**

చాలా ఎక్సైటింగ్ గా ఉందండి. బాలయ్య బాబు, బోయపాటి గారిది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వరసగా హ్యాట్రిక్ విజయాల తర్వాత మళ్లీ వస్తున్న సినిమా ఇది. ఈ కథ చాలా బిగ్ స్పాన్ ఉన్నది. రేపు త్రీడీ సెన్సార్ ఉంటుంది. 2D, 3D రెండూ ఒకేసారి రిలీజ్ వుంటుంది.

**ఫస్ట్ టైం నందమూరి తేజస్విని గారు ఈ సినిమాకి ప్రజెంటర్ గా ఉన్నారు కదా.. ఈ ప్రాజెక్టులో వారి ఇన్వాల్వెమెంట్ ఎలా ఉంది?**

తేజస్విని గారు ప్రమోషన్ కి సంబంధించి మంచి సజెషన్స్ ఇస్తుంటారు

**సంయుక్త, పూర్ణ క్యారెక్టర్స్ ఎలా ఉంటాయి?**

సంయుక్త గారిది హీరోయిన్ క్యారెక్టర్ లా కాకుండా ఈ కథలో ఒక ముఖ్యమైన పాత్రలానే వుంటుంది. అఖండ లో ఉన్న పూర్ణ గారు ఇందులో కూడా కంటిన్యూ అవుతారు.

**బోయపాటి గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

బోయపాటి గారిలో ఒక గొప్ప లక్షణం ఉంది. ఆయన ఏది చెప్పినా వింటారు. ఆ కథకి ప్రాజెక్టుకి అవసరమైన సూచన సలహా అయితే వెంటనే నిర్ణయం తీసుకొని దాన్ని ఆచరణలో పెడతారు.

## కంటెంట్ క్రియేట్ చేస్తాం:



కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ యూ ఇన్‌షిక్ న్యూఢిల్లీలోని కొరియా రిపబ్లిక్ రాయబార కార్యాలయం, కొరియన్ ఫిల్మ్ కౌన్సిల్ భాగస్వామ్యంతో, హైదరాబాద్‌లోని కొరియా గౌరవ కాన్సులేట్ జనరల్ మూడవ కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను లాంచ్ చేసింది. ఈ కార్యక్రమం 2025 డిసెంబర్ 1న, బంజారా హిల్స్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ లో జరిగింది.అన్ని వయస్సుల వారికి ఉచిత ప్రవేశం కలిగిన ఈ వేడుకలో వివిధ జానర్లకు చెందిన ఆకట్టుకునేకొరియన్ సినిమాలను ప్రదర్శించారు. అలాగే, సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన స్టాల్స్‌లో ఫేస్ పెయింటింగ్, హాంబోక్ ట్రైయల్స్, కొరియన్ కాలిగ్రఫీ, కొరియన్ నాట్స్, థీమ్ ఫోటో జోన్లతో కొరియన్ సంస్కృతిని ఎక్స్ పీరియన్స్ చేసే ప్రత్యేక ఆకర్షణలు వున్నాయి. కొరియా గౌరవ కాన్సుల్ జనరల్ సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ.. కల్చరల్ గా ఇండియా కొరియా మధ్య చాలా సారూప్యత ఉంటుంది. వాళ్ళందరూ మనలాగే చాలా ఫ్యామిలీ ఓరియెంటెడ్ గా ఉంటారు. పెద్దలకి, కల్చర్ కి, మూలాలకి గౌరవిస్తారు. అయోధ్య లో కొరియా ప్రిన్సెస్ పేరుతో మెమోరియల్ ఉంది. ప్రతి ఏడాది 50వేల మంది కొరియన్స్ అయోధ్యని సందర్శిస్తారు. వాళ్ళ పూర్వికులు ఇక్కడ నివసించారనేది వారి నమ్మకం.

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'



మాస్ మహారాజా రవితేజ, ఆషికా రంగనాథ్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' నుంచి ఫుట్ టాపింగ్ సాంగ్ బెల్లా బెల్లా లాంచ్ మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. అద్భుతమైన టైటిల్ గ్లింప్స్ తర్వాత, మేకర్స్ ఇప్పుడు ఫుట్ ట్యాపింగ్ ట్రాక్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. మాస్‌ఆకట్టుకునే చార్ట్‌బస్టర్‌లను అందించడంలో పాపులరైన భీమ్స్ సిసిరోలియో, జానపద సంగీతంతో కూడిన ఫుట్‌ట్యాపింగ్ నంబర్‌తో ఆకట్టుకున్నారు. ఇన్‌స్ట్రుమెంటేషన్, విజువల్స్‌ను ఎలివేట్ చేసే సౌండ్‌స్కేప్‌ను క్రియేట్ చేసింది. ఇది ఇన్‌స్టంట్ గా హిట్ అయ్యింద. "స్పెయిన్ కే అందాలనిట్ట, అద్దిన ఓ పూలా బుట్టా... వీధుల్లో పోతుంటే అట్టా వార్తల్లో రాయాలి చిట్టా" అంటూ సురేష్ గంగుల రాసిన లిరిక్స్‌లో వైబ్ అదిరిపోయింది.

## 'వన్ బై ఫోర్' బోర్ కొట్టదు



'వన్ బై ఫోర్' ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో హీరో వెంకటేష్ పెద్దపాలెంతేజస్ గుంజల్ ఫిలిమ్స్, రోహిత్ గుంజల్ ఫిలిమ్స్ బ్యానర్లపై వెంకటేష్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్, హీనా సోని హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా చిత్రం వన్ బై ఫోర్ బ్లాక్ బస్టర్ బాహుబలి చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాహుబలి పళని కె ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రంజన రాజేష్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా ఈ మూవీ ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 12న విడుదల చేయబోతున్నారు. ఈక్రమంలో తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో..హీరో వెంకటేష్ పెద్దపాలెం మాట్లాడుతూ .. నాకు సినిమాలో అవకాశం ఇచ్చిన రోహిత్ గారు, రంజన గారికి థాంక్స్. కన్నడ లో సినిమా చేసిన తరువాత రోహిత్ గారితో నాకు పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి నాకు రోహిత్ మంచి స్నేహితుడిగా మారారు. తెలుగులో పెద్ద హీరోలతో సినిమా చేయాలని రోహిత్ ప్రయత్నిస్తున్నారు దర్శకుడు బాహుబలి పళని మాట్లాడుతూ సుభాష్ గారి ద్వారా నాకు రోహిత్ గారు, వెంకీ గారు పరిచయం అయ్యారు. వారికి నేను ఓ కథ చెప్పాను. అది వాళ్లకి బాగా నచ్చింది. అలా ఒక్కొక్కరిని ఈ చిత్రంలోకి తీసుకున్నాం. సుభాష్ గారి పాటలు, సాగర్ గారి కొరియోగ్రఫీ బాగుంటుంది. నిర్మాత రంజన రాజేష్ గుంజల్ మాట్లాడుతూ మాకు సౌత్ సినిమాలంటే చాలా ఇష్టం. తెలుగులో సినిమా ప్రేమికులు ఎక్కువగా ఉంటారు. అందుకే మేం ఇక్కడ సినిమాలు నిర్మించాలని అనుకున్నాం □

## 'రాజా సాబ్'లో బొమన్ ఇరానీ



రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" సినిమా నుంచి వెర్సటైల్ యాక్టర్ బొమన్ ఇరానీ బర్త్ డే పోస్టర్ రిలీజ్, జనవరి 9న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ. రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు వెర్సటైల్ యాక్టర్ బొమన్ ఇరానీ. ఈ రోజు బొమన్ ఇరానీ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మూవీ టీమ్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. "రాజా సాబ్" సినిమాలో సైకియాట్రిస్ట్, హిప్నాటిస్ట్, పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ గా బొమన్ ఇరానీ క్యారెక్టర్ ప్రేక్షకులను థ్రిల్ చేయనుంది. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఇటీవల రిలీజ్ చేసిన "రాజా సాబ్" ఫస్ట్ లిరికల్ సాంగ్ 'రెబల్ సాబ్' హ్యూజ్ రెస్పాన్స్ దక్కించుకుంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. □

## ప్రొడక్షన్ నెం.32 టైటిల్ విడుదల



ఆదిత్య హాసన్ దర్శకత్వంలో వచ్చిన 90వెబ్ సిరీస్ చూశాను. కథానాయిక వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. "ఎపిక్ టైటిల్ గ్లింప్స్ మీ అందరికీ నచ్చిందని అను కుంటున్నాము. దర్శకుడు ఆదిత్య హాసన్ మాట్లాడుతూ.. "90" దర్శకుడిగా, ప్రేమలు రచయిత గా, లిటిల్ హార్ట్స్ నిర్మాతగా.. ఏం చేసినా నిజాయితీ గా చేశాను. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లా డుతూ.. "ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్ అని ఎందుకు పెట్టామంటే.. ఇది మొదటి భాగం. దీనికి కొనసాగింపు కూడా ఉంటుంది. 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్'ను ఒక ఉత్తేజకరమైన మరియు భావోద్వేగాలతో కూడిన మృదువైన ప్రేమకథగా నిర్మాతలు అభివర్ణించారు. ఇది యువ హృదయాల అమాయకత్వాన్ని, సంఘర్షణలను, మోన భావాలను సంగ్రహిస్తుందని తెలిపారు. నిజాయితీతో ఆవిష్కరించబడే అసంపూర్ణమైన కథగా ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. □

## విధాత తొలి కాపీ సిద్ధం



Abc ప్రొడక్షన్ పతాకం పై భాస్కర్, కోటేశ్వర రావు, ప్రధాన పాత్రదారులుగా మణికంఠ రాజేంద్ర బాబు దర్శకత్వం లో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించిన చిత్రం విధాత. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని తొలి కాపీ తో సిద్ధమైంది.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత భాస్కరాచారి మాట్లాడుతూ "ఇది ఒక వైవిధ్య భరిత మైన చిత్రం. ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందించడం జరిగింది. ఈ చిత్రంలో పాత్రలన్నీ చాలా సహజ సిద్ధంగా ఉంటాయి. సంగీత పరంగా కూడా మా చిత్రానికి మంచి మార్కులు ప్రేక్షకులు వేస్తారని ఆశిస్తున్నాను. ఈ చిత్రాన్ని అతి త్వరలో మీ ముందుకు తీసుకురానున్నాము. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. అని అన్నారు. □